# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

సంపుటి : 01 సంచిక : 115 ఎడిటర్ : మార్పు సాయికుమార్ పేజిలు : 8, వెల రూ. 5, శనివారం - 03 - ఆగస్టు - 2024

Publisher from Srikakulam: circulated at vijayanagaram Visakhapatnam East Godavari West Godavari Krishna gunturu Prakasam Kurnool Nellore Chittoor Kadapa ananthapuram Hyderabad



విలేకరులు కావలెను

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను. అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948




## ఏపీలో మెట్రో రైల్ ప్రాజెక్టు పై కీలక నిర్ణయం..!!

ఏపీలో మెట్రో రైల్ ప్రాజెక్టు మరోసారి తెర మీదకు వచ్చింది. ఏపీ ప్రభుత్వం తాజాగా ఆంధ్రప్రదేశ్ మెట్రో రైలు కార్పొరేషన్ ఎండీగా రామకృష్ణారెడ్డిని మరోసారి నియమించింది. ఈ మేరకు పురపాలకశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు.

## 'ఎలక్టోరల్ బాండ్ల'పై సిట్ విచారణకు సుప్రీం నిరాకరణ



### ఎలక్టోరల్ బాండ్ల పై సుప్రీంకోర్టు పర్యవేక్షణలో ప్రత్యేక దర్యాప్తు బృందం తో విచారణ

న్యూఢిల్లీ: ఎలక్టోరల్ బాండ్ల పై సుప్రీంకోర్టు పర్యవేక్షణలో ప్రత్యేక దర్యాప్తు బృందం తో విచారణ

## అసెంబ్లీలో "కేసీఆర్ లేకపోవడంతో కిక్కురాట్లేదు..!!

హైదరాబాద్: మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అసెంబ్లీలో లేకపోవడం వల్ల తమకు కిక్కు రావడం లేదని కాంగ్రెస్ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి విమర్శించారు. శుక్రవారం నాడు మీడియాతో ఆయన చిట్ చాట్ చేశారు. "కేసీఆర్ సభకు వస్తే మజా ఉంటుంది. కరెంట్‌పై డిస్కషన్‌లో కేసీఆర్ ఉండి ఉంటే ఇంకా బాగా జరిగేది.



# చంద్రబాబు నైతిక విలువలు పాటించే వ్యక్తి కాదు: వైఎస్ జగన్



వివరాలు 2లో..

- టీడీపీ పోటీకి వెళ్తేందని వైఎస్సార్సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అన్నారు.
- ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఉమ్మడి విశాఖ నేతలతో తన క్యాంప్ కార్యాలయంలో భేటీ
- సహజంగా ఇలాంటి పరిస్థితుల్లో టీడీపీ పోటీ పెట్టకూడదు.
- చంద్రబాబు ఏరోజూ నైతిక విలువలు పాటించే వ్యక్తి కాదు.
- కుట్రలు అనేవి చంద్రబాబు నైజం అని జగన్ ఆక్షేపించారు.
- అందరి అభిప్రాయాలు స్వీకరించిన తర్వాత సీనియర్ నేత బొత్స సత్యనారాయణ పేరును ప్రకటించారాయన.

గుంటూరు,: విశాఖ జిల్లా స్థానిక సంస్థల్లో వైఎస్సార్సీపీకి

# సీఆర్డీఏలో సీఎం చంద్రబాబు కీలక నిర్ణయాలు



2లో

- గతంలో భూమి పొందిన వారు, మళ్లీ నిర్మాణాలు చేపట్టే అంశంపై సీఎం చర్చించారు.
- సీఆర్డీఏ 36వ అథారిటీ సమావేశం శుక్రవారం నాడు జరిగింది.
- ఎవరికి భూములు కేటాయించాలనే అంశంపై సమావేశంలో ముఖ్యమంత్రి చర్చించారు.
- సంపద సృష్టికి కేంద్రాలుగా అమరావతిని మార్చేవారికి భూ కేటాయింపులు చేసినట్లు సీఎం చంద్రబాబు తెలిపారు.
- జగన్ ప్రభుత్వం కుట్రపూరితంగా తెచ్చిన ఆర్ 5 జోన్‌పైనా అధికారులు చర్చించారు.
- అమరావతి పెన్షన్లు కూడా ఇదేలా మరో ఐదేళ్లు ఇవ్వాలని నిర్ణయం

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సీఆర్డీఏ 36వ అథారిటీ సమావేశం శుక్రవారం నాడు జరిగింది. ఈ సమావేశంలో మొత్తం 12 అంశాలపై చర్చించారు. గతంలో 130 సంస్థలకు జరిగిన భూ కేటాయింపులు, ప్రస్తుత పరిస్థితిపై ముఖ్యమంత్రి మాట్లాడారు. గతంలో భూమి పొందిన వారు, మళ్లీ నిర్మాణాలు చేపట్టే అంశంపై సీఎం చర్చించారు. ఏపీ ఎడ్యుకేషన్ హబ్‌గా కావడానికి ఎలాంటి సంస్థలను ఆహ్వానించాలి, ఎవరికి భూములు కేటాయించాలనే అంశంపై సమావేశంలో ముఖ్యమంత్రి చర్చించారు. సంపద సృష్టికి కేంద్రాలుగా అమరావతిని మార్చేవారికి భూ కేటాయింపులు చేసినట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. టాప్ 10 కాలేజీలు, టాప్ 10 స్కూల్స్, టాప్ 10 ఆస్పత్రులు ఏర్పాటు కావాలని ఆదేశించారు. జీవో 207 ప్రకారం 8352 స్వేర్ కిలోమీటర్ల పరిధిలోనే రాజధాని ఉండాలని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

ఆ గ్రామాలను వెనక్కి తేవాలి..

గతంలో గుర్తించిన విస్తీర్ణమే పరిధిగా సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. మంగళగిరి మున్సిపాలిటీలో కలిపిన గ్రామాలను వెనక్కి తేవాలని అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక ఆదేశాలు జారీ చేశారు. జగన్ ప్రభుత్వం కుట్రపూరితంగా తెచ్చిన ఆర్ 5 జోన్‌పైనా అధికారులు చర్చించారు. గత ప్రభుత్వం చట్టవ్యతిరేక నిర్ణయాలపై లోతైన సమీక్ష జరపాలని అధికారులు పట్టుబట్టారు. ఇన్నర్ రింగ్ రోడ్డు నిర్మాణం, 4 లైన్లుగా కరకట్ట నిర్మాణంపై ముందుకు వెళ్లాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. అనంతరం మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖామంత్రి నారాయణ మీడియాకు సీఆర్డీఏ అథారిటీ నిర్ణయాలు వెల్లడించారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జాబ్ క్యాలెండర్‌ను విడుదల

- ఏయే ఉద్యోగాలు ఎప్పుడు భర్తీ చేయాలనే విషయాలను క్యాలెండర్‌లో స్పష్టంగా పేర్కొన్నారు.
- జాబ్ క్యాలెండర్‌ను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అసెంబ్లీలో ప్రకటించారు.
- నవంబర్‌లో పరీక్షలు. ట్రాన్స్‌లోని వివిధ ఇంజనీరింగ్ ఉద్యోగాల కోసం అక్టోబర్‌లో నోటిఫికేషన్..



హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేసింది. ఏయే ఉద్యోగాలు ఎప్పుడు భర్తీ చేయాలనే విషయాలను క్యాలెండర్‌లో స్పష్టంగా పేర్కొన్నారు. నోటిఫికేషన్ విడుదల చేసే నెల, పరీక్షలు ఎప్పుడు నిర్వహించాలనే వివరాలతో పాటు నియామకాలు నిర్వహించే ఏజెన్సీ, ఉద్యోగానికి కావాల్సిన అర్హతల గురించి అందులో పొందుపర్చారు. ఈ మేరకు జాబ్ క్యాలెండర్‌ను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అసెంబ్లీలో ప్రకటించారు. జాబ్ క్యాలెండర్ ప్రకారం టీజీపీఎస్సీ ఆధ్వర్యంలో గ్రూప్-1 పరీక్షలు అక్టోబరులో, గ్రూప్-2ను డిసెంబరులో, గ్రూప్-3 నవంబరులో నిర్వహించనున్నారు. వైద్యఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ల్యాబ్ టెక్నీషియన్, నర్సింగ్ ఆఫీసర్ నియామకాల కోసం సెప్టెంబర్‌లో నోటిఫికేషన్ విడుదల... నవంబర్‌లో పరీక్షలు. ట్రాన్స్‌లోని వివిధ ఇంజనీరింగ్ ఉద్యోగాల కోసం అక్టోబర్‌లో నోటిఫికేషన్..

# హరీష్‌రావుని వదిలిపెట్టేది లేదు..



**మంత్రి హరీష్ రావునీ వదిలిపెట్టేది లేదని మైనంపల్లి హనుమంత రావు మాస్ వార్నింగ్ ఇచ్చారు.**

**గత ప్రభుత్వంలో బీఆర్ఎస్ నేతలు ప్రభుత్వ వక్ఫ్ బోర్డు భూములను అమ్ముకుని లక్షల కోట్లకు పడగలెత్తారని ఆరోపించారు.**

సిద్దిపేట జిల్లా: మాజీ మంత్రి హరీష్ రావునీ వదిలిపెట్టేది లేదని మైనంపల్లి హనుమంత రావు మాస్ వార్నింగ్ ఇచ్చారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం నాడు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు తుముకుంట నర్సారెడ్డితో కలిసి మైనంపల్లి హనుమంత రావు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సిద్దిపేట, దుబ్బాక నియోజకవర్గ ఇన్‌చార్జులు పూజల హరికృష్ణ, చెరుకు శ్రీనివాస్ రెడ్డి పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మైనంపల్లి హనుమంతరావు మాట్లాడుతూ... తాను వారానికోసారి సిద్దిపేటలో పర్యటిస్తానని, ప్రతి గ్రామంలో తిరుగుతానని చెప్పారు. నియోజకవర్గానికి పూర్తి సమయం కేటాయిస్తానని తెలిపారు. లోకల్ బాడి ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులను గెలిపిస్తామని అన్నారు. గత ప్రభుత్వంలో బీఆర్ఎస్ నేతలు ప్రభుత్వ వక్ఫ్ బోర్డు భూములను అమ్ముకుని లక్షల కోట్లకు పడగలెత్తారని ఆరోపించారు. ఆగస్టు లోనే రూ.2లక్షల రుణమాఫీ పూర్తి చేస్తామని అన్నారు. ఇప్పటికే రెండు విడతలు రుణమాఫీని రైతుల ఖాతాల్లో వేసినట్లు గుర్తుచేశారు.

# బీమా ప్రీమియంపై జీఎస్టీ..

## నిర్మలా సీతారామన్‌కు మమత లేఖ

- జీవిత బీమా, ఆరోగ్య బీమా పాలసీల ప్రీమియంపై 18 శాతం జీఎస్టీ
- లైఫ్, హెల్త్ బీమాల ముఖ్య ఉద్దేశం ప్రజలకు ఆర్థిక భద్రత కల్పించడం,



కోల్‌కతా: జీవిత బీమా, ఆరోగ్య బీమా పాలసీల ప్రీమియంపై 18 శాతం జీఎస్టీ విధించడం ప్రజా వ్యతిరేక చర్య అని, తక్షణం ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ను పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కోరారు. ఈ మేరకు కేంద్ర మంత్రికి మమతా బెనర్జీ లేఖ రాశారు. లైఫ్, హెల్త్ బీమాల ముఖ్య ఉద్దేశం ప్రజలకు ఆర్థిక భద్రత కల్పించడం, ఊహించని ఆరోగ్య సమస్యలు, ప్రమాదాలు, మరణాలు సంబవించినప్పుడు వారికి అండగా నిలబడటమని సీఎం పేర్కొన్నారు. "జీవిత బీమా, ఆరోగ్య బీమా పథకాలు/ప్రాడక్ట్‌లపై 18 శాతం జీఎస్టీ విధించడానికి సంబంధించి తీవ్ర ఆవేదనతో మీకు ఈ లేఖ రాస్తున్నాను. బీమా ప్రీమియంలు పెంచడం వల్ల సామాన్య ప్రజానీకంగా ఆర్థిక భారం పడుతుంది. ఇందువల్ల కొత్త పాలసీలు తీసుకునేందుకు, ఉన్న పాలసీలను కొనసాగించేందుకు ప్రజలు వెనుకంజ వేస్తారు.

# రెండు పతకాలు సాధించిన తొలి భారతీయురాలు మను భాకర్.



భారత స్టార్ షూటర్ మను భాకర్ తన అద్భుత ప్రదర్శనను కొనసాగిస్తుంది. శుక్రవారం మహిళల 25 మీటర్ల పిస్టల్ ఈవెంట్‌లో ఫైనల్‌కు అర్హత సాధించింది. మను క్వాలిఫికేషన్ రౌండ్‌లో రెండో స్థానంలో నిలిచింది. మరో భారత క్రీడాకారిణి ఇషా సింగ్ ఫైనల్‌కు అర్హత సాధించలేకపోయింది. ఇషా క్వాలిఫికేషన్‌లో 18వ స్థానంలో నిలిచింది. మేము "కృష్ణుడిని" గుర్తుంచుకుంటే, రాహుల్ గాంధీ "శకుని" గురించి ఆలోచిస్తున్నాడు..

### మను వరుసగా మూడో ఈవెంట్ ఫైనల్‌లో..

మను భాకర్.. వరుసగా మూడో ఈవెంట్ ఫైనల్‌కు అర్హత సాధించింది. అంతకుముందు.. మను భాకర్, మహిళల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ ఈవెంట్, 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో సరబ్‌జోత్ సింగ్‌తో కలిసి ఫైనల్స్‌కు చేరుకుంది.

# శ్రీశైలం జలాశయం 10 గేట్లు 18 అడుగుల మేర ఎత్తి దిగువకు నీటి విడుదల.



నంద్యాల : శ్రీశైలం జలాశయం 10 గేట్లను 18 అడుగుల మేర ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. శ్రీశైలం జలాశయం ఇన్ ఫ్లో : 4,65,261 క్యూసెక్కులు కాగా.. ఔట్ ఫ్లో : 4,91,602 క్యూసెక్కులుగా ఉంది. పూర్తి స్థాయి నీటి మట్టం 885 అడుగులు కాగా.. ప్రస్తుతం : 883.80 అడుగులకు చేరుకుంది. పూర్తిస్థాయి నీటి నిల్వ : 215.8070 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం : 208.7210 టీఎంసీలకు చేరుకుంది. కుడి, ఎడమ జల విద్యుత్ కేంద్రాలలో విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతోంది. ఇదిలా ఉండగా.. శ్రీశైలం డ్యాం దిగువన వరదనీటలో వ్యక్తి గల్లంతు అయిన ఘటన కలకలం రేపుతోంది. శ్రీశైలం జలాశయం లింగలగట్టు పెద్ద బ్రిడ్జ్ కింద స్నానానికి దిగి వరద నీటిలో అందరూ చూస్తుండగానే నీటిలో కొట్టుకుపోయి వ్యక్తి గల్లంతు అయ్యాడు. అతను నల్లగొండ జిల్లా వెంకటాపురం గ్రామానికి చెందిన చొప్పరి యాదయ్య (50)గా గుర్తించారు. శ్రీశైలం మల్లికార్జునస్వామి దర్శనార్థం స్నేహితులతో కలిసి యాదయ్య వచ్చాడు. యాదయ్య కోసం పోలీసులు గాలిస్తున్నారు. ధవలేశ్వరం కాటన్ బ్యారేజ్ వద్ద గోదావరి వరద ఉధృతి తగ్గుముఖం పట్టింది. ఒకటో ప్రమాద హెచ్చరికను ఉపసంహరించుకోవడం జరిగింది. గోదావరి నీటిమట్టం11.50.అడుగులకు తగ్గింది. 175 గేట్లను అధికారులు పూర్తిగా ఎత్తివేసి 9.52 లక్షల క్యూసెక్కుల వరద నీటిని దిగువకు విడుదల చేశారు. 14 రోజుల తర్వాత లంక గ్రామాలకు వరద ప్రవాహం తగ్గింది. పునరావాస కేంద్రాల నుంచి వరద బాధితులు ఇళ్లకు చేరుకుంటున్నారు. వరద ప్రవాహంలో మునిగిపోయి ఉద్యాన, కాయగూరలు పంటలు కుళ్లిపోయాయి. పంట నష్టాన్ని అంచనా వేసి నివేదికను అధికారులు ప్రభుత్వానికి పంపారు.

# ‘ఎలక్టోరల్ బాండ్ల’పై సిట్ విచారణకు సుప్రీం నిరాకరణ

(మొదటి పేజీ తరువాయి..)

జరిపాలించాలని దాఖలైన పిటిషన్లను సుప్రీంకోర్టు శుక్రవారం తోసిపుచ్చింది. రాజకీయ పార్టీలు, కార్పొరేట్ దాతల మధ్య ‘క్విడ్ ప్రో కో’ జరిగిందంటూ వచ్చిన ఆరోపణలో సిట్ దర్యాప్తు జరిపించాలని రెండు స్వచ్ఛంద సంస్థలు దాఖలు చేసిన ప్రజాప్రయోజనాల వ్యాజ్యాన్ని సర్వోన్నత న్యాస్థానం విచారించింది. సాధారణ చట్టం కింద చర్యలు తీసుకునే మార్గాలు ఉన్నందున దీనిపై మాజీ న్యాయమూర్తితో విచారణకు ఆదేశించడం సరికాదని, ఆర్టికల్ 32 కింద ఈ దశలో జోక్యం చేసుకోలేమని సీజేఐ డీవై చంద్రచూడ్ సారథ్యంలోని జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం పేర్కొంది. సిట్ విచారణకు నిరాకరించింది. రాజకీయ పార్టీలకు నిధులు సమకూర్చేందుకు తీసుకువచ్చిన ఎన్నికల బాండ్ల చెల్లుబాటుపై సుప్రీంకోర్టు గత ఫిబ్రవరి 15న సంచలన తీర్పునిచ్చింది. ఈ పథకం రాజ్యాంగ విరుద్ధమని, సమాచార హక్కు చట్టం ఆర్టికల్ 19(1)ను ఉల్లంఘించడమే అవుతుందని తీర్పు వెలువరించింది. బ్యాంకులు తక్షణమే ఎన్నికల బాండ్ల జారీని నిలిపివేయాలని ఆదేశించింది. ఇదే సమయంలో విరాళాలు ఇచ్చిన వారి పేర్లు రహస్యంగా ఉంచడం కూడా ఆదాయపు పన్ను చట్టాన్ని ఉల్లంఘించడమనని పేర్కొంది.

### సుప్రీంకోర్టులో జేపీ వెంచర్స్‌కు చుక్కెదురు..

ఈ ఎన్నికల బాండ్ పథకం 2018లో అమల్లోకి వచ్చింది. రాజకీయ పార్టీలు విరాళాల గురించి బహిర్గతం చేయనవసరం లేదని అందులో పేర్కొంది. ఈ పథకం రాజ్యాంగ విరుద్ధమని సుప్రీంకోర్టు ఇటీవల తీర్పు వెలువరించడంతో పాటు కేంద్రానికి నోటీసులు పంపింది.

# బీమా ప్రీమియంపై జీఎస్టీ..

(మొదటి పేజీ తరువాయి..)

ఇది వారిని మరింత ఇబ్బందుల్లోకి నెట్టేస్తుంది. ఈ ప్రజావ్యతిరేక పన్నుల విధానాన్ని పునఃసమీక్షించి జీవిత, ఆరోగ్య బీమా పథకాల ప్రీమియంపై జీఎస్టీని ఉపసంహరించుకోవాలని కోరుతున్నాను” అని మమత ఆ లేఖలో పేర్కొన్నారు. బీమా పథకాల ప్రీమియంపై జీఎస్టీ నిర్ణయాన్ని కేంద్రం ఉపసంహరించుకుంటే తమ పార్టీ ఆందోళనలకు దిగుతుందని మమత గురువారంనాడు ప్రకటించారు.

### సీబీఐ దర్యాప్తునకు హైకోర్టు ఆదేశం

### దీనికి ముందు గడ్కరి సైతం...

కాగా, ఇదే విషయంపై బీజేపీ సీనియర్ నేత, కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి సైతం ఇటీవల నిర్మలా సీతామన్‌కు లేఖ రాశారు. జీవిత, మెడికల్ ఇన్సూరెన్స్ ప్లాన్ల ప్రీమియంపై జీఎస్టీ ఉపసంహరించుకోవాలని మంత్రిని కోరారు. కేంద్ర బడ్జెట్‌పై విపక్షాల నుంచి ఆర్థిక మంత్రి విమర్శలు ఎదుర్కొంటున్న నేపథ్యంలో నితిన్ గడ్కరి లేఖ రాయడం ప్రాధాన్యతను సంతరించుకుంది.

# ఒలింపిక్స్‌లో రెండు పతకాలు సాధించిన తొలి భారతీయురాలు మను భాకర్.

(మొదటి పేజీ తరువాయి..)

రెండింటిలోనూ కాంస్య పతకం సాధించింది. కాగా.. తాజాగా 25 మీటర్ల పిస్టల్ ఈవెంట్?లో ఫైనల్?కు చేరింది. ఈ క్రమంలో మను హ్యాట్రిక్ పతకాలు సాధించే అవకాశం ఉంది. ఇదిలా ఉంటే.. ఒక ఒలింపిక్స్‌లో రెండు పతకాలు సాధించిన తొలి భారతీయురాలు మను భాకర్. మను రేపు (శనివారం) 25 మీటర్ల పిస్టల్ ఈవెంట్‌లో ఫైనల్ ఆడనుంది. ఈ మ్యాచ్ మధ్యాహ్నం 1 గంటకు ప్రారంభం కానుంది.మను భాకర్ ప్రెసిషన్ రౌండ్‌లో 294.. ర్యాపిడ్ రౌండ్‌లో 296 పరుగులు చేసింది. మొత్తం స్కోరు 590 చేసింది. హంగరీకి చెందిన మేజర్ వెరోనికా మొదటి స్థానంలో నిలిచింది. ఆమె ప్రెసిషన్ రౌండ్‌లో 294, ర్యాపిడ్ రౌండ్‌లో 298 పరుగులు చేసింది. వెరోనికా మొత్తం స్కోరు 592. ప్రీ సీజన్ రౌండ్‌లో మొదటి రెండు స్థానాల్లో నిలిచిన ఫ్రాన్స్‌కు చెందిన వెరోనికా.. కెమిల్లె జెడ్రెజెవ్స్కిలు కూడా మను మాదిరిగానే 294 పాయింట్లు సాధించారు. అయితే ఇద్దరూ (లక్ష్యం మధ్యలో) ఎక్కువ కొట్టడం ద్వారా మొదటి రెండు స్థానాలను కైవసం చేసుకున్నారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జాబ్ క్యాలెండర్‌ను విడుదల

(మొదటి పేజీ తరువాయి..)

వచ్చే ఏడాది జనవరిలో నియామక పరీక్షలు నవంబర్‌లో టెట్ నోటిఫికేషన్ విడుదల చేసి వచ్చే ఏడాది జనవరిలో పరీక్షలు వివిధ శాఖల్లో గెజిటెడ్ ఉద్యోగాల కోసం వచ్చే ఏడాది జనవరిలో నోటిఫికేషన్ విడుదల.. ఏప్రిల్‌లో పరీక్షలు వచ్చే ఏడాది ఫిబ్రవరిలో డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల .. ఏప్రిల్‌లో పరీక్షలు ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ఉద్యోగాలకు వచ్చే ఏడాది ఫిబ్రవరిలో నోటిఫికేషన్ .. మేలో పరీక్షలు గ్రూప్-1 మెయిన్స్ పరీక్ష వచ్చే ఏడాది జూలైలో నిర్వహించనున్నారు ఎస్సై, పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాల కోసం వచ్చే ఏడాది ఏప్రిల్‌లో నోటిఫికేషన్ విడుదల చేసి ఆగస్టులో పరీక్షలు నిర్వహిస్తారు డిగ్రీ కళాశాలల్లో అధ్యాపకులు, ఫిజికల్ డైరెక్టర్లు, లైబ్రేరియన్ పోస్టులకు వచ్చే ఏడాది జూన్‌లో నోటిఫికేషన్..సెప్టెంబర్‌లో పరీక్షలు వచ్చే ఏడాది మేలో మరోసారి గ్రూపు2 నోటిఫికేషన్.. అక్టోబర్‌లో పరీక్షలు వచ్చే ఏడాది జులైలో గ్రూప్-3 నోటిఫికేషన్ నవంబర్‌లో పరీక్షలు సింగరేణిలో పలు ఉద్యోగాల కోసం వచ్చే ఏడాది జులైలో నోటిఫికేషన్.. నవంబర్‌లో పరీక్షలు

# చంద్రబాబు నైతిక విలువలు పాటించే వ్యక్తి కాదు: వైఎస్ జగన్

(మొదటి పేజీ తరువాయి..)

భారీ మెజార్టీ ఉందని.. అయినా టీడీపీ పోటీకి వెళ్తోందని వైఎస్సార్సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఉమ్మడి విశాఖ నేతలతో తన క్యాంప్ కార్యాలయంలో భేటీ అయిన ఆయన.. ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. స్థానిక సంస్థల్లో వైఎస్సార్సీపీకి భారీ మెజార్టీ ఉంది. సహజంగా ఇలాంటి పరిస్థితుల్లో టీడీపీ పోటీ పెట్టకూడదు. కానీ చంద్రబాబు ఏరోజూ నైతిక విలువలు పాటించే వ్యక్తి కాదు. అందుకే బరిలో తమ పార్టీ అభ్యర్థిని నిలబెట్టే ప్రయత్నాల్లో ఉన్నారు. పైగా.. అడ్డగోలుగా ప్రలోభాలు, బెదిరింపులతో గెలవడానికి ప్రయత్నిస్తారు. కుయుక్తులు, కుట్రలు అనేవి చంద్రబాబు నైజం అని జగన్ ఆక్షేపించారు. ఇలాంటి పరిస్థితుల్లో ఎమ్మెల్సీ ఉన్నిక జరగబోతోందని.. అందుకే పార్టీలో అందరు నాయకుల అభిప్రాయాలు తెలుసుకోవడానికి ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు. అనంతరం.. ఒక్కొక్కరి నుంచి జగన్ అభిప్రాయాలు తెలుసుకున్నారు. అందరి అభిప్రాయాలు స్వీకరించిన తర్వాత సీనియర్ నేత బొత్స సత్యనారాయణ పేరును ప్రకటించారాయన. అనంతరం.. ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ నాయకులంతా కలిసికట్టుగా పని చేయాలన్నారు. సమన్వయ కమిటీలను ఏర్పాటు చేసుకుని ముందుకు సాగాలని.. అధికార పార్టీ నుంచి బెదిరింపులు ఉంటాయని.. వాటిని ధీటుగా ఎదుర్కొనేలా అందరూ కలిసి ముందుకు సాగాలని పిలుపు ఇచ్చారు..

# ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ అభ్యర్థిగా బొత్స



గుంటూరు : విశాఖపట్నం స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల కోసం.. వైఎస్సార్సిపి అభ్యర్థిగా సీనియర్ నేత, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ ఖరారయ్యారు. ఈ మేరకు ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్రెడ్డి నిర్ణయం ప్రకటించారు. తాడేపల్లిలోని తన క్యాంప్ కార్యాలయంలో ఉమ్మడి విశాఖ జిల్లా నేతలతో వైఎస్ జగన్ భేటీ అయ్యారు. అభ్యర్థి ఎంపికపై నేతల నుంచి అభిప్రాయ సేకరణ చేపట్టారు. పలువురి పేర్లు పరిశీలించి... చర్చించిన తర్వాత బొత్స పేరును ప్రకటించారాయన. ఈ భేటీలో వైఎస్ఆర్సీపీ ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి, వైఎస్ఆర్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి, ఇతర నాయకులు హాజరయ్యారు. ఉమ్మడి విశాఖ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ స్థానం కోసం.. ఆగస్టు 6న ఉపఎన్నిక నోటిఫికేషన్ విడుదలవుతుంది. అదేరోజు నుంచి నామినేషన్ల స్వీకరణ మొదలవుతుంది. ఆగస్టు 13 వరకు నామినేషన్ల స్వీకరణకు గడువు ఉంది. 14న పరిశీలన.. ఆగస్టు 16న ఉపసంహరణకు గడువుగా ఈసీ నిర్ణయించింది. ఆగస్టు 30న ఉదయం 8 నుంచి సాయంత్రం 4గంటల వరకు ఉపఎన్నిక జరుగుతుంది. ఉమ్మడి విశాఖపట్నం జిల్లా పరిధిలో ఈ ఎన్నిక జరుగుతుంది. అంటే విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాల పరిధిలోని మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, జిల్లా ప్రజాపరిషత్, మండల ప్రజాపరిషత్ సభ్యులు కలిసి ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకుంటారు. సెప్టెంబరు 3వ తేదీన ఓట్లను లెక్కిస్తారు.. సెప్టెంబరు 6వ తేదీతో ఎన్నికల ప్రక్రియ ముగుస్తుంది.

# హరీష్‌రావుని వదిలిపెట్టేది లేదు..

(మొదటి పేజీ తరువాయి..)

ఈ విషయంపై హరీష్‌రావు రాజీనామాకు కట్టుబడి ఉండాలని సవాల్ విసిరారు. హరీష్ రావు నీ తిరిగి తోటపల్లికి పంపే వరకు తాను నిద్ర పోనని హెచ్చరించారు. రుణమాఫీ చేసినట్టు మిగిలిన పథకాలను కూడా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అమలు చేస్తారని చెప్పారు. గత కేసీఆర్ ప్రభుత్వం చింతమడకలో ఇష్టం వచ్చినట్లుగా రూ.10లక్షలు పంచిందని.. మరీ మిగతా గ్రామాల్లో ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. సిద్దిపేట తరహాలో మిగతా నియోజక వర్గాలను అభివృద్ధి చేస్తామని మైనంపల్లి హనుమంత రావు పేర్కొన్నారు.

### కేంద్రమంత్రిని కలిసిన మల్లు రవి

ఢిల్లీ: తెలంగాణ అభివృద్ధిపై కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడును కలిశానని కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి తెలిపారు. వరంగల్ , రామగుండం, ఆదిలాబాద్ , కొత్తగూడెంలో కొత్త ఎయిర్ పోర్ట్‌లకు నిర్మాణానికి గతంలో ప్రతిపాదనలు పెట్టామని వివరించారు. శుక్రవారం నాడు ఢిల్లీ వేదికగా ఆయన మీడియాతో మాట్లాడారు. తెలంగాణ నుంచి ఎలాంటి డీపీఆర్ ఇంకా డాక్యుమెంట్స్ కావాలో తీసుకువస్తానని అన్నారు. కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ కలిసి ఐఐఎం, ట్రిపుల్ ఐటీ, ఎన్.ఐటీ తెలంగాణలో ఏర్పాటు చేయాలని కోరానని తెలిపారు. కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించారని



చెప్పారు. రైల్వే మంత్రిని కలిసి గద్వాల - మాచర్ల - నంద్యాల రైల్వేలైన్లు పూర్తి చేయాలని కోరానని అన్నారు. రెవెన్యూ రాదని లైన్లు పూర్తి చేయడం లేదని చెప్పారు. జడ్చర్ల - నంద్యాల వరకు రైల్వేలైన్లు పూర్తి చేయాలని కోరారు. 2006 నుంచి ఈ లైన్ పెండింగ్‌లో ఉందని తెలిపారు. కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ పెట్టాలని కోరామని చెప్పారు. రైల్వే డివిజన్ ఏర్పాటు చేయాలని కోరానని మల్లు రవి అన్నారు.

### కేసీఆర్ ఊహల్లో బతుకుతుండు: రాజగోపాల్ రెడ్డి

మరోవైపు.. మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అసెంబ్లీలో లేకపోవడం వల్ల తమకు కిక్కు రావడం లేదని కాంగ్రెస్ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి విమర్శించారు. శుక్రవారం నాడు మీడియాతో ఆయన చిట్ చాట్ చేశారు. ‘కేసీఆర్ సభకు వస్తే మజా ఉంటుంది. కరెంట్‌పై డిస్కషన్‌లో కేసీఆర్ ఉండి ఉంటే ఇంకా బాగా జరిగేది. ఆయన ఓడిపోయిన ఇంకా జాతిపిత అనుకుంటున్నాడు. కేసీఆర్ ఊహల్లో బతుకుతుండు. పార్టీ మారితే రాజీనామా చేసి వెళ్లాలి. పార్టీ కష్టాల్లో ఉన్నప్పుడు ఎలా వెళ్తారు. మహిళ అని క్లయిమ్ చేస్తున్నప్పుడు గౌరవంగా ఉండాలి కదా. పార్టీ మారి ఉండాల్సింది కాదు. హౌస్‌లో సస్పెన్షన్‌లు చేయకపోవడం మా ప్లాన్. ఎల్ఓపీగా కేసీఆర్ సభకు రాకపోవడంతో ఆ పార్టీ నేతల పరిస్థితి తల్లి లేని పిల్లలుగా అనిపిస్తుంది. మాజీ మంత్రులు హరీష్‌రావు, కేటీఆర్ ఇద్దరిలో ఎవరికి ఎల్ఓపీ ఇచ్చిన బీఆర్ఎస్ ఆగం అవుతది. హరీష్‌రావు మంచి అనుభవం ఉన్న నేత కానీ ఆయనకు ఇవ్వరు. కేటీఆర్‌కు అవగాహన లేదు” అని రాజగోపాల్ రెడ్డి సంచలన విమర్శలు చేశారు.

# ఏపీలో మెట్రో రైల్ ప్రాజెక్టు పై కీలక నిర్ణయం..!!

(మొదటి పేజీ తరువాయి..)

ఆయన మూడేళ్లపాటు ఎంఆర్‌సీఎండీగా కొనసాగనున్నారు. రామకృష్ణా రెడ్డి గతంలోనూ ఏపీ మెట్రో రైలు కార్పొరేషన్ ఎండీగా పనిచేశారు. ప్రస్తుతం ఎండీగా పనిచేస్తున్న జయమన్మథరావును రిలీవ్ చేసారు.

### రెండు నగరాల్లో

ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ప్రకారం రాష్ట్రంలోని విశాఖ, విజయవాడ నగరాల్లో మెట్రో రైల్ ఏర్పాటు కోసం సాధ్యాసాధ్యాలను పరిశీలించాల్సి ఉంది. దానికి గానూ ఒక ఏడాది గడువు విధిస్తూ చట్టంలోని షెడ్యూల్ 13లో పేర్కొన్నారు. రాష్ట్ర విభజన తర్వాత 2015 అక్టోబర్ 29న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సంస్థగా ఏపీ మెట్రో రైల్ కార్పోరేషన్ లిమిటెడ్ ఏర్పాటైంది. విజయవాడ, విశాఖ నగరాల్లో మెట్రో రైల్ అభివృద్ధి లక్ష్యం. ఆ తర్వాత విజయవాడ మెట్రోని అమరావతి వరకూ పొడిగించాలని ప్రతిపాదన సిద్ధం చేశారు.

### నాటి మెట్రో ప్రతిపాదనలు

2014-19 కాలంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో విజయవాడ మెట్రో రైలు ప్రతిపాదనను పట్టాలెక్కించారు. రెండుకారిడార్లలో మెట్రోరైలు నిర్మాణానికి ప్రతిపాదనలు, డీపీఆర్‌లు తయారు చేశారు. మొదటి కారిడార్ మహాత్మాగాంధీ రోడ్ ద్వారా వీఆర్ సిద్దార్థ ఇంజినీరింగ్ కాలేజీ నుంచి పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్ వరకు, రెండవది బీఆర్‌టీఎస్ రోడ్, రైల్వేస్టేషన్ నుంచి రామవర్పాడు రింగ్ నుంచి పండిట్ నెహ్రూ బస్ స్టేషన్ వరకు నిర్మించాలని ప్రతిపాదించారు. ఎండీగా ఉన్న ఎన్ పీ రామకృష్ణారెడ్డి సారథ్యంలో అమరావతి మెట్రో కోసమంటూ దిల్లీ మెట్రో రైల్ ప్రాజెక్ట్ అధికారి శ్రీధరన్ తో ఎంఓయూ కూడా కుదుర్చుకున్నారు. డీపీఆర్ కూడా సిద్ధం చేసి కేంద్రానికి ప్రతిపాదించారు.

### మెట్రోకు ఎండీ నియామకం

కానీ దానిని కేంద్రం తిరస్కరించింది. లైట్ మెట్రో ప్రాజెక్ట్ పేరుతో చేసిన ప్రయత్నం ముందుకు సాగలేదు. కొరియా, మలేసియా సంస్థల సహకారం తీసుకుని ముందుకు సాగుతామని ఏపీ ప్రభుత్వం చెప్పినప్పటికీ కేంద్రం నుంచి సహకారం లేకపోవడంతో అది



ముందుకు సాగలేదు. తదుపరి విశాఖ మెట్రో రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ(వీఎంఆర్డీయే) పరిధిలో మెట్రో ప్రాజెక్ట్ తో పాటుగా విజయవాడ నగరంలో మెట్రో ప్రాజెక్టు కోసం ఏపీ మెట్రో రైల్ కార్పోరేషన్ లిమిటెడ్(ఏపీఎంఆర్సీఎల్) పనిచేస్తుందని ప్రకటించారు. తిరిగి, ఇప్పుడు తాజా నియామకంతో ఈ ప్రతిపాదనలు పట్టాలెక్కే అవకాశం ఉంది.

# తెలంగాణ ఉద్యమంలో టీచర్లది క్రియాశీలక పాత్ర

హైదరాబాద్: ప్రభుత్వ బడుల్లోనే చదువుకుని తాను ఈ స్థాయికి వచ్చానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో ఉపాధ్యాయుల పాత్ర మరువలేనిదని అన్నారు. తెలంగాణ భవిష్యత్ ఎక్కడుందని ఈ క్షణం తనను అడిగితే వేలాది మంది ఉపాధ్యాయుల రూపంలో ఎల్బీ స్టేడియంలో ఉందని చెబుతానని ఉద్ఘాటించారు. ఎల్బీ స్టేడియంలో శుక్రవారం నాడు 30 వేల మంది ఉపాధ్యాయులతో సీఎం రేవంత్ ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. 30వేల ప్రభుత్వ పాఠశాలల్లో 26లక్షల మంది విద్యార్థులు ఉన్నారని... తల్లిదండ్రులు వారి భవిష్యత్‌ను ఉపాధ్యాయుల చేతుల్లో పెట్టారని వివరించారు. రాష్ట్రం వస్తే విద్యా విధానం బాగుపడుతుం దనుకున్నాం.. ఉపాధ్యాయుల గౌరవం పెరుగుతుం దనుకున్నామని చెప్పారు. కోదండరాం, హరగోపాల్, చుక్కా రామయ్య లాంటి వాళ్లకు గొప్ప గౌరవం దక్కుతుందని అనుకున్నామని కానీ తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఏం జరిగిందో చూశామని అన్నారు. గత పాలకులు ఉపాధ్యా యులను ఏ విధంగా అవమానించారో చూశామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

### బడ్జెట్‌లో 7.3 శాతం కేటాయించాం..

“ తెలంగాణ బడ్జెట్‌లో విద్యకు 10శాతం కేటాయించాలని భావించాం. కానీ హామీల అమలు దృష్ట్యా 7.3శాతం అంటే రూ.21వేల కోట్లకు పైగా కేటాయించాం. ప్రభుత్వ అధీనంలో ఉన్న 30వేల పాఠశాలల్లో.. 26లక్షల విద్యార్థులు చదువుకుం టున్నారు..10వేల ప్రైవేట్ పాఠశాలల్లో.. 33 లక్షల మంది విద్యార్థులు చదువుకుం టున్నారు.ప్రైవేట్ పాఠశాలల్లో మీకంటే గొప్ప



టీచర్లున్నారా? మౌలిక సదుపాయాలు లేకపోవడమే ఇందుకు కారణం కావచ్చు. తెలంగాణలో ఉద్యోగుల పరిస్థితి ఉమ్మడి రాష్ట్రంలో కంటే దారుణంగా ఉంది.. ఇది కఠోర నిజం. టీచర్లు తేనెతుట్టె లాంటి వాళ్లు.. హాని చేయాలని చూస్తే తీనెటీగల్లా ఎదురుదాడికి దిగుతారు. ప్రభుత్వంపై ఉద్యోగులకు నమ్మకం కలిగించేందుకు ప్రతీ నెలా 1వ తేదీనే జీతాలు అందించేలా చర్యలు తీసుకున్నాం. పదిహేనేళ్లుగా పెండింగ్‌లో ఉన్న టీచర్ల ప్రమోషన్ల అంశాన్ని పరిష్కరించాం. మీ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పడానికే ఈ సమావేశం ఏర్పాటు చేశాం” అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు.

### ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు తగ్గాయి..

“తెలంగాణ భవిష్యత్ మా చేతుల్లో కాదు.. మీ చేతుల్లో ఉందని చెప్పేందుకే ఈ సమావేశం. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే నేను ఈ స్థాయికి చేరా. అలాంటి ప్రభుత్వ టీచర్లను కలుసుకునేందుకే ఈ ఆత్మీయ సమావేశం. టీచర్లంతా 90శాతం పైగా నిబద్ధతతో పనిచేయాలి.. విద్యార్థులకు విద్యనందించాలి. గత ఏడాదికంటే ఈ ఏడాది ప్రభుత్వ పాఠశాలల్లో 2లక్షలకు పైగా విద్యార్థుల అడ్మిషన్లు తగ్గాయి. ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లడం ఆత్మగౌరవమని భావించేలా పాఠశాలలను తీర్చిదిద్దాలి. ప్రభుత్వం వైపు నుంచి మీ సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు మాకు ఎలాంటి భేషజాలు లేవు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు మెరుగుపరిచేందుకు స్వయం సహాయక మహిళా సంఘాలకు బాధ్యత అప్పగించాం” అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు.

### కార్యదీక్షతో పనిచేయాలి..

“అమ్మ ఆదర్శ పాఠశాలల పేరుతో మహిళలకు బాధ్యత అప్పగించాం. ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత విద్యుత్ అందించాలని అధికారులను ఆదేశించాం. తెలంగాణ బలపడాలి అంటే మనందరం కార్యదీక్షతో పనిచేయాలి. క్రీడలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ చేపట్టనుంది. గ్రామీణ ప్రాంతాల నుంచి మండల కేంద్రాల్లో మినీ స్టేడియంల ఏర్పాటుకు ప్రభుత్వం ఆలోచన చేస్తుంది. నైపుణ్యం లేకపోవడం వల్లే నిరుద్యోగం పెరుగుతోంది. అందుకే ముచ్చర్లలో 50 ఎకరాల్లో రూ.150 కోట్లతో యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి శంకుస్థాపన చేసుకున్నాం. స్కిల్ యూనివర్సిటీలో యువకులకు నైపుణ్యంతో పాటు ఉద్యోగ, ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకుంటున్నాం. క్రీడలను ప్రోత్సహించేందుకు స్పోర్ట్స్ పాలసీని తీసుకొస్తాం. మీరు నేర్పే విద్యనే రేపటి తెలంగాణ భవిష్యత్‌కు బాటలు వేస్తుంది. పేద విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దడమే మీ లక్ష్యం కావాలి” అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# సీఆర్డీఏలో సీఎం చంద్రబాబు కీలక నిర్ణయాలు

(మొదటి పేజీ తరువాయి..)

### సీఆర్డీలో చర్చించిన కీలక అంశాలివే...

రైతులు ఆరోజు సీఎం మీద నమ్మకంతో ఒక్క లిటిగేషన్ లేకుండా ఇచ్చారు ఈ రోజు వారికి ఎంత కౌలు ఉందో అదే ఐదేళ్ల పాటు కొనసాగిస్తాం

అమరావతి పెన్షన్లు కూడా ఇదేలా మరో ఐదేళ్లు ఇవ్వాలని నిర్ణయం సీఆర్డీఏకు 778 మంది ఉద్యోగులు ఉన్నారు ఇప్పుడు 249 మంది ఉన్నారు.. అమరావతి రాజధాని నిర్మాణం మొత్తం పూర్తి చేయాలని నిర్ణయించాం కాబట్టి 778 మందిని తీసుకోవడానికి నిర్ణయం తీసుకున్నాం గతంలో 47 మంది కన్సల్టెంట్స్ ఉన్నారు. వీరిలో 15 మంది వర్క్ పూర్తి అయిపోయింది మిగిలిన వారినే తీసుకుంటాం 8352,69 చదరపు కిలో మీటర్లు అమరావతి పరిధి దాన్ని గత ప్రభుత్వం 6993.24చదరపు కిలో మీటర్లుకు తగ్గించింది ఈరోజు అథారిటీలో గతంలో ఎంత ఉందో అంతే ఉండేలా చర్యలు తీసుకుంటాం. దీని వల్ల పల్నాడు, బాపట్ల అథారిటీలు కూడా ఉంటాయి వాటి ఏరియా తగ్గుతుంది క్యాపిటల్ సిటీ 217 చదరపు కిలోమీటర్లుగా నిర్ణయించాం... వీటిలో 4 గ్రామాలను మంగళగిరి మున్సిపల్ కార్పొరేషన్‌లో కలిపింది దీని వల్ల మాస్టర్ ప్లాన్ కొంత డిస్ట్రబ్ అయ్యింది. దాన్ని తిరిగి సరిచేశాం సింగపూర్ ప్రభుత్వంతో సీడ్ క్యాపిటల్ కట్టేలా నిర్ణయం జరిగింది. గత ప్రభుత్వం రద్దు చేసింది. అథారిటీ తిరిగి వారితో మాట్లాడాలని నిర్ణయించాం అధికారులు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల బిల్డింగ్‌లు హైదరాబాద్ ఐఐటీకి వాటి పటిష్టతపై పరిశీలనకు ఇచ్చాం ఐకానిక్ బిల్డింగ్‌లు చెన్నై ఐఐటీ వారికి పటిష్టతపై అధ్యయనానికి ఇచ్చాం. వారి రిపోర్టు బేస్ చేసుకొని ముందుకు వెళ్లాలని నిర్ణయించాం కరకట్ట రోడ్డు ఫోర్ లైన్ అని టెండర్ ఇచ్చాం. గత ప్రభుత్వం టూలైన్ చేసింది ఇప్పుడు ఆ రోడ్డును ఫోర్ లైన్‌లు కింద పిలిచి డివైడర్‌తో నిర్మించడానికి టెండర్ పిలవాలని అథారిటీ నిర్ణయించింది గ్రీడ్ రోడ్లలో తూర్పు నుంచి పడమరకు ఈ 1, ఈ2 ఇలా కలుస్తాయి, ఈ5, ఈ11, ఈ13, ఈ15 రోడ్లను కూడా నేషనల్ హైవేకి కలపాలని నిర్ణయించాం హిల్స్ ఉన్న చోట వాటి పక్క నుంచి నేషనల్ హైవేకు కలిపేలా ఏడాదిలో వాటిని పూర్తిచేయాలని నిర్ణయించాం. నాలుగు లైన్లు కరకట్ట రోడ్డు రాజధాని పరిధి చివర వరకూ ఉంటుంది మరో ఆరు బ్రిడ్జిలు కృష్ణారివర్‌లో వస్తున్నాయి వీటన్నింటిని ఐకానిక్ బ్రిడ్జ్‌గా నిర్మించాలని సీఎం చంద్రబాబు అన్నారు ఇబ్రహీంపట్నం వద్ద ఐకానిక్ బ్రిడ్జ్ పై మరోసారి స్టడీ చేయమన్నారు 130 మందికి ఇప్పటికే సైట్ల ఇచ్చాం. ఆ అధికారులతో మాట్లాడి ఎవరు యాక్టివ్‌గా ఉన్నారు ఎవరు ఇన్ యాక్టివ్‌గా ఉన్నారు వారితో మాట్లాడుతాం. బిట్స్ పిలాని లాంటి సంస్థలతో మాట్లాడాలని చెప్పారు సీడ్ యాక్సిస్ రోడ్డుపైనా రైతులతో మాట్లాడాం. అక్కడ ల్యాండ్ పూలింగ్ ఆఫీసు కూడా పెట్టాం 217 చదరపు కిలో మీటర్లకు అందరికీ ఒకటే పాలసీ ఇవ్వడం జరిగింది సీఎం ఇదే వారికి చెప్పమన్నారు అన్ని సంస్థలు తిరిగి రావడానికి విల్లింగ్‌తో ఉన్నారు వారికి మరో రెండేళ్లు టైం పొడిగిస్తున్నాం ఆర్ ఫైవ్ జోన్‌పై ఇంకా పూర్తి అవగాహనకు రాలేదు దానిపై లీగల్‌గా స్టడీ చేస్తాం. ఇప్పుడు కూడా తొమ్మిది నగరాలు ఇక్కడ ఉన్నాయి అవి కొనసాతాయి నావీ ముంబైకి 2017లోనూ వెళ్లాను. ఫైనాన్సియల్‌గా ఎలా చేస్తున్నారని అడిగాం ఇప్పుడు ల్యాండ్ పూలింగ్ లాంటి సిస్టం తెచ్చి ముందుకు తీసుకువెళ్తున్నారు ఈరోజు వారి వద్ద రూ.7 వేల కోట్లు డిపాజిట్ ఉంది... వారు పేదలకు ఈడబ్ల్యూఎస్ కడుతున్నారు. 26.5 లక్షలు నిర్మాణానికి వారు కట్టాల్సి ఉంటుంది... దశలవారీగా వారు కడతారు ముంబై లాంటి ప్రాంతాల్లో ఇది ఎఫర్డబుల్ హ్యాపీనెస్ట్ ప్రాజెక్టును సీఎం టేకప్ చేయమన్నారు.. మిడిల్ ఇన్ కం వారికి హౌసెస్ కట్టమన్నారు.. ఎంఐజీ, ఎల్ఐజీల తరహాలో కట్టాలన్నారు సీఆర్డీఏ కమిషనర్ ర్యాఫ్ట్ ఫౌండేషన్ వద్ద నీటిని తోడేస్తామన్నారు చెన్నై ఐఐటీ బృందం చూశాక అ పని చేయాలని సూచించామని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

# అసెంబ్లీలో “కేసీఆర్ లేకపోవడంతో కిక్కురాట్లేదు..!!

ఆయన ఓడిపోయిన ఇంకా జాతిపిత అనుకుంటున్నాడు. కేసీఆర్ ఊహల్లో బతుకుతుండు. పార్టీ మారితే రాజీనామా చేసి వెళ్లాలి. పార్టీ కష్టాల్లో ఉన్నప్పుడు ఎలా వెళ్తారు. మహిళ అని క్లయిమ్ చేస్తున్నప్పుడు గౌరవంగా ఉండాలి కదా. పార్టీ మారి ఉండాల్సింది కాదు. హౌస్‌లో సస్పెన్షన్‌లు చేయకపోవడం మా ప్లాన్. ఎల్ఓపీగా కేసీఆర్ సభకు రాకపోవడంతో ఆ పార్టీ నేతల పరిస్థితి తల్లి లేని పిల్లలుగా అనిపిస్తుంది. మాజీ మంత్రులు హరీష్‌రావు, కేటీఆర్ ఇద్దరిలో ఎవరికి ఎల్ఓపీ ఇచ్చిన బీఆర్ఎస్ ఆగం అవుతది. హరీష్‌రావు మంచి అనుభవం ఉన్న నేత కానీ ఆయనకు ఇవ్వరు. కేటీఆర్‌కు అవగాహన లేదు” అని రాజగోపాల్ రెడ్డి సంచలన విమర్శలు చేశారు.

### క్రీడాకారులకు శుభవార్త

మరోవైపు తెలంగాణలో క్రీడాకారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుడ్ న్యూస్ చెప్పారు. త్వరలోనే రాష్ట్రంలో స్పోర్ట్స్ పాలసీని తీసుకువస్తామని అసెంబ్లీ వేదికగా తెలియజేశారు. శుక్రవారం



శాసనసభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ... గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహించాలని బడ్జెట్‌లో రూ.321 కోట్లు కేటాయించిందని తెలిపారు. చదువులోనే కాదు క్రీడల్లోరాణిస్తే కూడా ఉన్నత ఉద్యోగం వస్తుందని, కుటుంబ గౌరవం పెరుగుతుందన్నారు. ఇది నిరూపించేందుకే నిఖత్ జరీన్‌కు ఆర్థిక సాయంతో పాటు జూబ్లిహిల్స్, బంజారాహిల్స్ ప్రాంతాల్లో ఇల్లు కట్టుకునేందుకు 600 గజాల ప్లాట్ ఇచ్చామని, అలాగే ఇంటర్ చదవిన సిరాజ్‌కు ఎడ్యుకేషన్‌కు ఎగ్జెమ్షన్ ఇచ్చి మరీ గ్రూప్-1 ఉద్యోగం ఇచ్చామని చెప్పారు. గ్రాడ్యుయేట్ అయిన నిఖత్‌కు కూడా గ్రూప్ -1 ఉద్యోగం ఇచ్చామని తెలిపారు. త్వరలోనే తెలంగాణ రాష్ట్రంలో స్పోర్ట్స్ పాలసీ తీసుకువస్తామన్నారు.

### బీసీసీఐతో చర్చలు..

వివిధ రాష్ట్రాల పాలసీలు అధ్యయనం చేసి బెస్ట్ పాలసీని తీసుకొస్తామని సీఎం స్పష్టం చేశారు. హర్యానాలో అత్యధికంగా క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో స్పోర్ట్స్ పాలసీని సభలో ప్రవేశపెడతామన్నారు. మండల కేంద్రాల్లో భూములు అందుబాటులో ఉంటే స్టేడియం నిర్మించడానికి ప్రభుత్వానికి ఎలాంటి అభ్యంతరం లేదని వెల్లడించారు. బ్యాగరి కంచెలో అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం నిర్మించేందుకు బీసీసీఐతో ప్రాథమిక చర్చలు పూర్తయ్యాయని.. వారు కూడా సానుకూలంగా స్పందించారని చెప్పారు. రాబోయే కొద్దిరోజుల్లోనే ఇందుకు భూమిని కేటాయిస్తామన్నారు. స్పోర్ట్స్ విషయంలో నిధుల కేటాయింపుతో పాటు ప్రత్యేక కార్యాచరణతో ముందుకెళతామని చెప్పుకొచ్చారు.

## రేఖపల్లి సచివాలయంలో.. "అంగన్వాడి సెంటర్"

### - సందర్శించిన సర్పంచ్ పూనం సరోజిని



వి.ఆర్.పురం, **ఆగస్టు 02 జనం రిపోర్టర్ :** గోదావరి వరదల వలన అంగన్వాడీ కేంద్రాన్ని రేఖపల్లి నూతనంగా నిర్మించిన సచివాలయ కు తరలించారు. శుక్రవారం సర్పంచ్ పూనం సరోజిని అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముంపుకు గురైన గ్రామాలు పునరావాస కేంద్రాలు రేఖపల్లి లో కి రావటంతో ఒక పక్క వరదలు, ఒకపక్క వర్షాలతో రేఖపల్లి పంచాయతీ గ్రామ ప్రజలు నానా ఇబ్బందులు పడ్డారని ఆమె అన్నారు. పంచాయతీలోని అంగన్వాడి సెంటర్ లో పిల్లలు పోషక ఆహారం ఎలా ఇస్తున్నారని ఆమె పరిశీలించారు. అన్ని వసతులు కల్పించారాలేదా అని ఆరాతీశారు.ఆయా ప్రాంతాల్లో ప్రస్తుతం వరదల కారణంగా పునరావాసానికి. అచ్చిన కుటుంబాలు అంగన్వాడీ కేంద్రాం ఆవరణ దగ్గరలోనే బాధితులతో పాటుగా పిల్లలు ఉన్నారని వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా పిల్లలను అంగన్వాడి సెంటర్లో ఉంచి, వారికి కావలసిన పోషక ఆహారం ఇస్తున్నామని పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు కలగకూడదని పిల్లలకు మంచి పోషకాహారం అందించాలని అంగన్వాడి టీచర్లకు ఆమె సూచించారు.

## బిడ్డకు ముర్రుపాలే సంపూర్ణ ఆరోగ్యం. సూపర్వైజర్ సంపూర్ణ.



పొన్నూరు **ఆగస్టు 02 జనం రిపోర్టర్ :** పొన్నూరు మండలం ములుకుదురు గ్రామం లోని అంగన్వాడీ కేంద్ర పరిధిలో శుక్రవారం తల్లిపాల వారోత్సవాల ర్యాలీ జరిగింది. సూపర్వైజర్ సంపూర్ణ పాల్గొని మాట్లాడుతూ తల్లిపాలకు లేదు ఎటువంటి ప్రత్యామ్నాయం అన్నారు.పుట్టిన బిడ్డకు గంటలోపే ముర్రుపాలు తాగిస్తే బిడ్డ శారీరక మానసిక ఎదుగుదల పెరిగి ఆరోగ్యంగా జీవిస్తారని పేర్కొన్నారు.అనంతరం ర్యాలీ నిర్వహించి తల్లిపాల వారోత్సవాల ప్రాముఖ్యతను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో అంగనవాడి కార్యకర్తలతో పాటు వైద్య సిబ్బంది, తల్లిదండ్రులు, చిన్నారులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదం బాధితుడికి 10,000 రూపాయలు ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



జీలుగుమిల్లి **ఆగస్టు 02 జనం రిపోర్టర్ :** ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం ,ములగలంపల్లి గ్రామస్థుడైనా, బల్లే రామకృష్ణ కు, కొంతకాలం క్రితం రోడ్డు ప్రమాదం జరిగిన సంగతి తెలుసుకున్న ఎమ్మెల్యే మొదటిసారిగా గ్రామానికి వచ్చినప్పుడు కలిసి ఎమ్మెల్యే కి తనగోడు విన్నవించారు,దానికి స్పందించి ఎమ్మెల్యే 10,000/- రూపాయలు ఆర్థిక సహాయం ,అందిస్తానని మాట ఇచ్చారు, ఈ బిజీ షెడ్యూల్ దృష్ట్యా... తనకి డబ్బులు అందలేదని తెలుసుకోని,నిన్న రాత్రి ఇంటికి పిలిపించి మంచి మర్యాద చేసి10,000/- రూపాయలు ఎమ్మెల్యే నాన్న చిర్రి.కృష్ణయ్య మరియు కొడుకు హర్షవర్ధన్ చేతుల మీదుగా బల్లే రామకృష్ణ కు అందించారు ఆర్థిక సహాయం అందజేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ నీకు ఏ కష్టం వచ్చినా నేనున్నాను అని ఆయన హామీ ఇచ్చారు. పోలవరం నియోజకవర్గంలో ఇలాంటి ఎమ్మెల్యే కదా మనకు కావాల్సింది అని నియోజకవర్గ ప్రజానీకం అభినందనలు తెలుపుకున్నారు

## తల్లిపాలే బిడ్డకు శ్రేష్టం: పిడి విజయలక్ష్మి.



పొన్నూరు **ఆగస్టు 02 జనం రిపోర్టర్ :** గుంటూరు జిల్లా పొన్నూరు మండలం దండమూడి గ్రామం ఓసి అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో కేంద్రం కార్యకర్త పిడి విజయలక్ష్మి మాట్లాడుతూ తల్లిపాలే బిడ్డకు ఆరోగ్యమని పుట్టిన గంటలోపే బిడ్డకు ముర్రుపాలు తాగించటం వలన వ్యాధి నిరోధక శక్తి పెరిగి సంపూర్ణ పోషణం లభించడమే కాక ఎటువంటి ప్రాణాంతక వ్యాధులు సోకవని బిడ్డ ఎదుగుదలకు ఆరోగ్యానికి దోహదపడతాయని పేర్కొన్నారు. తల్లిపాల వలన అధిక రక్తపోటు, మధుమేహం, స్థూలకాయం దరి చేరమని తెలిపారు. పిల్లలో మేధస్సు మెరుగుపరచటంలో తల్లిపాలు దోహదపడతాయని పేర్కొన్నారు. తల్లిపాలు శిశువు ను న్యూమోనియా, అతిసార వంటి ప్రమాదకరమైన వ్యాధులనుండి కాపాడుతుందని వివరించారు. అనంతరం గ్రామంలో ర్యాలీ ప్రదర్శన గావించి తల్లిపాల వారోత్సవాల ర్యాలీ ప్రాధాన్యతను వివరించారు.

## తల్లిపాల వార్షికోత్సవాలు దర్భగూడెం గ్రామంలో జరిగాయి



జీలుగుమిల్లి **ఆగస్టు 02 జనం రిపోర్టర్ :** ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం, దర్భ గూడెం గ్రామంలో ,తల్లిపాల వార్షికోత్సవాలు ఘనంగా జరిగాయి, బుట్టాయిగూడెం ప్రాజెక్టు జీలుగుమిల్లి సెక్టార్ దర్భ గూడెం పంచాయతీ సెంటర్ నెంబర్ 50.నందు తల్లిపాల వార్షికోత్సవం ఘనంగా జరిపారు, దీనిలో భాగంగా సిడిఎస్ సిడిపిఓ తులసి,



సూపర్వైజర్ లక్ష్మీదేవి వమ్మా, మాట్లాడుతూ అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి తల్లి పాలు 6 నెలల వరకు తల్లిపాలన ఇవ్వడం ద్వారా తల్లి బిడ్డకు శ్రేయస్సు కరమని ఆమె అన్నారు, ఈ కార్యక్రమంలో గర్భిణీలకు, బాలింతలకు ,శ్రీమంతాలు ,అన్న ప్రసన్న కార్యక్రమాలు జరిపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు లక్ష్మీదేవి, సుధారాణి, ఝాన్సీ, సహాయకులు ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు పాల్గొన్నారు

## వైయస్సార్సీపీలకు కార్యకర్త అకాల మృతి



రేపల్లె **ఆగస్టు 02 జనం రిపోర్టర్ :** గత 25 సంవత్సరాల నుంచి ఈదుపల్లి గ్రామంలో. తనతో రాజకీయంగా ప్రయాణం చేసి శుక్రవారం భౌతికంగా దూరమైన మా మిత్రుడు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ క్రియాశీలక కార్యకర్త లింగినేని గంగాధర్ ఈరోజు మరణించిటం బాధాకరమని నగరం మండల ఎంపీపీ చింతల శ్రీకృష్ణయ్య అన్నారు. ఈ సందర్భంగా మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేశారు వారిఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుని ప్రార్థించుచున్నానన్నారు . వీరి వెంట వైఎస్ఆర్పి నాయకులు అభిమానులు పాల్గొని మృతదేహానికి నివాళులర్పించారు

## సిరిపూడీ పోస్టల్ ఖాతాదారులకు న్యాయంజరిగేలా చూడాలి



రేపల్లె **ఆగస్టు 02 జనం రిపోర్టర్ :** పోస్టల్ బాధితులకు సహాయం చేయాలని రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్ స్టాంపుల శాఖ మంత్రి అనగాని.సత్యప్రసాద్ కార్యాలయంలో వినతిపత్రం అందజేసిన మోసపోయిన పోస్టల్ ఖాతాదారులు సిరిపూడి పోస్టల్ బాధితులా పోరాట కమిటీగా గత కొన్ని రోజులుగా జరుగుతున్న దశలావారి ఆందోళనలో భాగంగా శుక్రవారం అనగాని. సత్యప్రసాద్ గారి కార్యాలయంలో మంత్రి సోదరులు అనగాని.శివప్రసాద్ కు వినతిపత్రం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా సిరిపూడి పోస్టల్ బాధితుల పోరాట కమిటీ గౌరవాధ్యక్షులు సిహెచ్.మణిలాల్ మాట్లాడుతూలి పోస్టల్ ఖాతాదారులుని మోసంచేసినా నిందితుడు ఓడుగు.గోపి మనోజ్ వర్మకు పోస్టల్ శాఖలో కొంతమంది సిబ్బంది మరియు అతని కుటుంబసభ్యులు సహకారం కూడా ఉన్నది,కావున దీనిలో భాగస్వామ్యం అయనా అందరి మీదా క్రిమినల్ చర్యలు తీసుకోవాలని అన్నారు.న్యాయస్థానం ముందు లొంగిపోయినటువంటి నిందితుడుని పోలీస్ కస్టడీకి తీసుకుని బాధితులకు తిరిగి డబ్బులు చెల్లించేలాగా చూడాలని అన్నారు.అదేవిధంగా కొంతమంది ఖాతాదారులకు ఎటువంటి పాస్ పుస్తకాలు లేకపోవటంతో డబ్బులు రావేమో అని ఆందోళన వారికి ఈప్రాంత ప్రజా ప్రతినిదిగా మంత్రి అనగాని.సత్య ప్రసాద్ గారు భరోసా కల్పిస్తు జిల్లా అధికార యంత్రాంగాన్ని ఆదేశించి డబ్బులు కట్టి మోసపోయిన ప్రతి ఖాతాదారుడికి వారి పాస్ పుస్తకాలు తిరిగే అందజేసేలాగా చొరవ తీసుకోవాలని అన్నారు. పోస్ట్ ఆఫీస్ లో ఖాతాదారులు ఇప్పటికే 60 లక్షల మేర నష్టపోయారని తెలియజేశారు ఈ సందర్భంగా అనగాని.శివప్రసాద్ గారు స్పందిస్తూ అధికార యంత్రాంగం,పోలీస్ శాఖ ద్వారా మోసపోయిన బాధితులకు న్యాయం జరిగేలాగా కృషి చేస్తామని బాధితులకు భరోసా కల్పించి నేరుగా రేపల్లె రూరల్ సీఐ మల్లికార్జున రావు గారికి బాధితుల సమస్యను మాట్లాడించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిరిపూడి పోస్టల్ బాధితుల పోరాట కమిటీ అధ్యక్షులు ఏ.కోటేశ్వరరావు,కమిటీ సభ్యులు కె.సాల్మన్ రాజు, సికే.నాగేశ్వరరావు, ఉ.మల్లేశ్వరి, ఎల్.వెంకటేశ్వరమ్మ, పి.శివపార్వతి,పి.బాపమ్మ తదితరులు పాల్గొన్నారు

## కీర్తిశేషులు సామాల సురేందర్ జ్ఞాపకార్థంగా అన్నదాన కార్యక్రమం



హసన్ పర్తి మండలం **ఆగస్టు 02 జనం రిపోర్టర్ :** హసన్‌పర్తి 66వ డివిజన్ కు చెందిన కీర్తిశేషులు సామాల సురేందర్ ప్రథమ వర్ధంతి సందర్భంగా వారి మిత్ర బృందంతో హసన్ పర్తి మెయిన్ సెంటర్లో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భాజపా క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మాజీ శాసనసభ్యులు మార్తినేని ధర్మారావు హాజరై వారికి సంతాపం తెలపడం జరిగింది అనంతరం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గురుమూర్తి శివకుమార్,వారి చిన్ననాటి అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ అతని జ్ఞాపకాలను మరియు అతని చేసిన సేవలను స్మరిస్తూ అతనికి సంతాపం తెలిపారు ఇంకా వారి మిత్రులు వారితో అనుబంధం ఉన్నవారు వారి వారి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని వారికి సంతాపం తెలిపారు ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు,రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మారుపెల్లి రామచంద్రారెడ్డి, మాజీ ఎంపిటిసి పిట్టల కుమారస్వామి, మాజీ జెడ్పిటిసి సుభాష్ గౌడ్, రైల్వే బోర్డు మెంబర్ మేకల హరిశంకర్, దాసరి రాజు, 66 డివిజన్ అధ్యక్షులు మారం తిరుపతి, ప్రధాన కార్యదర్శి మట్టెడ సుమన్, సీనియర్ నాయకులు దాది మధుసూదన్, మాజీ మార్కెట్ డైరెక్టర్ చకిలం రాజేశ్వరరావు, విద్యాసాగర్,శాంతారాం కర్ణ, జ్ఞానేశ్వర్, చెన్నూరు కిరణ్, ఆలేటి సత్య ప్రకాష్, ఆర్మీ శ్రీను, బండారి శేఖర్, చెన్నూరి రవి, బీజేవైఎం డివిజన్ అధ్యక్షులు కుంబర్కర్ సాయి,రాజేందర్, శీలం బిక్షపతి, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు

## అధిక ధరకే బందెల దొడ్డి వేలం పాట




వి ఆర్ పురం, **ఆగస్టు 02 జనం రిపోర్టర్ :** రేఖపల్లి పంచాయతీలో గల బందెల దొడ్డి నిర్వహణకు వేలంపాట నిర్వహించడం జరిగిందని సర్పంచ్ పూనం సరోజినీ తెలిపారు. శుక్రవారం బందెల దొడ్డి వేలం పాటకు నూతన సచివాలయం ఆవరణలో జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఏడాది లాగే ఈ సారి కూడా వేలం నిర్వహించడం జరిగిందని ఈ సారి అధిక ధర పలికినట్లు ఆమె అన్నారు.

### ఇందులో రేఖపల్లి గ్రామస్తులు ,పెద్దలు పాల్గొన్నారని అన్నారు

వేలం పాటను రేఖపల్లి గ్రామానికి చెందిన చీమల వెంకన్న దక్కించుకున్నారని ఆగస్టు10 తారీకు నుండి సదరు పాట దారుడు నిర్వాణ చేపట్టాలని నిర్ణయించటం జరిగినదాని అన్నారు.ఒక్క గను గేదెకు మూడు వందల రూపాయలు,ఎద్దుకు రెండు వందల రూపాయలు, దూడకు వందల రూపాయలు, మేక.గొర్రె లకు. యాభై రూపాయలు గా తీర్మానం చేయటం జరిగినదాని అన్నారు. నిర్వహించినట్లు పశువు దారులు తమ పశువులను వదిలిపెట్టకుండా కాపుకాయలని, పశువులు వదలడం వల్ల రైతులు వ్యవసాయదారులు చాలా ఇబ్బందులు పడతారని పశువులు యజమానులు కాపు దారులను పెట్టుకొని కాపు కాయించు కోవాలని పశువులను విడిచి పెట్టొద్దని ఆమె అన్నారు. ఈకార్యక్రమం లో సిపిఎం జిల్లా నాయకులు పూనెం సత్యనారాయణ, వైసిపి నాయకులు, సచివాలయం కార్యదర్శి శివ ప్రసాద్, సచివాలయం సిబ్బంది. రైతులు పాల్గొన్నారు

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పాలాభిషేకం



హసన్ పర్తి మండలం **ఆగస్టు 02 జనం రిపోర్టర్ :** భీమారం 55వ డివిజన్లో భీమారం గ్రామ అధ్యక్షులు మార్కరాజు ఆధ్వర్యంలో ఏబిసిడి ఎస్సీ ఎస్టీ వర్గీకరణ సుప్రీంకోర్టులో ఆమోదించినందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ఆమోదించడం జరిగింది వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు ఈరోజు అనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో భీమారం 55వ డివిజన్ సీనియర్ నాయకులు జిల్లా జనరల్ సెక్రెటరీ బూర సారంగపాణి గౌడ్, సీనియర్ నాయకులు సంఘాల ఈర్మియా, 55వ డివిజన్ కార్పొరేట్ జక్కుల రజిత వెంకటేశ్వర్లు, సంఘాల చిట్టిబాబు, సంఘాల పరమేష్, అటికం ప్రదీప్, అల్లం సాయి చరణ్ పటేల్, ఆకుల కుమార్, ఎలక్ట్రిషన్ ప్రెసిడెంట్ వీనస్ తదితరులు పాల్గొన్నారు

## అస్థవ్యస్తంగా రేఖపల్లి "ప్రధాన కూడలి రహదారి"

### - చినుకు పడితే కాలు కధపలేని వైనం
### - పట్టించుకోని అధికారులు,
### - ఇబ్బంది పడుతున్నా పాదచారులకు



వి.ఆర్. పురం, **ఆగస్టు 02 జనం రిపోర్టర్ :**అల్లూరి సీతారామరాజు జిల్లా వీఆర్పురం మండలం రేకపల్లి ప్రధాన కూడలి లో గుంతలు పడి చింతూరు వెళ్లే మార్గం మొత్తం నీరు చేరి వాహన చోదకులకు ఇబ్బందికరంగా మారిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు వరదల సమయంలో పునరావాస కేంద్రాలకు వెళ్లే ప్రధాన రహదారిగా ఉన్నటువంటి రేకపల్లి కోడల నుండి తాసిల్దార్ ఆఫీస్ కు వెళ్లే రోడ్డు గత ఇరవై సంవత్సాలు క్రితం వేసిన అప్పటి నుండి ఇప్పటి వరకు మరమత్తులు చేసిన దాఖలాలు లేవు. అత్యంత రద్దీగా ఉంటుంది ఈ కూడలి. సంభందిత అధికారులు తక్షణమే గుంతలు పూడ్చి రహదారి సుగమం చేసియలని మండల ప్రజలు వేసుకుంటున్నారు.

## జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత టెట్ండీఎస్సీ ఉచిత కోచింగ్ సెంటర్ ప్రారంభించిన జిల్లా కలెక్టర్

### హాజరైన శాసనమండలి ప్రతిపక్ష నేత మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు, జగ్గంపేట, ప్రత్తిపాడు శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, వరుపుల సత్య ప్రభ,



కాకినాడ జిల్లా, జగ్గంపేట ,**ఆగస్టు 02 జనం రిపోర్టర్ :** స్థానిక గోకవరం రోడ్ లో గల కాపు కళ్యాణ మండపంలో జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ వారు నిర్వహిస్తున్న ఉచిత టెట్ండీఎస్సీ కోచింగ్ సెంటర్ ను ప్రారంభించిన కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి, టెట్, డీఎస్సీ బుక్స్ విద్యార్థులకు పంపిణీ చేసిన శాసనమండలి ప్రతిపక్ష నేత మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు, ముఖ్యఅతిథిలుగా హాజరైన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ, పిఠాపురం, జగ్గంపేట జనసేన ఇన్చార్జ్ లు మారిడ్డి శ్రీనివాస్, తుమ్మలపల్లి రమేష్ జగ్గంపేట నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ దాట్ల కృష్ణ వర్మ. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సేవ నిరథితో మంచి కార్యక్రమం తీసుకున్నారని మీ బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తూ ఉచిత కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని దీనిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని టీచర్లుగా ఉద్యోగాలు సాధించాలని అన్నారు. యనమల రామకృష్ణుడు మాట్లాడుతూ ప్రజా నాయకుడిగా ప్రజా సేవా కార్యక్రమాలు చేయడంలో నెహ్రూ ముందుంటారని అందులో భాగంగా ఈరోజు ఇంత మంచి కార్యక్రమం తీసుకుని 432 మంది టీచర్లుగా ఉద్యోగాలు సాధించేందుకు వారికి ఉచిత కోచింగ్ ఇవ్వడంతోపాటు వారికి అన్ని వసతులు కల్పిస్తున్నారని అన్నారు. నెహ్రూ నియోజకవర్గానికి ఎప్పుడు వచ్చినా నియోజవర్గ అభివృద్ధి కోసం అనేక కోరికలు కోరుతుంటారని వీటిని సాధించేందుకు నా వంతు సహకారం అందిస్తానని అన్నారు. నెహ్రూ, నవీన్ మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాల క్రితం నరేంద్ర పట్నం గ్రామంలో యనమల రామకృష్ణుడు చేతులు మీదుగా జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ప్రారంభించడం జరిగిందని అప్పటినుంచి స్కూల్స్ కి బెంచీలు బల్లలు ఫ్యాన్లు అనేక మౌలిక వసతులు మా కార్యకర్తల సహకారంతో కల్పిస్తున్నామని అదేవిధంగా నియోజకవర్గంలో ఎప్పటినుంచో వృద్ధాశ్రమం ఏర్పాటు చేయడానికి సన్నాహాలు చేస్తున్నామని ఆశ్రమాన్ని కూడా త్వరలో నెలకొల్పేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈరోజు ఇంత పెద్ద ఖర్చుతో కూడుకున్న ఈ కోచింగ్ సెంటర్ ను ప్రారంభించాలని నాన్న నెహ్రూ ఆలోచన కార్యరూపం దాల్చి ఈరోజు ఎంతమందికి ఉచిత కోచింగ్ తో పాటు భోజనం వసతి కూడా కల్పించడం జరుగుతుందని నవీన్ అన్నారు. అక్షరా కాలేజ్ ప్రిన్సిపాల్ నీలం చక్రధర్ ఆధ్వర్యంలో ఈ కోచింగ్ సెంటర్ ను ఎంతో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో కోచింగ్ ఇప్పించి గోదావరి ఇనిస్టూట్ వారి ఫెకాలిటితో కోచింగ్ ఇప్పిస్తున్నామని ఈ 432 మంది కూడా టీచర్లుగా ఉద్యోగాలు సాధించాలని నా కోరిక అని జ్యోతుల నెహ్రూ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, కోర్పు లక్ష్యయదొర, మారిశెట్టి భద్రం, పోతుల మోహనరావు, కొత్త కొండబాబు, చదరం చంటిబాబు, మంగ రౌతు రామకృష్ణ, పరిమి బాబు, కందుల చిట్టిబాబు, కుంచే రాజా, సర్పంచ్ బచ్చల నాగరత్నం, అధిక సంఖ్యలో తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## యస్ సి, యస్ టి వర్గీకరణ పై సుప్రీంకోర్టు కోర్టు తీర్పు పై యంసిపిఐ(యు) హర్షం..



రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి మండలం,**ఆగస్టు 02 జనం రిపోర్టర్ :** జనాభా నిష్పత్తి ప్రకారం చట్ట సభల్లో రిజర్వేషన్లు కల్పించాలి మియాపూర్ డివిజన్ లో నడిగడ్డ తాండ లో ఉన్న అంబేద్కర్ విగ్రహాన్నికి పూలమాలవేసి, ఎస్సీ ఎస్టీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు ర్పు పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన యం సిపిఐ (యు ) మియాపూర్ డివిజన్ కార్యదర్శి ఇస్లావత్ దశరథ్ నాయక్ మాట్లాడుతూ సుప్రీంకోర్టు ధర్మాసనం 6-1 తో యస్ సి, యస్ టి వర్గీకరణ పై ఇచ్చిన తీర్పు సామాజిక న్యాయం నకు ఊపిరి పోసింది అని దీన్ని తక్షణమే ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు మరియు కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలని యంసిపిఐ (యు) పార్టీ కోరుతున్నది. అనేక సంవత్సరాలుగా గా సాగుతున్న ఈ పోరాటం న్యాయంమైనదని యంసిపిఐ(యు) మొదటి నుంచి మద్దతు ఇస్తున్నట్లు దానిలో భాగమే మేమెంత మందిమో మాకంతా వాటా అని 1999 లో మహాజన ఫ్రంట్ ఏర్పడి దాని కొనసాగింపు గా నేడు తెలంగాణ లో బహుజన లెఫ్ట్ ఫ్రంట్ ఏర్పడి పని చేస్తుంది. 1985-86 లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో బిసి లకు విద్య, ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్లు 27'/, నుంచి 44:/, శాతానికి పెంచగానే అగ్రవర్ణాలు అన్ని కూడా కలిసి ఆ రిజర్వేషన్లు వ్యతిరేకంగా పని చేసాయని నాడు శాసనసభలో యంసిపిఐ(యు) నేతగా ఉన్న అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్, ఒక్కరే ఇట్టి మురళీధరరావు కమీషన్ పెంచిన రిజర్వేషన్ లను బలపరిచారు అని మిగితా అన్ని రాజకీయ పార్టీలు బిసిలకు రిజర్వేషన్ లను వ్యతిరేకించారు. ఈ సమయంలో కామ్రేడ్ ఓంకార్, ఈ సమాజం లో ముఖ్యంగా భారతదేశంలో ఉన్న కులవ్యవస్థ పై, ఆ కుల వ్యవస్థ ద్వారా శాసిస్తున్న మనువాదం పై పోరాడాలంటె కుల వ్యవస్థను పెకిలించాలంటె దేశం లో పాతుకొన్న వర్గ అసమానతలతో పాటు అనాదిగా వస్తున్న కుల వ్యవస్థను పెకిలించాలని దానిలో భాగమే వర్గ వ్యవస్థ లో భాగమే కులవ్యవస్థ అని చాటి చెప్పిన మహోన్నత మైన నాయకుడు కామ్రేడ్ ఓంకార్, అని అన్నారు. చట్టాలను కూడా ప్రభావితం చేస్తున్నాయని దానిలో భాగమే నేడు యస్ సి, యస్ టి వర్గీకరణ అని ఈ స్ఫూర్తితో సంబ్బంద వర్గాలు రాజ్యాధికారం కోసం పోరాడాలని తీర్పు ఇచ్చిన సుప్రీంకోర్టు ధర్మాసనం నకు యంసిపిఐ(యు) పార్టీ జై భీం లాల్ సలాం తెలియుచున్నది. ఈ కార్యక్రమంలో ఎంసీపీ ఐ (యు )గ్రేటర్ నాయకులు డి రంగా స్వామి,డి లక్ష్మి,పార్టీ డివిజన్ నాయకులు డి నరసింహ, ,జి లలిత, జి శివాని,జయ లక్ష్మి,వి అరుణ, ఇసాక్, గౌసియ బేగం,భూసాని రవి,సరస్వతి,చిట్టి బాయి,యం రాములు, నడిగడ్డ తండా బంజారా నాయకులు, ఎస్ హన్మ నాయక్,రెడ్యానాయక్,ఎ కృష్ణా నాయక్,పి రవీందర్ నాయక్, హరినాయక్, దళిత సంఘ నాయకులు స్వామి, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు..

## శరవేగంగా నిర్మాణం జరుగుతున్న ఆకలి చలనచిత్రం..



**ఆగస్టు 02 జనం రిపోర్టర్ :** కళింగ ఆర్ట్ క్రియేషన్ బ్యానర్ పై గోన అప్పారావు స్వీయ దర్శకత్వంలో ఆకలి చలనచిత్రం ఆముదాలవలస పరిసర ప్రాంతాల్లో శరవేగంగా షూటింగ్ జరుగుతున్నది.. బ్రాహ్మణిజంలో అర్చకత్వ ఆధిపత్యం, పేద బ్రాహ్మణులు, ధనవంతులైన బ్రాహ్మణుల ఈ రెండు వర్గాల మధ్య జరిగిన సంఘర్షణ ఇతివృత్తముగా చే సుకుని ఈ చిత్ర నిర్మాణం జరుగుతుందని దర్శకులు తెలిపారు. నటి నటులుగా డాక్టర్. కుమార్ నాయక్ , సనపలఅన్నాజీ రావు , గురువుబిల్లి వెంకట్రావు, బమ్మిడి కృష్ణారావు ,బొడ్డేపల్లి మోహన్ రావు, కుమారి స్రవంతి, శ్రీమతి రాధా, కుమారి రెజీనా కుమారి ప్రసన్న, జెసిపి శంకర్ , పాతిన గద్దయ్య,నటిస్తుండగా మేకప్ గా వడ్డీ రవి , డిఓపిగా అనంత్ , అసిస్టెంట్ డైరెక్టర్ గా మల్లేష్ వ్యవహరిస్తున్నారు

## ఘనంగా విద్యావేత్త ఒమ్మి రఘురామ్ జన్మదిన వేడుకలు



కాకినాడ జిల్లా, జగ్గంపేట, **ఆగస్టు 02 జనం రిపోర్టర్ :** శ్రీ స్వామి వివేకానంద విద్యా సంస్థల అధినేత, బహుముఖ ప్రజ్ఞాశాలి, సరస్వతీపుత్రులు డా. ఒమ్మి రఘురామ్ జన్మదిన వేడుకలు ఈరోజు జగ్గంపేటలో వివేకానంద విద్యార్థినీ విద్యార్థులు, అభిమానుల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. వేడుకలలో ముందుగా రఘురామ్ తండ్రి స్వర్గీయ ఒమ్మి నూకరాజు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వివేకానంద విద్యా సంస్థల్లో ప్రిన్సిపాల్ అండ్ కరెస్పాండెంట్ ఒమ్మి రఘురామ్ విద్యార్థులు చేత విద్యార్థినీ విద్యార్థులు ఏర్పాటు చేసిన కేకులు కట్ చేయించి శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థులు ఏర్పాటు చేసిన రఘురామ్ సర్ పేరు విడి ఇంగ్లీష్ అక్షరాలతో ఒక్కొక్క అక్షరానికి ఒక్కొక్క కేకు విశేషంగా ఆకట్టుకుంది. జగ్గంపేట నియోజకవర్గం నాలుగు మండలాల నుండి పెద్ద ఎత్తున రఘురామ్ అభిమానులు సాలువాల తోను, పూల మాలలు, బొకేలతో శుభాకాంక్షలు తెలియజేశారు. సాయంత్రం రఘురామ్ స్వగృహంలో అభిమానులు కేకులు కట్ చేయించి గజమాలతో రఘురామ్ ని అలంకరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రఘురామ్ మాట్లాడుతూ తన జన్మదినం పురస్కరించుకొని ఎంతో వ్యయ ప్రయాసలతో తన కోసం వచ్చి శుభాకాంక్షలు తెలియజేసిన వారికి, వివిధ సామాజిక మాధ్యమాల ద్వారా, ఫోను లోను పార్టీలకు అతీతంగా శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. తను ఏది చేసినా సమాజహితం కోసమేనని, భవిష్యత్తు లో కూడా స్వార్థంతో కాక నలుగురికీ ఉపయోగపడే సమాజహితం కోసం పని చేస్తానని దానికి ఇప్పుడు మీరు అందిస్తున్న సహకారం భవిష్యత్తు లో కూడా కొనసాగించాలని కోరారు. ఈ వేడుకలలో వివేకానంద సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు,గుర్రంపాలెం సర్పంచ్ చీపురుపల్లి రాఘవ, ఎంపీటీసీలు గొల్లపల్లి శ్రీను, ఆకుల శ్రీధర్, చెరుకూరి జయరాజు, సేవాదళ్ జిల్లా కమిటీ సభ్యులు కొట్టు శివరామకృష్ణ, సేవాదళ్ జగ్గంపేట మండల కన్వీనర్ కీలపర్తి వీరబాబు,కిర్లంపూడి కన్వీనర్ కర్రి నారాయణమూర్తి, అభిమానులు నేదూరి గణేష్, రెడ్డి భాను ప్రతాప్, నీలపల్లి అప్పారావు,దత్తి శ్రీనివాసు,పచ్చిపులుసు వీరబాబు,కొల్లు యేసు,వాకా గోవిందరెడ్డి,కొత్త శ్రీనివాసరెడ్డి,అడపా శ్రీనివాసు, జక్కిలంక రామకృష్ణ,గోనెల లోవరాజు, కొమ్ముకూరి శ్రీనివాసు, మటన్ కొట్టు నాని పెద్ద ఎత్తున అభిమానులు పాల్గొన్నారు.

## ఆహార ఉత్పత్తుల తయారీదారులకు ఆర్థిక ప్రయోజనం.



ఆమదాలవలస. **ఆగస్టు 02 జనం రిపోర్టర్ :**మహిళా స్వయం శక్తి సంఘాలలో పంచ సూత్రాలు పాటిస్తూ, ఏ గ్రేడ్ లో ఉన్న సంఘ సభ్యురాలికి ఆహార ఉత్పత్తుల తయారీ కోసం ఆర్థిక ప్రయోజనం ప్రభుత్వం కల్పిస్తుందని వెలుగు, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఏ.పి.ఎం. పైడి కూర్మారావు తెలిపారు.మార్కెట్లో డిమాండ్ ఉన్న ఏ వస్తువు తయారీ యూనిట్ అయినా, పెట్టుకుంటే 35% బ్యాక్ ఎండ్ సబ్సిడీతో కూడిన రుణ సౌకర్యం కల్పించ బడుతున్నట్లు వివరించారు. శుక్రవారం మండల మహిళా సమాఖ్యలో అధ్యక్షురాలు తమ్మినేని ధనలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన సిబ్బంది సమీక్షా సమావేశంలో పాల్గొని మాట్లాడారు . పి.ఎం.ఎఫ్. ఎం. ఈ .(మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్ప్రైజెస్) మరియు పి. ఎం. ఈ. జి .పి. ( ప్రధానమంత్రి ఎంప్లాయ్మెంట్ జనరేషన్ ప్రోగ్రాం) ల ద్వారా బ్యాంకు కన్సెంట్ తో గ్రౌండింగ్ చేయబడుతున్నట్లు వివరించారు . స్వయం శక్తి సంఘం తో పాటు గ్రామ సంఘం ఆమోదిస్తే ఈ మహిళా ఎంటర్ప్రైజర్ కు 2 లక్షల నుంచి 20 లక్షల రూపాయల వరకు వారి యూనిట్ డీటెయిల్డ్ ప్రాజెక్టు రిపోర్టు ఆధారంగా మంజూరు చేసే అవకాశం ఉన్నట్లు తెలిపారు. ప్రతి మహిళా సంఘం కూడా ముందుగా సభ్యుల సేవింగ్స్ ఖాతాలో ఉన్న నిల్వలను సంఘం ఆమోదంతో, అవసరమైన సభ్యురాలికి ప్రాథమికంగా పొదుపు నుంచి అప్పులు ,గ్రామ సంఘము ద్వారా శ్రీనిధి అప్పులు, మంజూరు చేయించాలని సూచించారు. ఈ నిధులు సంఘ సభ్యులు అందరికి సరిపోనప్పుడు మైక్రో క్రెడిట్ ప్లాన్ తయారు చేసుకొని యాక్టివిటీ బేస్డ్ బ్యాంకు రుణాలు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ కోఆర్డినేటర్ సుభద్ర, చంద్రరావు, వి.వో.ఏ. ల తో పాటు అకౌంటెంట్ రోజా, డేటా ఎంట్రీ ఆపరేటర్ జగదీష్ తదితరులు పాల్గొన్నారు .

## 2024 ఆగస్టు 1 నుండి 7వరకు
## ప్రపంచ తల్లి పాల వారోత్సవాలు



కాకినాడ జిల్లా,**ఆగస్టు 02 జనం రిపోర్టర్ :** తల్లీ బిడ్డల ఆరోగ్యం కోసం పాలు ఇచ్చే తల్లులు అందరికి మద్దతు ప్రకటిద్దాం అనే ధ్యేయం తో మర్రిపాక సచివాలయంలో పూర్ణిమ. మాట్లాడుతూ ప్రసవమైన గంట లో శిశువులకు ముర్రుపాలు పడితే ఆ శిశువు తోపాటు తల్లికి ప్రయోజనం ఉంటుంది. ముర్రుపాలు బిడ్డకీ అమృతం నవజాత శిశువుల్లో వ్యాధి నిరోధక శక్తిని పెంపొందించేందుకు తల్లి పాలు దోహదపడతాయి .తల్లి పాలకు ప్రత్యామ్నాయంగా పోషక విలువలు గల ఆహారం ప్రపంచంలో ఎక్కడా దొరకదు సహజ సిద్ధంగా లభించే తల్లీ పాలకు మించిన దివ్య ఔషధం మరొకటి లేదు,తల్లీ పాలలో అత్యంత శ్రేష్ఠమైన సహజ ఇనుము ఉంటుంది బిడ్డ ఎదుగుదలకు ప్రయోజనం ఉంటుంది, ఎదుగుతున్న శిశువులకు పెరుగుతున్న అవసరాలు తీర్చడం కోసం 6 నెలల వరకు ప్రత్యేకంగా తల్లి పాలు ఇవ్వాలి. 2 వ సం వరకు తల్లి పాలతో పాటు అనుబంధ పోషకాహారం పరిచయం చేయడం పై అవగాహన కల్పించారు తల్లి పాలే శిశువుల జీవన వికాసానికి అత్యంత కీలకమన్నారు .ప్రతి ఏటా ఆగస్టు మొదటి వారం ప్రపంచ తల్లీ పాల వారోత్సవాలు నిర్వహిస్తాము అంగన్వాడీ కేంద్రంలో గర్భిణులు మరియు బాలింతలకు స్థానిక వైద్య సిబ్బంది తో కలిసి తల్లీ పాల విశిష్టత ను తెలియజేస్తూ ర్యాలీ లు, అవగాహన సదస్సులు నిర్వహిస్తాము.అని తెలియ జేశారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ జగతం ఆనందరావు కాపారపు . తెలుగుదేశం నాయకులు చిన రామారావు,జగతం వెంకటేష్,జక్కి ఆంజనేయులు, కోసన సూర్య ప్రకాశం, పంచాయతీ సెక్రెటరీ శేషగిరిరావు మెడికల్ డిపార్ట్ శిరీష , నరసమ్మ, వర్కర్ సూపర్వైసెర్ .అమ్మాజీ , తల్లులు, మహిళలు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ సుప్రీంకోర్టు తీర్పుతో జగ్గంపేట నియోజకవర్గం లో అంబరాన్నంటిన సంబరాలు.



కాకినాడ జిల్లా, జగ్గంపేట, **ఆగస్టు 02 జనం రిపోర్టర్ :** జగ్గంపేట నియోజకవర్గంలో ఎస్సీ వర్గీకరణ నిమిత్తం.. సుప్రీంకోర్టు తీర్పుతో.. ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి నాయకులు స్థానిక ట్రావెల్స్ బంగ్లా నుండి.. పోలీస్ స్టేషన్ మీదగా ఎస్సీ పేటకు భారీ ర్యాలీగా ఎమ్మార్పీఎస్ విజయోత్సవ నినాదాలతో ఊరేగింపుగా మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఎస్సి పేట బాబు జగజ్జీవన్ రావ్ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా క్షీరాభిషేకాలతో పూలమాలలతో ఎన్డీఏ కూటమి నాయకులతో సహకారంతో భారీ ఊరేగింపు చేయడం జరిగినది. ఈ యొక్క కార్యక్రమంలో.. ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కాకాడ నూకరాజు మాదిగ పాల్గొని మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ 30 ఏళ్ల సుదీర్ఘమైన పోరాటంలో ఎన్నో సామాజిక ఉద్యమాలు ద్వారా సేవలు అందిస్తూ మరోవైపు కోటి మంది మాదిగలు 30 ఏళ్ల పాటు సుదీర్ఘమైన పోరాటం ఫలితంగా నేటికీ సుప్రీంకోర్టు తీర్పుతో మాదిగ ఉప కులాలలో రాజ్యాంగ రిజర్వేషన్ పంపిణీ సమాన వాటా దక్కే దిశగా ఎస్సీ వర్గీకరణ సాధించుకోవడం జరిగిందని మాట్లాడారు. ఈ యొక్క కార్యక్రమం ఎమ్మార్పీఎస్ జగ్గంపేట నియోజకవర్గం అధ్యక్షులు అరుగోళ్లు పండు మాదిగ. మరియు ఎం ఎస్ పి జిల్లా ప్రధాన కార్యదర్శి దూలపల్లి వెంకటరమణ మాదిగ సమక్షంలో ఏర్పాటు చేయడం జరిగినది. ఈ యొక్క కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు అనంతారపు రాజు మాదిగ. ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మోర్త తాతారావు మాదిగ. కర్రి రాజు మాదిగ. కొత్తపెల్లి సంజీవరావు మాదిగ. కొత్తపెల్లి మోహన్ మాదిగ. జుత్తుకు రమణ మాదిగ. నురుకుర్తి బాపిరాజు. జుత్తుక భవాని. కొత్తపెల్లి గోపి. పల్లపాటి వివేక్. దూలపల్లి అర్జున్ శ్రీమంతుల అప్పారావు.చీకట్ల నాగరాజు మాదిగ. ఆకుమర్తి సాల్మన్ రాజు.మోర్త చిట్టిబాబు.కొముకూరి రాజు మాదిగ. ఆరుగొల్లు చిట్టిబాబు మాదిగ మోర్త అప్పారావు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## గని ప్రమాదం లో గాయపడిన కార్మికుల ను పరామర్శించి, ధైర్యం చెప్పిన ఏఐటీయుసి నాయకులు.....



రామగుండం **ఆగస్టు 02 జనం రిపోర్టర్ :** గత కొద్ది రోజుల క్రితం జిడికె 2వ. ఇంక్లైన్ లో జరిగిన గని ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన కార్మికులు నోయల్, తూడి సంపతులను శుక్రవారం హైదరాబాద్ ఒమెగా హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న, వీరిని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ లు పరామర్శించి ధైర్యం చెప్పారు. అదేవిధంగా హాస్పిటల్ డాక్టర్ లతో మాట్లాడి వారికి మెరుగైన వైద్యం అందించాలని కోరారు.

## రుచి హొటల్ అధినేత నాగేంద్ర చౌదరిని ఘనంగా సత్కరించిన జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి, యనమల రామకృష్ణుడు, జ్యోతుల నెహ్రూ, వరుపుల సత్య ప్రభ



కాకినాడ జిల్లా, జగ్గంపేట ,**ఆగస్టు 02 జనం రిపోర్టర్ :** జగ్గంపేట రుచి హొటల్ అధినేత సామాజిక సేవకుడు పాలచర్ల నాగేంద్ర చౌదరిని ఘనంగా సత్కరించి జ్ఞాపికగా వెండి వినాయక ప్రతిమను అందించిన కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి, శాసనమండలి ప్రతిపక్ష నేత, మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు, జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, ప్రత్తిపాడు శాసనసభ్యురాలు వరుపుల సత్య ప్రభ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్, ఈ సందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ ప్రతి సోమవారం దాతల సహకారంతో జగ్గంపేట ఎన్టీఆర్ విగ్రహం వద్ద 20 నెలల కాలంగా అన్నా క్యాంటీన్ ఏర్పాటుచేసి పేదలకు అన్నదానం చేస్తున్నామని దీనికి రుచి అధినేత నాగేంద్ర చౌదరి మినిమం చార్జీలు తీసుకుంటూ పెళ్లి భోజనంకు మించిన విందు భోజనం అందించి పేదల ఆకలి తీరుస్తున్న ఆయన సేవలకు ఈరోజు కలెక్టర్, టిడిపి, జనసేన, బిజెపి కూటమి నాయకుల ఆధ్వర్యంలో ఈ సత్కారం చేస్తున్నామని ఇంకా ఆయన దైవ సేవ కార్యక్రమాలు కూడా చేస్తున్నారని ఆయన సేవలను నెహ్రూ కొనియాడారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్చార్జి లు మా రెడ్డి శ్రీనివాస్, తుమ్మలపల్లి రమేష్, బిజెపి ఇంచార్జ్ దాట్ల కృష్ణ వర్మ, ఎస్ వి ఎస్ అప్పలరాజు, కోర్పు లక్ష్మయదొర, మారిశెట్టి భద్రం, జీనుమణి బాబు, దేవరపల్లి మూర్తి పోతుల మోహనరావు, కొత్త కొండబాబు, చదరం చంటిబాబు, మంగ రౌతు రామకృష్ణ, పరిమి బాబు, కందుల చిట్టిబాబు, కుంచే రాజా, సర్పంచ్ బచ్చల నాగరత్నం, అధిక సంఖ్యలో తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇద్దరు క్రీడాకారులను ప్రోత్సహిస్తూ, ఉద్యోగాలను కల్పించినందుకు అసెంబ్లీలో ధన్యవాదములు తెలిపిన ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్.....

గత ప్రభుత్వ పాలన పది సంవత్సరాల్లో స్పోర్ట్స్ ను పట్టించుకోక పోవడంతో స్పోర్ట్స్ రంగం అనేది కంప్లీట్ గా కోమాలోకి పోయింది...

-ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ...



రామగుండం **ఆగస్టు 02 జనం రిపోర్టర్ :** గతంలో తను స్పోర్ట్స్ చైర్మన్గా ఉన్నప్పుడు అప్పటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి సహకారంతో హైదరాబాదును స్పోర్ట్స్ అబుగా చేశామని అన్నారు. ఈ విషయం అప్పటి యూత్ మినిస్టర్ గా ఉన్న ఎమ్మెల్యే హరీష్ రావు కి తెలుసన్నారు. అప్పుడు 36 అకాడమీలు నడిపించామని 38 ఇంటర్నేషనల్ ఈవెంట్స్ 1000 నేషనల్ ఈవెంట్స్ చేశామని తెలిపారు. నియోజకవర్గాల స్థాయిలో స్టేడియం తో పాటు ప్రతి స్కూల్లో క్రీడా ప్రాంగణం ఉంటే విద్యార్థి దశ నుండి విద్యార్థులు క్రీడల్లో రాణిస్తారని, ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ని కోరుతా ఉన్నాను అని అన్నారు. గతంలో సానియా మీర్జా సైనా నెహ్వాల్ జేజే శోభ సద్గీత జ్వాలా లాంటి వాళ్ళను అనేకమంది క్రీడాకారులను తీసుకొచ్చాం, అర్జున్ అవార్డులు, పద్మశ్రీ అవార్డులు తీసుకొచ్చిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది ఆ రోజులను గుర్తు చేస్తూ, గర్వంగా సంతోషపడుతున్నాం అని అన్నారు. అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ఆర్ ప్రోత్సాహంతో సెంట్రల్ మినిస్టర్ సునీల్ దత్ సహకారంతో అనేక కార్యక్రమాలు నిర్వహించామని గుర్తు చేశారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఏషియన్ గేమ్స్ నడిచిన తర్వాత కొన్ని రోజులు కుంటుపడ్డాయి, తర్వాత ఇవన్నీ ఇంటర్నేషనల్ గేమ్స్ తో పాటు పారా మిలిటరీ కూడా నిర్వహించడం జరిగింది, దాంట్లో అకామిడేషన్ కు 5 స్టార్ లెవెల్ కట్టాలనుకున్నాం కట్టిన తర్వాత దురదృష్టం కరోనా రావడంతో కరోనా సమయంలో వాడుకున్నారు. ఇప్పుడు అకామిడేషన్ కోసం వాడుకునే ప్రయత్నం చేయాలని కోరుతా ఉన్నాను అని అన్నారు. ఇప్పుడు మన సీఎం దాంతోపాటు అనేక స్టేడియంలో కడతామని అంటా ఉన్నారు. గ్రామాల్లో స్పోర్ట్స్ టాలెంట్ ఉన్న వాళ్లను గుర్తించి వారికి కావాల్సిన మెటీరియల్ స్పోర్ట్స్ షూస్ అందించాలని, ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కి కోరుతా ఉన్నాను అని అన్నారు. శామీర్పేట హకీంపేటలో 250 ఎకరాల అకాడమీ స్థలం ఉంది. అక్కడ 11 స్టాండర్డ్ చదివిన తర్వాత అంతర్జాతీయ క్రీడాకారులుగా తయారవుతున్నారు. ఒక్కొక్కరికి రెండు లక్షల రూపాయలు ఖర్చు చేస్తున్నాం. ఇంటర్మీడియట్ కంప్లీట్ అయ్యాక వారి ఆర్థిక పరిస్థితి బాలేక న్యూట్రిషన్ ఫుడ్ తీసుకోక కోచింగ్ లేక క్రీడాకారుడు అక్కడితో ఆగిపోతూ ఉన్నాడు, కాబట్టి అక్కడే గనుక స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేసి అక్కడ ఉన్నత స్థాయితోపాటు పూర్తిస్థాయిలో వారికి మంచి ట్రైనింగ్లు ఇప్పిస్తే ఖచ్చితంగా ఒలింపిక్ స్థాయిలో మంచి పథకాలు సాధిస్తామని తెలియజేస్తూ ఉన్నాం. ఈ ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్సహించి, ఒలంపిక్ సాయికి తీసుకెళ్తుందని పూర్తి విశ్వాసం ఉందని అన్నారు. రాబోయే రోజుల్లో స్పోర్ట్స్ లో హైదరాబాద్ అంతర్జాతీయ స్థాయిలో హబ్ ఉంటుంది. రాబోయే 2032 సంవత్సరానికి ఒలంపిక్స్ ఇండియాకు వస్తుంది ప్రధానమంత్రి మోడీ అప్పటివరకు ఉండరు ఉంటే ఆయన అహ్మదాబాద్ కు తీసుకెళ్లాలనుకుంటున్నారు. మహారాష్ట్ర కో వేరే ఇంకో కాడికో పోనివ్వకుండా ఇప్పటినుండే ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ చేస్తూ, తెలంగాణ హైదరాబాదులో నిర్వహించే కార్యక్రమాలకు సన్నద్ధం కావాలని సందర్భంగా ముఖ్యమంత్రి ని కోరుతున్నాన్నారు.

## కార్మికురాలు సురేఖకి రావలసిన గ్రాడ్యుయేట్ ఇప్పించిన...

బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్...



కుత్బుల్లాపూర్ **ఆగస్టు 02 జనం రిపోర్టర్ :** కుత్బుల్లాపూర్ జీడిమెట్ల ఇండస్ట్రీ ఏరియాలో "శ్రీ సత్య సాయి ఫాలీ ప్యాక్ షెడ్ నెంబర్ డీ-35, ఫేస్-4" కంపెనీలో సురేఖ అనే కార్మికురాలు గత కొన్ని సంవత్సరాల నుంచి పనిచేసేవారు, అనువార్య కారణాలవల్ల, కంపెనీ యజమాన్యం కార్మికురాలు సురేఖని తీసివేయడం జరిగింది... సురేఖ అనే కార్మికురాలకి గ్రాడ్యుయేట్ రూపాయలు రావాల్సి ఉండగా అవి ఇవ్వకపోవడంతో పలుమార్లు కంపెనీ యజమాన్యాన్ని అడిగి అడిగి విసుగు చెందిన కార్మికురాలు తమకు తెలిసిన కార్మిక మిత్రుల ద్వారా బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ గురించి తెలుసుకొని తన ఆఫీస్ వద్దకు వచ్చి తనకు జరిగిన అన్యాయం గురించి వివరించారు..వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవిసింగ్ హుటాహుటిన కంపెనీ వద్దకు బయలుదేరి కంపెనీ యజమాన్యంతో చర్చించి కార్మికురాలు సురేఖ కి రావలసిన గ్రాడ్యుయేట్ డబ్బులు ఇప్పించారు... కార్మికురాలు సురేఖ మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవిసింగ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని తెలిపారు..ఈ కార్యక్రమంలో అనిల్,సుదర్శన్,జగన్,కిరణ్,తదితరులు పాల్గొన్నారు..

## గురుకుల పాఠశాల ఇంటర్ విద్యార్థిని మృతి పై సమగ్ర దర్యాప్తు జరపాలి. విజృంభన డిమాండ్.




కాకినాడ జిల్లా, జగ్గంపేట, **ఆగస్టు 02 జనం రిపోర్టర్ :** శ్రీకాకుళం జిల్లా నందిగాం సంక్షేమ గురుకుల పాఠశాల నందు ఇంటర్మీడియట్ చదువుతున్న అక్షిత అనే అమ్మాయి మృతిపై సమగ్ర దర్యాప్తు జరపాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం( విజృంభణ ) ఆధ్వర్యంలో కాకినాడ జిల్లా జగ్గంపేటలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ మాట్లాడుతూ ముందుగా చనిపోయిన విద్యార్థినికి సంతాపం తెలియజేశారు. లిఅక్షిత మృతిపై తల్లిదండ్రులు అనేక అనుమానాలు వ్యక్తం చేస్తున్నారని, అక్షిత మృతదేహాన్ని తన తల్లిదండ్రులకు అప్పచెప్పకుండా, చనిపోయిన స్థలం నుంచి తల్లిదండ్రులు వచ్చే వరకు ఉంచకుండా, మొఖం కూడా చూపించ కుండా పోస్టుమార్టం కోసం హడావిడిగా తరలించడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. రాత్రి సమయంలో పోస్ట్ మార్టం చేయడం వల్ల తల్లిదండ్రులు, విద్యార్థి సంఘం నాయకులు అనేక అనుమానాలు వ్యక్తం చేస్తున్నాం అన్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారిన ఎన్ని చట్టాలు వచ్చినా ఇలాంటి ఘటనలు రాష్ట్రంలో కాలేజీల్లో, గురుకుల పాఠశాలలో, సంక్షేమ హాస్టల్లో జరుగుతూనే ఉన్నాయి. ప్రభుత్వ ఉన్నత అధికారులు ఈ విషయంపై దృష్టి పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. తక్షణమే విద్యాశాఖ మంత్రివర్యులు స్పందించి, విచారణ చేపట్టి, నందిగాం గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకుని, విద్యార్థిని కుటుంబానికి 25 లక్షల నష్టపరిహారం ప్రభుత్వమే ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు సతీష్ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(విజృంభన ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాల్గొన్నారు.

## హసన్ పర్తి మండల కేంద్రంలో ఏఐఎస్ఎఫ్ పాఠశాల సర్వే కసర బోయిన రవితేజ



హసన్ పర్తి మండలం **ఆగస్టు 02 జనం రిపోర్టర్ :** శుక్రవారం అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి కసరబోయిన రవితేజ, జిల్లా ఉపాధ్యక్షులు కుక్కల కుమార్,పాఠశాలను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి ఆందోళనకరంగా ఉందని హసన్పర్తి మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ హై స్కూల్ లో సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు పాఠశాలలో 8, 9, 10, తరగతి గదులలో వర్షపు నీరు కురవడం వల్ల విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని బిల్డింగ్ వాటర్ ప్రూఫ్ చేయాలి. పాఠశాల ఆవరణలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి అన్ని వస్తువులతో ఫర్నిచర్ ప్రొజెక్టర్ సౌండ్స్ ఏర్పాటు చేయాలి. కంప్యూటర్ పరికరాలు కొనుగోలు చేయాలి. స్టోర్ రూమ్ నిర్మాణం చేయాలి ) పాఠశాల సుందరీకరణ చేయాలి. ఈ పాఠశాల సమస్యలతోపాటు మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలల సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో హసన్పర్తి మండల కేంద్రంలోని (ఎంఈఓ) మండల విద్యాధికారి కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.

## నేడు ఉపకరణాల మంజూరు గుర్తింపు శిబిరము

అందరూ సద్వినియోగం చేసుకోవాలి జిల్లా దివ్యాంగులు అధ్యక్షులు మండపాక అప్పన్న దొర



కాకినాడ జిల్లా, జగ్గంపేట , **ఆగస్టు 02 జనం రిపోర్టర్ :** కాకినాడ జిల్లా కలెక్టర్ ఆదేశములతో ఏ ఎల్ ఐ ఎం సి ఓ సంస్థ సహకారంతో దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ జరుగుతుందని కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ దివ్యాంగుల అధ్యక్షులు మండపాక అప్పన్న దొర తెలియజేశారు.జగ్గంపేట నియోజ కవర్గంలో శాసన సభ్యులు జ్యోతుల నెహ్రూ అధ్వర్యంలో విభిన్న ప్రతిభావంతులకు సహాయ ఉపక రణముల కొరకు గుర్తింపు శిబిరము ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఆగష్టు 3వ తారీఖున ఉదయం 9 గంటలకు జగ్గంపేట ఎంపీడీవో కార్యాలయం వద్ద శిబిరం నిర్వహిస్తామన్నారు.అర్హులకు మూడు చక్రంల సైకిల్.,వీల్ చైర్స్.,చంక కర్రలు. కృత్రిమ కాళ్లు. కాలిపర్స్. రోలేటర్స్. చెవి మిషన్లు.వాకింగ్ స్టిక్స్. లెప్రసీ సోకినవారికి ఏ డి ఎల్ కిట్స్,సిపి చైర్ బ్యాటరీ ఆపరేటేడ్ మూడు చక్రాల సైకిలు వంటి ఉపకరణముల గుర్తింపు నమోదు జరుగు తుందన్నారు. అర్హులు సదరము ధ్రువీకరణ పత్రము.రేషన్ కార్డు. ఆధార్ కార్డు. యు డి ఐ డి కార్డు లతో హాజరు కావాలన్నారు. లబ్ధిదారుల వైకల్య పరిచితుని బట్టి ఉపకరణాల ఏర్పాటు మంజూరు జరుగు తుందన్నారు. అర్హులైన వారు శిబిరానికి శనివారం ఉదయం 10 గంటలకు హాజరుకావాలని కాకినాడ జిల్లా దివ్యాంగుల అధ్యక్షులు మండపాక అప్పన్న దొర తెలిపారు.

## వరద బాధిత కుటుంబాలకు 3000 రూపాయలను అందజేసిన గుండాల స్థానిక ప్రజాప్రతినిధులు

గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి.



ఎటపాక **ఆగస్టు 02 జనం రిపోర్టర్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం గుండాల గ్రామపంచాయతీ పరిధిలోని పాత గుండాల గ్రామంలో వరద బాధితులకు ప్రభుత్వం ఇచ్చిన 3 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని గుండాల స్థానిక ప్రజాప్రతినిధులు పంచడం జరిగింది. గుండాల గ్రామంలో 113 మంది లబ్ధిదారులకు ప్రభుత్వం అందించిన 3000 రూపాయల ఆర్థిక సహాయాన్ని స్థానిక ప్రజా ప్రతినిధులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుండాల సర్పంచ్ గుండి సీతాలక్ష్మి, గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ రావి మాధవరావు అగ్రికల్చర్ ఆఫీసర్ సుదర్శన్ , సచివాలయ సెక్రటరీ వెంకటేశ్వరరావు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ రవీంద్ర,అగ్రికల్చరల్ అసిస్టెంట్ లక్ష్మణ్,వెటర్నరీ అసిస్టెంట్ హాలేష్, సచివాలయ పోలీస్ శాంతి,మరియు సచివాలయ సిబ్బంది,స్థానిక లబ్ధిదారులుఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.



## జిల్లాలో ఆపరేషన్ ముస్కాన్..!!

10వ విడతలో 173 మంది బాలకార్మికులకు విముక్తి : జిల్లా ఎస్పీ కే. నారాయణ రెడ్డి,ఐపిఎస్




వికారాబాద్ జిల్లా వికారాబాద్ **ఆగస్టు 02 జనం రిపోర్టర్ :** బాలకార్మిక వ్యవస్థను నిర్మూలి ంచడంలో భాగంగా కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ ముస్కాన్-విడుతలో జిల్లా వ్యాప్తంగా 173 మంది బాలలను గుర్తించి వారి తల్లిదండ్రుల వద్దకు చేర్చడానికి జిల్లా వ్యాప్తంగా ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాన్ని అన్ని శాఖల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించడం జరిగిందని జిల్లా ఎస్పీ కే. నారాయణ రెడ్డి, ఐపిఎస్ తెలియజేయడం జరిగింది.ఆపరేషన్ ముస్కాన్ విజయవంతం కోసం జిల్లాలో సబ్ డివిజన్ ల వారీగా 03 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, జులై 1 నుండి 31 వరకు నెల రోజుల పాటు ఆపరేషన్ ముస్కాన్-10 కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా నిర్వహించడం జరిగింది.ఇందులో 173 మంది బాలకార్మికులను గుర్తించడమైనదని తెలిపారు.ఇందులో 151 మంది మగ పిల్లలు మరియు 22 మంది బాలికలు ఉన్నారని తెలిపారు. 173 మంది బాలబాలికలలో 31 మంది ఇతర రాష్ట్రాలకు సంబంధించినవారు ఉన్నారు. జిల్లా వ్యాప్తంగా చిన్న పిల్లలను పనిలో పెట్టుకున్న వారిపైన 15 ఎఫ్ ఐ ఆర్ లు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత మనందరిపైన ఉన్నదని,బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా కృషి చేయాలని కోరారు.అలాగే ఎవరైనా బాలలను పనిలో పెట్టుకున్నట్లు తెలిస్తే వెంటనే డయల్ 100 కి ఫోన్ చేసి పోలీసు వారికి సమాచారం అందించాలని తెలిపారు. సబ్ డివిజన్ ల వారీగా వివిధ శాఖల అధికారులు సమన్వయము తో కలసి పని చేసి ఆపరేషన్ ముస్కాన్-ను విజయవంతం చేసిన ప్రత్యేక బృందాల సభ్యులను ప్రతి ఒక్కరిని ఈ సందర్భంగా ఎస్పీ అభినందించారు.

# జిల్లాలో ఆపరేషన్ ముస్కాన్..!!

## 10వ విడతలో 173 మంది బాలకార్మికులకు విముక్తి : జిల్లా ఎస్పీ కే. నారాయణ రెడ్డి,ఐపిఎస్



వికారాబాద్ జిల్లా వికారాబాద్ **ఆగస్టు 02 జనం రిపోర్టర్ :** బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడంలో భాగంగా కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ ముస్కాన్- విడుతలో జిల్లా వ్యాప్తంగా 173 మంది బాలలను గుర్తించి వారి తల్లిదండ్రుల వద్దకు చేర్చడానికి జిల్లా వ్యాప్తంగా ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాన్ని అన్ని శాఖల సమన్వయంతో విజయ వంతంగా నిర్వహించడం జరిగిందని జిల్లా ఎస్పీ కే. నారాయణ రెడ్డి, ఐపిఎస్ తెలియ జేయడం జరిగింది .ఆపరేషన్ ముస్కాన్ విజయవంతం కోసం జిల్లాలో సబ్ డివిజన్ ల వారీగా 03 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, జులై 1 నుండి 31 వరకు నెల రోజుల పాటు ఆపరేషన్ ముస్కాన్-10 కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా నిర్వహించడం జరిగింది. ఇందులో 173 మంది బాలకార్మికులను గుర్తించడమైనదని తెలిపారు.ఇందులో 151 మంది మగ పిల్లలు మరియు 22 మంది బాలికలు ఉన్నారని తెలిపారు. 173 మంది బాలబాలికలలో 31 మంది ఇతర రాష్ట్రాలకు సంబందించినవారు ఉన్నారు.




జిల్లా వ్యాప్తంగా చిన్న పిల్లలను పనిలో పెట్టుకున్న వారిపైన 15 ఎఫ్ ఐ ఆర్ లు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత మనందరిపైన ఉన్నదని,బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా కృషి చేయాలని కోరారు.అలాగే ఎవరైనా బాలలను పనిలో పెట్టుకున్నట్లు తెలిస్తే వెంటనే డయల్ 100 కి ఫోన్ చేసి పోలీసు వారికి సమాచారం అందించాలని తెలిపారు. సబ్ డివిజన్ ల వారీగా వివిధ శాఖల అధికారులు సమన్వయము తో కలసి పని చేసి ఆపరేషన్ ముస్కాన్- ను విజయవంతం చేసిన ప్రత్యేక బృందాల సభ్యులను ప్రతి ఒక్కరిని ఈ సందర్భంగా ఎస్పీ అభినందించారు.

# ఎస్సీ వర్గీకరణ సుప్రీంకోర్టు తీర్పుతో అణగారిన వర్గాలకు పండుగరోజు....

**- బిజేపి రామగుండం నియోజకవర్గ ఇన్చార్జి కందుల సంధ్యారాణి...**




రామగుండం **ఆగస్టు 02 జనం రిపోర్టర్ :** పెద్దపల్లి జిల్లా రామగుండం మండలం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో బిజెపి రామగుండం నియోజకవర్గ ఇన్చార్జి కందుల సంధ్యారాణి ఆధ్వర్యంలో సుప్రీం కోర్టు తీర్పును ఆశిస్తూ ఘనంగా సంబరాలు నిర్వహించి, ఈ సందర్భంగా బిజెపి రామగుండం నియోజకవర్గ ఇన్చార్జి కందుల సంధ్యారాణి మాట్లాడుతూ. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్అంబేద్కర్ ,ప్రధానమంత్రి నరేంద్ర మోడీ,తెలంగాణ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్ రెడ్డి ,ఎమ్మార్పిఎస్ నాయకులు మంద క్రిష్ణమాదిగ పోటోలకి పాలాభిషేకం చేసారు.ఈ సంధర్భంగా బిజెపి నాయకులు కందుల సంధ్యారాణి మాట్లాడుతూ.ఎస్సీ ల ఏబిసిడిల వర్గీకరణలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు హర్షించదగ్గ విషయమని అన్నారు.ఆనాడు విశ్వరూప మహాసభలో నరేంద్ర మోడీ ఇచ్చిన హామీని నెరవేర్చుకోవడం లోపల భారతీయ జనతా పార్టీ కేంద్ర ప్రభుత్వం పెద్దలు నరేంద్ర మోడీ, రాష్ట్ర అధ్యక్షులు జి కిషన్ రెడ్డి ఎస్సీ వర్గీకరణ విషయంలో వారు అందించిన తోడ్పాటు హర్షించదగ్గ విషయం అన్నారు.ఈ సందర్భగా రామగుండం భారతీయ జనతా పార్టీ తరపున వారికి కృతజ్ఞతలు తెలియజేసారు. దశాబ్దాల కాలం నుండి ఈ పోరాటాన్ని ముందుండి నడిపించి నటువంటి మందకృష్ణ మాదిగ కి ,ఈ పోరాటంలో ముందుండి వారి జీవితాలను త్యాగం చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.గత మూడు దశాబ్దాలుగా అనేకమంది త్యాగాలు, పోరాటాలు చేసి వారి ప్రతిమను చూపి గ్రామ గ్రామానికి మాదిగ



దండోరా పేరుతో అనేక ఉద్యమాలు చేయడం జరిగిందని, అంబేద్కర్ ప్రవేశపెట్టినటువంటి రిజర్వేషన్ ఫలాలు అందరికీ అందాలని చేసిన పోరాటానికి ఒక గొప్ప ప్రతిఫలాన్ని మోడీ సర్కార్ అందించిందన్నారు. దశాబ్దాల పోరాటానికి తుది రూపం ఇస్తూ తెలంగాణ గడ్డపైన దేశ ప్రధాని హోదాలో వాగ్దానం చేసి ఈ గడ్డపై నుండి నేరుగా ఢిల్లీకి వెళ్లిన వెంటనే, హై లెవెల్ కమిటీ వేయడం జరిగిందన్నారు. భారత ప్రభుత్వం తరపున సమర్థవంతమైన వాదనలు సుప్రీంకోర్టులో వినిపించి, ప్రతిరోజు కేసు పూర్వపరాలను పరిశీలించేలాగా, ప్రధాన మంత్రి కార్యాలయంలో ప్రత్యేకమైనటువంటి కమిటీని వేసుకొని, ఒకే కమ్యూనిటీలోని ఉప కులాలకు అన్యాయం జరుగుతున్నటువంటి తీరును ఇక జరగనివ్వకుండా ఉండే విధంగా ఆ వర్గానికి సముచితమైన న్యాయం లభించేలా కేంద్ర ప్రభుత్వం మోడీ సర్కార్ చర్యలు తీసుకుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కోడూరి రమేష్, అంతర్గాం బిజెపి మండల అధ్యక్షులు బాణాల స్వామి, గోపగాని నవీన్ గౌడ్, గుండబోయిన భూమన్న, మిట్టపల్లి సతీష్ , బిజెపి నాయకులు సులువ లక్ష్మీనారాయణ,కోమల మహేష్,మచ్చ విశ్వాస్ ,పిడుగు కృష్ణ, బియ్యాల మహేష్, పెండెం సత్యనారాయణ, రాకేష్,కొమ్మస్వామి, అందే రాజ్ కుమార్, భాస్కర్,సిలువేరు ఆంజి ,రాజు, శ్రీనివాస్, నరేందర్, అపర్ణ, సంపూర్ణ,పద్మ, జక్కుల ప్రవీణ్, బుంగ మహేష్, ఆకాష్ గౌడ్, రవీందర్,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కలలు కనండి వాటిని సాకారం చేసుకోండి అన్న అబ్దుల్ కలాం మాట అందరికీ స్ఫూర్తి దాయకం.



ఎన్టీఆర్ జిల్లా, కంచికచర్ల, **ఆగస్టు 02 జనం రిపోర్టర్ :**కంచికచర్ల పట్టణంలో గల ఎన్టీఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థిని, విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలను కాలేజీ యాజమాన్యం మరియు ఎన్డీఏ నేతలతో కలిసి పంపిణీ చేసిన శాసన సభ్యులు తంగిరాల సౌమ్య. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ చొరవతో ఇప్పటివరకు పాఠశాలలకు పరిమితం అయిన పుస్తకాల పంపిణీని జూనియర్ కళాశాలల విద్యార్థులకు కూడా అందించాలన్న నిర్ణయం హర్షణీయం. నాణ్యమైన విద్య , వైద్యం ఉచితంగా పేదలకు అందించగలిగితే సమాజంలో పేదవారు అందరూ ఉన్నత స్థాయిలోకి రావడానికి ఉపయోగ పడుతుంది. ఉన్నత విద్యావంతుడు అయిన నారా లోకేష్ విద్యాశాఖ మంత్రిగా రావడం మన రాష్ట్రంలో ఉన్న విద్యార్థిని విద్యార్థుల అందరికీ సంతోషకరం.రాబోయే రోజుల్లో విద్యా వ్యవస్థలో సమూలన మార్పులు తీసుకువచ్చి విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాట వేసే కార్యక్రమం కూటమి ప్రభుత్వం తీసుకుంటుంది నా దృష్టికి తీసుకువచ్చిన ప్రధాన సమస్యలు రోడ్డు మరియు ఆట స్థలం ఇవన్నీ రాబోయే రోజుల్లో ఎంఎల్ఏ నిధుల నుండి కేటాయిస్తానని మాట ఇస్తున్నా.అలాగే కాలేజి ప్రిన్సిపాల్ షేక్ హఫీజ్ అహ్మద్, డీఈఓ సత్యనారాయణ రెడ్డి కు అలాగే ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు అభినందనలు. డాక్టర్ పుల్లగూర ప్రభాకరరావు కు ప్రత్యేక అభినందనలు గత కొన్ని సంవత్సరాలుగా అనేక మంది పేద విద్యార్థులకు సహాయం చేస్తూ సమాజంలో ఉండే ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలుస్తున్నందుకు ఈ కార్యక్రమంలో పాల్గొన్న అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు. అనంతరం కళాశాల ప్రాంగణంలో కాలేజీ యాజమాన్యం మరియు విద్యార్థిని విద్యార్థులతో కలసి మొక్కలు నాటడం జరిగినది.

# స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్ని పక్కా కార్యాచరణతో నిర్వహించాలి......

### ఆగస్టు 5 నుంచి 9 వరకు స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమ నిర్వహణ

### స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమ నిర్వహణ పై సంబంధిత బృందాలకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష...



రామగుండం **ఆగస్టు 02 జనం రిపోర్టర్ :** మన జిల్లాలో స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్ని పక్కా కార్యాచరణతో నిర్వహించాలని, ప్రభుత్వం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలను పక్కాగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమం పై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి పాల్గొన్నారు. ఆగస్టు 5 నుంచి 9 వరకు స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం క్రింద గ్రామాలు, పట్టణాలలో చేపట్టాల్సిన కార్యక్రమాల వివరాలు, షెడ్యూల్ ను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ. మన గ్రామాలను, పట్టణాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దడం కోసం ప్రభుత్వం స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్ని ఆగస్టు 5 నుంచి 9 వరకు నిర్వహిస్తుందని అన్నారు. స్వచ్ఛదనం -పచ్చదనం క్రింద గ్రామాలలో పారిశుధ్య , త్రాగు నీటి సరఫరా, త్రాగు నీటి సరఫరా, ఇంకుడు గుంతల నిర్మాణం, మురికి కాల్వలను, నీటి నిల్వ ప్రాంతాలను శుభ్రం చేయడం, గుంతలను పూడ్చడం, సీజనల్ వ్యాధుల నియంత్రణ పై అవగాహన, వీధి కుక్కల దాడుల నివారణ చర్యలు, డ్రై డే, ప్రభుత్వ సంస్థలను శుభ్రం చేయడం వంటి కార్యక్రమాలు పక్కాగా అమలు చేయాలని అన్నారు.జిల్లాలో ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిస్థాయిలో నియంత్రించాలని, కొంతమంది పంచాయతీ కార్యదర్శులు ఇతర సిబ్బంది ప్లాస్టిక్ నియంత్రణలో కృషి చేశారని, స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం ద్వారా పూర్తి స్థాయిలో సింగల్ యూస్ ప్లాస్టిక్ వాడకాన్ని నివారించాలని, దీనిపై విస్తృత ప్రచారం కల్పించాలని, గ్రామాలకు , పట్టణాలకు వచ్చే దారుల వెంబడి ప్లాస్టిక్ చెత్త కనిపించవద్దని కలెక్టర్ పేర్కొన్నారు. గ్రామాలలో ఉన్న మల్టీ పర్పస్ వర్కర్లను వినియోగించి గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. మన గ్రామాలలో ఉన్న సెగ్రిగేషన్ షెడ్ , డంపింగ్ యార్డ్ లను వినియోగంలోకి తీసుకొని రావాలని కలెక్టర్ పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, ఆసుపత్రులు , మార్కెట్ మొదలగు పబ్లిక్ ప్లేసెస్ శుభ్రం చేయాలని , పిచ్చి మొక్కలను తొలగించాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా కూలిపోయే స్థితిలో ఉన్న ప్రభుత్వ భవనాలను స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో భాగంగా తొలగించాలని కలెక్టర్ తెలిపారు.



ప్రజలను పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేస్తూ స్వచ్ఛదనం - పచ్చదనం లో నిర్దేశించిన కార్యక్రమాలను అమలు చేయాలని, అవసరమైన చోట శ్రమదానం నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో నిర్వహించే శ్రమదానం కార్యక్రమానికి కనీసం 50 మంది పాల్గొనేలా చూడాలని కలెక్టర్ తెలిపారు.జిల్లాలోని గ్రామాలలో ఉన్న రోడ్ల గుంతలను పూడ్చి వేయాలని, అవసరమైన రోడ్ల మరమ్మత్తు పనులు పూర్తి చేయాలని, దీని పై ప్రత్యేక అధికారులు శ్రద్ధ వహించాలని కలెక్టర్ తెలిపారు. ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎం లచే జిల్లాలో ఉన్న ప్రతి ఇంటికి వెళ్లి ఫీవర్ సర్వే నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. దోమల నియంత్రణ కోసం పకడ్బందీ చర్యలు తీసుకోవాలని, నీరు నిల్వ ఉండకుండా పాటించాల్సిన జాగ్రత్తలపై విస్తృత ప్రచారం చేయాలని, అదేవిధంగా మురికి కాలువలో, అధికంగా ఉన్న ప్రాంతాలలో దోమలు రాకుండా ఆయిల్ బాల్స్ వేయాలని కలెక్టర్ తెలిపారు. అవెన్యూ ప్లాంటేషన్ లో భాగంగా నాటే మొక్కలు తప్పనిసరిగా ఎత్తైనవి ఉండాలని, చాలా చోట్ల ఎత్తు తక్కువ ఉన్న మొక్కలు గమనించడం జరిగిందని, సంబంధిత అధికారులు వెంటనే ఆ మొక్కలు రిప్లేస్ చేయాలని కలెక్టర్ సూచించారు. పెద్దపల్లి మంథని రోడ్డు పక్కన ఏ రాఘవపూర్ దాటిన తర్వాత మొక్కలను పరిశీలించాలని కలెక్టర్ పేర్కొన్నారు. త్రాగు నీటి సరఫరా నాణ్యత పరీక్షలను రెట్టింపు చేయాలని అన్నారు. జిల్లాలోని రెసిడెన్షియల్ గురుకుల విద్యాసంస్థలు, సంక్షేమ హాస్టల్ లో పారిశుధ్యం మరింత మెరుగ్గా అమలు చేయాలని, వీటిని మండల ప్రత్యేక అధికారులు తనిఖీ చేసి అక్కడి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన మానవ వనరులు ఇతర సామాగ్రిని సమకూర్చుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి ఆశా లత, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కే రవీందర్, మున్సిపల్ కమిషనర్ లు, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, జిల్లా అటవీ అధికారి శివయ్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల జీవనోపాధిని మెరుగుపర్చడానికి అధికారులు కృషి చేయాలి..!!

## వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఐఏఎస్...!!



వికారాబాద్ జిల్లా **ఆగస్టు 02 జనం రిపోర్టర్ :** శుక్రవారం స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో చేపట్టాల్సిన పనులపై కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. .ఆగస్టు 5వ తేదీ నుండి 9వ తేదీ వరకు స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో ప్రజల అవసరాలకు అనుగుణంగా పనులు చేపట్టాలన్నారు. ఐదు రోజుల పాటు రోజు వారిగా చేపట్టాల్సిన పనులపై దృష్టి సారించాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్వయం సహాయక సంఘాలతో సమావేశాలు నిర్వహించి వారిని భాగస్వాములను చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ తెలిపారు. ఇందులో భాగంగా వ్యక్తిగత పరిశుభ్రత, సీజనల్ వ్యాధులు, ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వ సంస్థలు, పాఠశాలలు, అంగన్వాడీలు, వసతి గృహాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, బస్ స్టాప్ లో పారిశుద్ధ పనులను చేపట్టాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు త్రాగు నీరు సరఫరా అందించాలని కలెక్టర్ తెలిపారు. గ్రామాల రహదారులకు స్వాగతం, ధన్యవాదాలు సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. మురుగు కాలువలు, నీరు నిలిచిన ప్రాంతాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేసే విధంగా అధికారులు కృషి చేయాలి అన్నారు. నీరు నిలిచిపోయిన ప్రాంతాల్లో ఆయిల్ బాల్స్ తగిన సంఖ్యలో వేసినట్లయితే దోమల వృద్ధిని నిరోధించవచ్చని కలెక్టర్ తెలిపారు. విష జ్వరాలను గుర్తించి అవసరమైన చికిత్సలను అందించాలని కలెక్టర్ వైద్యాధికారులకు సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకునేందుకు ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. గ్రామాల్లో గృహాల నుండి వేరు చేయబడిన వ్యర్థాలను సేకరించి కంపోస్ట్ ఎరువును ఉత్పత్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. గ్రామాల్లో, మున్సిపాల్టీల పరిదిల్లో మనుషులపై దాడి చేసే వీధి కుక్కలను గుర్తించి స్టెరిలైట్ చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

**స్వచ్ఛదనం పచ్చదనపై వ్యాసరచన, పద్య గేయ పోటీలు**

స్వచ్ఛధనం పచ్చదనంపై 6వ తరగతి నుండి 9వ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు వ్యాస రచన, పద్య గేయాలలో పోటీలు నిర్వహించి మొదటి బహుమతి, రెండవ బహుమతుల కింద నగతు పారితోషికం ఇవ్వడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా గోడలపై పెయింటింగ్ పనులు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు.

**లక్ష్యాలకు అనుగుణంగా మొక్కలు నాటాలి: కలెక్టర్...!!**

లక్ష్యాలకు అనుగుణంగా సంబంధిత అధికారులు మొక్కలు నాటేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు, పాఠశాలలు, ప్రభుత్వ సంస్థల ప్రాంగణాల్లో ప్రణాళిక బద్దంగా వన మహోత్సవాన్ని విజయవంతంగా చేపట్టాలన్నారు. అవెన్యూ ప్లాంటేషన్ నిమిత్తం అనువైన స్థలాలను గుర్తించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఇందులో భాగంగా గ్రామాల్లో, మున్సిపాలిటీల్లో నూతన పార్కులకు శ్రీకారం చుట్టి సుందరీకరణ చేయాలని కలెక్టర్ తెలిపారు. ఇంటి పరిసరాల్లో మొక్కలు నాటేందుకు ప్రతి ఇంటికి 6 మొక్కల చొప్పున మునగ , కరివేపాకు, మామిడి, ఉసిరి, దానిమ్మ తదితర ఇంటి అవసరాల నిమిత్తం ఉపయోగపడే మొక్కలను అందించాలని కలెక్టర్ తెలిపారు. విద్యుత్తు సమస్యలను పరిస్కరించడంతో పాటు ఒరిగిన స్తంబాలు, వ్రేలాడుతున్న వైర్లను సరిచేయాలని విద్యుత్ అదికారులను కలెక్టర్ ఆదేశించారు.సమావేశంలో అదనపు కలెక్టర్ సుదీర్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి , డిఆర్ డిఓ శ్రీనివాస్ , డిపిఓ జయసుధ, డిఎంహెచ్ఓ పల్వన్ కుమార్, డీఇఓ రేణుకాదేవి, పంచాయతీరాజ్ ఇఇ ఉమేష్ , పశు సంవర్ధక శాఖ అధికారి పూర్ణ చంద్ర రావు, మెప్మా పిడి రవికుమార్, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి బొగ్గు లారీ లోడింగ్, అన్లోడింగ్ కార్మికులను కాంట్రాక్టు కార్మికులుగా గుర్తించాలి...

### -గత నాలుగు దశాబ్దాలుగా శ్రమదోపిడికి గురైన కార్మికులు.....

### -లారీలో బొగ్గు వేసి తీసేటప్పుడు దెబ్బలు తగిలితే దవఖానకు చిన్నచిట్టి రాయడంలేదు ...

### -"ఒకే కుటుంబం ఒకే గమ్యం ఒకే లక్ష్యం"ఈ నినాదంలో ఎంత నిర్లక్ష్యమో...

### -రాష్ట్ర కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి....



రామగుండం **ఆగస్టు 02 జనం రిపోర్టర్ :** సింగరేణిలో, బొగ్గు ఉత్పత్తి అయిన నాటి నుండి నేటి వరకు గత నాలుగు దశాబ్దాలుగా ఓపెన్ కాస్టులు, సిహెచ్ పిలవద్ద, బొగ్గు అమ్ముకోవటందుకు ఏర్పాటు చేసిన వేబిడ్జిల వద్ద, భూనిర్వాసితులు కోల్ ట్రాన్స్పోర్టర్ల ద్వారా, పనిచేస్తున్న బొగ్గులారీ లోడింగ్ అన్లోడింగ్ కార్మికులకు కనీస సౌకర్యాలు, కల్పించుటలేదు, లారీకి బొగ్గు ఎక్కువ,తక్కువైనా తీసివేసేటప్పుడు బొగ్గు పెల్లలు కాళ్ళ మీద చేతులు మీదపడి దెబ్బలు తగులుతుంటాయి, సింగరేణి హాస్పటలున్న,మాకు మాత్రం వైద్యం కల్పించుట లేదన్నారు.మైన్ మీద డ్యూటీకి రావాలంటే, పీఎంఈ, ఐఎంఈ, ఫిట్నెస్ గా ఉంటేనే సింగరేణి హాస్పిటల్ లోనే ,మేమే డబ్బులు పెట్టు కుని, చేయించుకోవాలి, మా తరువాత వచ్చిన కాంట్రాక్టు కార్మికులకు మాత్రం వైద్యం ఫ్రీగాఉంది. పీఎంఈ ఐఎంఈ, ఫ్రీ గానే ఉంది కనీస వేతనాలు ఉన్నాయి, బోనస్, పిఎఫ్ సౌకర్యం ఉన్నది, ఈ కార్మికులందరూ సేవా రంగంలో పనిచేస్తున్నారు. మేము మాత్రం మైనింగ్ పరిధిలో బొగ్గుడిస్పా చ్ లో పనిచేస్తున్న మాకు కల్పించకపోవడం బాధాకరమన్నారు. ఈరోజు శాసనసభ సమావేశాల్లో కోల్ బెల్టు, ప్రతిపక్ష ఎమ్మెల్యేలు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటి రామారావు కి, బిజెపి శాసనసభక్ష ఎమ్మెల్యే మహేష్ రెడ్డి కి,చెన్నూరు ఎమ్మెల్యే, గడ్డం వివేక్కి, రామగుండం, ఎమ్మెల్యే మక్కాన్సింగ్ ఠాగూర్ కి, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య కి, మణుగూరు, ఎమ్మెల్యే కి ,భూపాలపల్లి ఎమ్మెల్యే కి, కొత్తగూడెం ఎమ్మెల్యే కి ఆయా డివిజన్ పరిధిలో ఉన్న, డివిజన్ లోడింగ్ కార్మికులు వినతి పత్రాలు అందజేయడం జరిగిందన్నారు. అనంతరం వారు ఎమ్మెల్యేలకు వివరిస్తూ, సింగరేణిలో ఒక టన్ను బొగ్గుకి 15 రకాల,ట్యాక్సీలు వేసిబొగ్గు అమ్ముతున్నారన్నారు. కీలక విభాగమైన కోల్ డిస్పాచ్ లో పనిచేస్తున్న బొగ్గు లారీ లోడింగ్,అన్లోడింగ్ కార్మికులకు కూడా చార్జీ వేసి, లేదా సొసైటీలు, ఎస్సీ, ఎస్టీ సొసైటీలు మాదిరిగాచేసి జీతాలు సింగరేణి యాజమాన్యం చెల్లించే విధంగా చూడాలన్నారు. రోడ్డు రవాణా ద్వారా బొగ్గు లోడింగ్ తగ్గిపోయిందని, రైలు మార్గం ద్వారానే బొగ్గు పవరావ్ జులకు, సిమెంట్ ఫ్యాక్టరీలకు ఇతర రాష్ట్రాలకు పోవడంవల్ల ఉపాధి కూడా ప్రశ్నార్థకంగా అయిందన్నారు.వ్యాగన్లకి తార్బల్ కట్టించి గత నాలుగు దశాబ్దాలుగా పనిచేస్తున్న కార్మికుల కుటుంబాలను, సింగరేణి యాజమాన్యం ఆదుకునే విధంగా, ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకుపోయి సమస్య పరిష్కరించ్చే విధంగా చూడాలని ఎమ్మెల్యేలను కోరారు. ఈకార్యక్రమంలోలి మణుగూరు డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు, రాంబాబు నవీన్, శ్రీరాంపూర్ డివిజన్, బొద్దున రాజేష్, దుర్గా ప్రసాద్, సమ్మయ్య, రామగుండం డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు మధు తిరుపతి , పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చిర్రి బాలరాజును మర్యాదపూర్వకంగా కలిసిన ఆర్.సి.యం చర్చ్ ఫాదర్స్ మరియు సిస్టర్స్



జీలుగుమిల్లి ఆగస్టు 02 జనం రిపోర్టర్ : పోలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మరియు జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్ క్యాంపు కార్యాలయం వద్ద శుక్రవారం ఉదయం దర్భగూడెం ఆర్ సి ఎం చర్చ్ విచారణకర్తలు అంతయ్య, సహాయ గురువులు తంబి, సెయింట్ పీటర్ అండ్ పౌలు ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రిన్సిపాల్ సిస్టర్ ఎల్.అమల కుమారి, ఏసురత్నం, వెంకన్న, సిస్టర్ ప్రేమలత, సిస్టర్ అశ్విత, పూలమాలతో, శాలువాతో, హార్థిక శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఏ సమస్య అయినా తెలియజేస్తే పరిష్కరించే దిశగా పనిచేస్తానని హామీ ఇచ్చారు.

## మా ప్రియ మిత్రుడు వకీల్ సాబ్ గారికి జన్మదిన శుభాకాంక్షలు,




శేరిలింగంపల్లి మండలం ఆగస్టు 02 జనం రిపోర్టర్ : ప్రతి మనిషిని ప్రేమించే వ్యక్తిత్వం మిది, ఏ ఒక్కరూ వీడలేని స్నేహం మిది, స్నేహానికి మీరు ఇచ్చే విలువలు అభినందనీయం, ఎలాంటి స్వార్థం లేని మీ వ్యక్తిత్వనికి మరి ఎంతోమంది స్నేహితులతో ఆనందపరితంగా గడుపుకోవాలని వకీల్ సాబ్ గాపిలుచుకునే మా సంతోష్ అన్నగారికి, మీ భవిష్యత్తు మరింత శోభాయమానంగా, ఉన్నతంగా, మీరు మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించి, సమున్నతంగా, సంపూర్ణ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ళు సంతోషంగా వుండాలని ఆశిస్తూ పుట్టినరోజు శుభాకాంక్షలు, ఇట్లు స్నేహితుడు సోదరుడు రాజా రవి..

## విద్యార్థుల ప్రతిభకు నిరంతరం తోడ్పాటు,

-ప్రోత్సాహకాన్ని అందిస్తున్న శ్రీ సాయి ఆరాధన క్షేత్రం షిరిడి, విజయవాడ వారికి ప్రత్యేక అభినందనలు.

-ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య.



ఎన్టీఆర్ జిల్లా, నందిగామ, ఆగస్టు 02 జనం రిపోర్టర్ :కోనయపాలెం గ్రామం నందు శుక్రవారం నాడు 2023-2024 వ వార్షిక సంవత్సరమునకు గాను పదవ తరగతిలో 400కు పైగా మార్కులు సాధించిన 21 మంది విద్యార్థులకు శ్రీ సాయి ఆరాధన క్షేత్రం షిరిడి, విజయవాడ వారి ఆధ్వర్యంలో స్కాలర్ షిప్ లు ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య చేతులు మీదుగా ప్రతిభావంతులైన విద్యార్థులకు అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా మాట్లాడుతూ, స్కాలర్ షిప్ లు అందుకున్న విద్యార్థిని విద్యార్థులకు శుభాకాంక్షలు, ఆశీస్సులు నేటి యువతే రేపటి భవిత ఏ దేశమేగినా ఎందుకాలిడినా పొగడరా నీ తల్లి భూమి భారతిని మనం ఎంత ఉన్నత స్థానంలో ఉన్న మన పుణ్యభూమిని సొంత ఊరును మరచిపోకూడదు. మన తల్లిదండ్రులు మనపై పెట్టుకున్న ఆశలను సాధించే దిశగా తల్లిదండ్రులకు మంచి పేరును తెచ్చే విధంగా ప్రతి ఒక్క విద్యార్థినీ విద్యార్థులు బాగా చదువుకోవాలి. కలలు కనండి కలలు సహకారం చేసుకోండి అని ప్రపంచ దేశాలు గర్వించదగిన మిస్సైల్ మెన్ డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం చెప్పిన మాటలు ఎప్పుడూ మనకి నిద్రలో ఉన్న వినపడాలి. ఇంతటి మంచి కార్యక్రమానికి నన్ను అతిథిగా ఆహ్వానించిన స్కూల్ యాజమాన్యం వారికి, ట్రస్ట్ వారికి హృదయపూర్వక ధన్యవాదాలు, కార్యక్రమంలో ట్రస్ట్ కోశాధికారి మహంకాళి మోహన్ రావు,మాజీ జెడ్పిటిసి సభ్యులు, స్థానిక ఎంపీటీసీ,సర్పంచ్,ఎన్డీఏ నేతలు, విద్యార్థినీ విద్యార్థులు,తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు సంచలన తీర్పు



చొప్పదండి,ఆగస్టు 02 జనం రిపోర్టర్ : సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇచ్చిన నేపథ్యంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రజా ప్రభుత్వం సంపూర్ణ మద్దతు ప్రకటించిన సందర్భంగా మండల కాంగ్రెస్ శ్రేణులు,అంబేద్కర్ సంఘ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ....మొదటి నుండి కాంగ్రెస్ పార్టీ ఎస్సీ వర్గీకరణతో పాటు వారు ఆర్థికంగా సామాజికంగా ఎదగడానికి అన్నిరకాల చర్యలు చేపట్టిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పద్మకర్ రెడ్డి, ఇప్ప శ్రీనివాసరెడ్డి,కొత్తూరి మహేష్, పురం రాజేశం, ముద్దం తిరుపతి, పెరుమాండ్ల గంగయ్య, పెద్ది రాజేందర్,నిజానాపురం చందు,కనుమల్ల షేకర్, కడారి శంకర్, వడ్లూరి లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## మా గ్రామానికీ వరద సహాయం,టార్పాలిన్లు అందచేయాలి.

ప్రధాన రహదారిపై శాంతియుత నిరసన చేపట్టిన గన్నవరం వరద బాధితులు,గ్రామస్థులు.





ఎటపాక ఆగస్టు 02 జనం రిపోర్టర్ :ఎటపాక మండలం గన్నవరంలోని వరద బాధితులు,గ్రామస్తులు మా గ్రామానికి వరద సహాయం ,టార్పాలిన్లు అందచేయాలని ప్రధాన రహదారిపై శుక్రవారం శాంతియుత నిరసన చేపట్టారు. ఈ సంధర్భంగా సర్పంచ్ గడం భద్రమ్మ ,ఉప సర్పంచ్ కందుకూరి స్వర్ణ (శైలజ)కంటె రాజు ,గ్రామస్థులు మాట్లాడుతూ.. గోదావరి వరదల వల్ల ప్రతి ఏటా మా గన్నవరం గ్రామం ముంపునకు గురవుతుందని దీంతో బిక్కు బిక్కు మంటూ వరద భయంతో పునరావాసం లో ఉండడంతో దారులు లేక పనుల లేకపోవడంతో ఇంటి వద్దనే ఉంటున్నామ్మన్నారు. పొలాలు గోదావరి ముంపునకు గురికావడంతో నాలుగు నెలల వరకు రైతులు పంటలు వెయ్యడానికి వీలులేని నేపథ్యంలో రైతు పైనే ఆధార పడి ఇక్కడ గ్రామస్తులు జీవిస్తున్నారని, ఇప్పుడు రైతు పని లేనప్పుడు రైతు కూలీలు పనులు లేక పస్తులు ఉండాల్సిన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేస్తూ చుట్టు పక్కల మండలాల వారికి వరద ముంపు గురికాని వారికి కూడా వరద సహాయం 3వేల రూపాయలతో పాటు, 25 కేజీల బియ్యం అందించారని, మా మండలంలో మా గ్రామం చుట్టూ నీరు చేరి పంటలు వేయలేని స్థితిలో ఉన్నాం కనుక మాకు వరద సహాయం అందించాలని డిమాండ్ చేశారు. ఇదే విషయం మా గ్రామానికి వచ్చిన జాయింట్ కలెక్టర్ డా.ఎజె అభిషేక్ గౌడ్ గారికి కూడా పలమార్లు తెలిపామని , వరదలలో ఇళ్ళు మునిగి బస్టాండ్ లో వుంటున్న పల్లె కారులకు టార్పాలిన్ లు ఇవ్వాలని, వరద సహాయం బియ్యం, నిత్యావసర వస్తువులు 3000 వేల రూపాయలు గ్రామ పంచాయతీ లోని వారందరికీ ఇచ్చేంతవరకు ,ఎన్ని రోజులైనా ఇక్కడే వుండి మా ఆవేదన, నిరసన తెలుతామన్నారు.

# రామగుండం కమిషనరేట్ లో నేరాలకు పాల్పడిన వారికీ జైలు శిక్ష తప్పదు....

-గత 07 నెలల కాలంలో కన్విక్షన్ శాతం పెరిగింది...

-04 గురు నిందితులకు జీవితకాలం శిక్ష పడింది....

- పోలీస్ కమీషనర్ ఎం,శ్రీనివాస్.....



ఆగస్టు 02 జనం రిపోర్టర్ : రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల పెద్దపల్లి జోన్ గోదావరిఖని 1 టౌన్ మరియు రామగుండము పోలీస్ స్టేషన్ లలో నమోదైన 03 కేసులలో 04 గురు నిందితులని కోర్ట్ ముందు ఆధారల,సాక్షాలతో హాజరుపరచగా గౌరవ కోర్ట్ నిందితులకు జీవితకాల శిక్ష మరియు పదిహేను వందల రూపాయల జరిమానా కూడా విధించడం జరిగింది అని రామగుండము పోలీస్ కమీషనర్ ఎం,శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు.

### గత 07 నెలల కాలంలో జైలు శిక్ష, జరిమానా విదించబడిన కేసుల వివరాలు:

రామగుండం: గోదావరిఖని 1వ. పట్టణ పోలీస్ స్టేషన్ పరిదిలో వరకట్న హత్య కేసు లో ప్రేమించి,కులాంతర వివాహం చేసుకొని అదనపు కట్నం కోసం వేధించి గృహిణి హత్య కు కారణమైన గోదావరిఖని హన్మన్ నగర్ కు చెందిన భర్త బిస్సా రాజు, అత్త బిస్సా దుర్గమ్మ ల కేసు విచారణ గురించి కొత్తకొండ శంకర్, కోర్ట్ డ్యూటీ ఆఫీసర్ కోర్ట్ లో 28 మందిని సాక్షులను ప్రవేశపెట్టగా అదనపు జిల్లా న్యాయ స్థాన అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ టీ.జ్యోతి రెడ్డి ప్రాసిక్యూషన్ తరపున తన వాదనలు వినిపించగ సాక్ష్యాధారాలను పరిశీలించిన న్యాయస్థానం నిందుతులపై నేరం రుజువు కావటం తో ఇరువురుకి జీవిత ఖైదు విధిస్తూ గోదావరిఖని అదనపు జిల్లా న్యాయమూర్తి తీర్పునిచ్చారు. గోదావరిఖని 1వ పట్టణ పోలీస్ స్టేషన్ పరిదిలో నేరస్తుడు గుమ్మడి శ్రీకాంత్ లక్ష్మణ్, హత్య, దొంగతనం నేరం చేసినట్లు రుజువైనందున నేరస్థునికి జీవిత ఖైదు జైలు శిక్ష, రూ 1000./- జరిమానా విధించారు. రామగుండము పోలీస్ స్టేషన్ పరిది రామగుండం ముబారక్ నగర్ చెందిన వృద్ధురాలు సమ్మెట బాలమ్మ అదే కాలనీకి చెందిన నగునూరి నరేష్, సమ్మెట తిరుపతిపై పాత కక్షలను దృష్టిలో పెట్టుకొన్న 2019 మార్చి ఒకటో తేదీన సమ్మెట తిరుపతి తల్లి బాలమ్మను గొడ్డలితో నరికి చంపివేశాడు. తిరుపతి పిర్యాదు. మేరకు అప్పటి ఎస్సై దత్తాత్రి కేసు నమోదు చేసి ఇన్స్పెక్టర్ స్వామి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. కేసు విచారణ గురించి కొత్తకొండ శంకర్, కోర్ట్ డ్యూటీ ఆఫీసర్ కోర్ట్ లో 14 మందిని సాక్షులను ప్రవేశపెట్టగా అదనపు జిల్లా న్యాయ స్థాన అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ టీ.జ్యోతి రెడ్డి ప్రాసిక్యూషన్ తరపున తన వాదనలు వినిపించగ సాక్ష్యాధారాలను పరిశీలించిన న్యాయస్థానం నిందుతుడు నగునూరి నరేశ్ పై నేరం రుజువు కావడంతో జీవిత ఖైదు తోపాటు రూ.500 జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. 02 కేసులలో నలుగురు నిందితులకు 04 నాలుగు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష ,4600 జరిమానా విధించడం జరిగింది. 05 కేసులలో ఐదుగురు నిందితులకు 03 సంవత్సరముల కారాగారా శిక్ష , 11200 రూపాయల జరిమానా కూడా విధించడం జరిగింది. 01 కేసులో ఒక నిందితుడికి రెండు సంవత్సరాల కారాగార శిక్ష విధించడం జరిగింది. కేసులో 01 నిందితుడికి రెండు సంవత్సరాల లోపు కారాగారా శిక్ష , 200 జరిమానా విధించడం జరిగింది. 13 కేసులలో 23 మంది నిందితులకు 01 సంవత్సరం కారాగార శిక్ష ,తొమ్మిది వేల ఒక వంద రూపాయల జరిమానా కూడా విధించడం జరిగింది. 15 కేసులలో 23 మంది నిందితులకు సంవత్సరము లోపు కారాగార శిక్ష 3400 జరిమానా కూడా విధించడం జరిగింది. 09 కేసులలో 19 మంది నిందితులకు 29000 రూపాయల జరిమానా విధించడం జరిగింది. మొత్తం 49 కేసులలో 80 మంది నిందితులకు జైలు శిక్షలు విదిస్తూ 59 వేల జరిమానా విధించడం జరిగింది. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో గత ఆరు నెలలుగా 8208 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు కాగా కోర్టలో మందుబాబు లను హాజరు 1652 కేసులో 1652 మందికి 24,33,500 రూపాయల జరిమానా విధించడం జరిగింది అదేవిధంగా 11 మందికి జైలు శిక్ష విధించడం జరిగింది. ప్రస్తుత సాంకేతికతకు అనుగుణంగా పటిష్టంగా నూతన చట్టాలను ప్రభుత్వం రూపొందించిందని జులై 1వ తేదీ నుండి నూతన చట్టాల అమల్లోకి వచ్చినయి కావున ఎవరు కూడా నేరాలకు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడి శిక్షలకు అర్హులు కాకూడదని సత్ప్రవర్తనతో మెలగాలని సిపి కోరారు.

# 139 బ్లాక్ స్పాట్‌లపై ప్రత్యేకంగా దృష్టిసారించాలి

రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట కార్యాచరణ, సమన్వయంతో కృషిచేయాలి

ఐ-రాడ్ యాప్‌లో ఆసుపత్రులన్నీ నమోదు కావాలి

జిల్లా రహదారి భద్రత కమిటీ (డీఆర్ఎస్సీ) సమావేశంలో కలెక్టర్ డా. జి.సృజన



ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ, ఆగస్టు 02 జనం రిపోర్టర్ : ఎన్‌టీఆర్ జిల్లాలో రోడ్డు ప్రమాదాల సంఖ్యను తగ్గించేందుకు అవసరమైన అన్ని నివారణ చర్యలు చేపట్టాలని ఇందుకు ప్రధానంగా ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలు (బ్లాక్ స్పాట్)లపై సమన్వయ శాఖల అధికారులు దృష్టిసారించాలని జిల్లా కలెక్టర్ డా. జి.సృజన ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ సృజన అధ్యక్షతన జిల్లా రహదారి భద్రత కమిటీ (డీఆర్ఎస్సీ) సమావేశం జరిగింది. పోలీస్ కమిషనర్ ఎస్‌వీ రాజశేఖర బాబు, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్‌ఎం ధ్యానచంద్ర, డీసీపీ (లా అండ్ ఆర్డర్) గౌతమి శాలి, డీసీపీ (ట్రాఫిక్) కె.చక్రవర్తి, డిప్యూటీ రవాణా కమిషనర్ ఎం.పురేంద్ర తదితరులు హాజరైన ఈ సమావేశంలో జిల్లాలో రోడ్డు ప్రమాదాలు, బ్లాక్ స్పాట్‌లు, రహదారి భద్రత ఉల్లంఘనలపై చర్యలు, హిట్ అండ్ రన్ మోటార్ యాక్సిడెంట్ స్కీమ్-2022, ఐ-రాడ్ అమలు, వీఎంసీ సురక్షిత రవాణా ప్రణాళిక, రహదారి ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యలు తదితరాలపై చర్చించారు. గత సమావేశంలో తీర్మానించిన అంశాలకు సంబంధించి తీసుకున్న చర్యలను సమీక్షించారు. ట్రాఫిక్ వ్యవస్థను సమర్థవంతంగా నిర్వహించేందుకు వీలుకల్పించే అస్త్రం (యాక్సనబుల్ ఇంటెలిజెన్స్ ఫర్ సస్టైనబుల్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్) యాప్‌పైనా కమిటీలో చర్చించారు. ఇప్పటికే ఈ వ్యవస్థ బెంగళూరులో అమల్లో ఉంది. అదే విధంగా జిల్లాలో రహదారి ప్రమాదాల వివరాలను డిప్యూటీ రవాణా కమిషనర్ ఎం.పురేంద్ర పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. 2023లో 1,522 రోడ్డు ప్రమాదాలు జరగ్గా, 373 మరణాలు నమోదయ్యాయన్నారు. అదే విధంగా 2024 (జనవరి-జూన్)లో 694 రోడ్డు ప్రమాదాలు జరగ్గా, 209 మరణాలు నమోదయ్యాయని.. ఈ మరణాల్లో జాతీయ రహదారులపై ప్రమాదాల వల్ల 104, రాష్ట్ర హైవేలపై ప్రమాదాల వల్ల 41, ఇతర రహదారులపై ప్రమాదాల వల్ల 64 సంభవించాయని వివరించారు. సమావేశంలో కలెక్టర్ డా. జి.సృజన మాట్లాడుతూ రవాణా, పోలీస్, ట్రాఫిక్, ఆర్ అండ్ బీ, జాతీయ రహదారులు తదితర శాఖల అధికారులతో పాటు డీఆర్‌సీసీలో భాగంగా ఉన్న శాఖల అధికారులు నిబద్ధతతో, సమన్వయంతో పనిచేసి రహదారి ప్రమాదాలకు అడ్డుకట్ట వేయాలని సూచించారు. ఎన్‌హెచ్-16, ఎన్‌హెచ్-30, ఎన్‌హెచ్-65, ఎస్‌హెచ్-192, ఎస్‌హెచ్-236, ఎస్‌హెచ్-32, ఇతర రహదారుల్లో మొత్తం 139 బ్లాక్ స్పాట్‌లు గుర్తించడం జరిగిందని.. ఈ ప్రాంతాల్లో సంయుక్త తనిఖీలు నిర్వహించి ముమ్మందు ప్రమాదాలు జరక్కుండా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. అవసరం మేరకు స్పీడ్ బ్రేకర్లు, సైన్ బోర్డులు, హెచ్చరిక బోర్డులు, స్పీడ్ లిమిట్ బోర్డులు వంటి ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. ఐ-రాడ్ యాప్‌లో అన్ని ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులు రిజిస్టర్ అయ్యేలా చూడాలని ఆదేశించారు. రహదారి ప్రమాదాలపై విద్యా సంస్థల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ప్రమాదాలు జరిగే సమయంలో 108 వాహనాల స్పందన సయయాన్ని మరింత మెరుగుపరిచేందుకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. డీఆర్ఎస్సీ సమావేశంలో ప్రతి నిర్ణయాన్నీ పటిష్టంగా అమలుచేయాలని కలెక్టర్ సృజన సూచించారు.సరైన డేటా విశ్లేషణతో ప్రణాళికల రూపకల్పన: సీపీ ఎస్‌వీ రాజశేఖర బాబు. జిల్లాలో ముఖ్యంగా విజయవాడలో ట్రాఫిక్ వ్యవస్థను సమర్థవంతంగా నిర్వహించేందుకు రియల్‌టైమ్ డేటా విశ్లేషణతో ప్రణాళిక రూపకల్పనకు చర్యలు తీసుకోనున్నట్లు సీపీ ఎస్‌వీ రాజశేఖరబాబు తెలిపారు. రహదారి ప్రమాదాలు, మరణాలను గణనీయంగా తగ్గించేందుకు సమష్టి కృషి అవసరమన్నారు. ఇబ్రహీంపట్నం పీఎస్ పరిధిలో 23 బ్లాక్‌స్పాట్‌లను గుర్తించడం జరిగిందని.. ఈ ప్రాంతంపై ప్రత్యేకంగా దృష్టిసారిస్తున్నట్లు తెలిపారు. 108 వాహనాలు ఇప్పటికే జీపీఎస్‌తో అనుసంధానమై ఉన్నాయని.. మిగిలిన అంబులెన్సులను కూడా జీపీఎస్‌తో అనుసంధానం చేయాల్సిన అవసరముందన్నారు. మనం తీసుకునే చర్యలు విలువైన ప్రాణాలను కాపాడతాయని అందులో ఎంతో సంతృప్తి ఉంటుందని ఈ దిశగా సరైన కార్యాచరణతో రహదారి ప్రమాదాలు, మరణాలను నివారిద్దామని సీపీ రాజశేఖర బాబు పేర్కొన్నారు. సమావేశంలో వీఎంసీ అడిషనల్ కమిషనర్ కేవీ సత్యవతి, డీపీవో ఎన్‌వీ శివప్రసాద్ యాదవ్, డీసీహెచ్‌ఎస్ డా. బీసీకే నాయక్, ఆర్ అండ్ బీ ఎస్ఈ వీకే విజయశ్రీ, పాఠశాల విద్యాశాఖ ఏడీ కేవీఎన్ కుమార్, ఎన్‌హెచ్‌ఏఐ మేనేజర్ కె.లతబీ వలంటరీ హెల్త్, ఎడ్యుకేషన్ అండ్ ఎకనమిక్ డెవలప్‌మెంట్ యూనిట్ రహదారి భద్రత ఎన్‌జీవో ఫౌండర్-డైరెక్టర్ ఎం.వాసుతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. (డీఐపీఆర్‌వో, ఐ అండ్ పీఆర్, ఎన్‌టీఆర్ జిల్లా వారి ద్వారా జారీ)

# తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం

పుట్టిన బిడ్డకు చనుబాలుకు మించిన ఔషదం మరోకటి లేదు..

తల్లిదండ్రులు నమ్మకం కలిగేలా అంగన్‌వాడీలను తీర్చిదిద్ధుతాం..

ప్రైవేట్ ప్లేస్కూల్స్‌కి ధీటుగా అంగన్‌వాడీలలో మౌలిక వసతులు

**జిల్లా కలెక్టర్ డా. జి. సృజన.**



ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ,ఆగస్టు 02 జనం రిపోర్టర్ : పుట్టిన నాటి నుండి తల్లి పాలుఇవ్వడం బిడ్డ ఆరోగ్యానికి ఎంతో శ్రేయస్కరం అని చనుబాలుకు అవసరమైన ఔషదం మరోకటి లేదని తల్లిపాలుపై అవగాహన కల్పించేందుకు వారోత్సవాలు నిర్వహిస్తున్నామని ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా అంగన్‌వాడీ కేంద్రాలలో ప్రైవేట్ ప్లేస్కూల్స్‌కి ధీటుగా మౌలిక వసతులు కల్పించి ప్రతి తల్లిదండ్రి తమ పిల్లలను అంగన్‌వాడీలో చేర్చేలా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ డా. జి. సృజన అన్నారు.జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న తల్లిపాల వారోత్సవాలలో భాగంగా శుక్రవారం జిల్లా కలెక్టర్ డా. జి. సృజన గుణదల క్రీస్తురాజుపురం లోని అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించి చిన్నారులతో ముచ్చటించిన అనంతరం గర్భిణీ స్త్రీలకు సీమంతాలు నిర్వహించి పోష్టికాహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పుట్టిన నాటి నుండే బిడ్డకు తల్లి చనుబాలును తప్పక అందించాలన్నారు. తల్లి పాలు బిడ్డకు అమృతంతో సమానమని రోగనిరోధక శక్తి అధికంగా ఉండే తల్లి పాలు బిడ్డ ఆరోగ్యానికి ఎంతో శ్రేయస్కరమన్నారు. తల్లిపాలపై అవగాహన కల్పించేందుకు వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. నేటి సమాజంలో మహిళలు సౌందర్యం తగ్గుతుందనే అపోహతో పాటు బిడ్డలకు చనుబాలు ఇవ్వకుండా పోతపాలను పడుతున్నారన్నారు. పోతపాలు బిడ్డ ఆరోగ్యానికి శ్రేయస్కరం కాదన్నారు. తల్లిపాలలో ఉండే పోషకాలు తల్లి బిడ్డ ఎదుగుదలపై ప్రభావం చూపుతుందన్నారు. తల్లిపాలు మాత్రమే నవజాత శిశువులకు అయోడిన్ పొందేందుకు ఏకైక మార్గమన్నారు. పుట్టిన బిడ్డకు మొదటి వెయ్యి రోజులు కీలకమని శిశువుల మెదడు మరియు శారీరక అవయవాల అభివృద్ధికి అయోడిన్ ప్రధాన పాత్ర పోషిస్తుందన్నారు. శిశు మరణాలు, మెంటల్ రిటార్డేషన్, కుంగిపోయిన ఎదుగుదల ఎండిమిక్ గాయిటర్ హైపోథ్కెరాయిడిజం మొదల్కెన వాటి ప్రమాదం నుండి తల్లిపాల ద్వారా మాత్రమే రక్షణ కల్పిస్తుందన్నారు. జిల్లాలో 1475 అంగన్‌వాడీల ద్వారా 10,251 మంది గర్భిణీలకు, 7,125 బాలింతలతో పాటు 7 నెలల నుండి 3 సంవత్సరాల వయస్సు గల 50,633 మంది చిన్నారులకు, 3 నుంచి 6 సంవత్సరాల వయస్సు కలిగిన 48,009 చిన్నారులకు సంపూర్ణ పోష్టికాహారంతో పాటు ఆటపాటలు విద్యాబుద్దులు నేర్పిస్తున్నట్లు ఆమె తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మహిళా శిశు సంక్షేమం అంగన్‌వాడీల నిర్వహణ పై ప్రత్యేక శ్రద్ద పెట్టారన్నారు. ఆయన ఆలోచనలకు అనుగుణంగా ప్రైవేట్ నర్సరీ స్కూల్స్‌కి ధీటుగా అంగన్‌వాడీ కేంద్రాలలో అన్ని మౌలిక వసతులను కల్పించడంతో పాటు మరింత ఆరోగ్యవంతమైన పోష్టికాహారాన్ని అందించాలన్న ఆలోచన చేస్తున్నామని జిల్లా కలెక్టర్ జి. సృజన తెలిపారు. జిల్లా మహిళ శిశు సంక్షేమ అధికారిణి జి. ఉమాదేవి మాట్లాడుతూ తల్లిపాలు విశిష్టతను చాటిచెప్పేందుకు వైద్యుల ద్వారా గర్భిణీలకు, బాలింతలకు అవగాహన కల్పించడం జిల్లా వ్యాప్తంగా నిర్వహించే వారోత్సవాలలో భాగంగా అంగన్‌వాడీ కేంద్రాలలో ర్యాలీలు, గృహ సందర్శనలు, గర్భిణీలకు సాముహిక సీమంతాలు, పోష్టికాహార పంపిణీ, ఆరోగ్య పరీక్షలు, ఆరోగ్య జాగ్రత్తల పై అవగాహన కల్పిస్తున్నట్లు ఆమె తెలిపారు.కార్యక్రమంలో మహిళ శిశు సంక్షేమ సిడిపివో జి. మంగమ్మ, సూపర్‌వైజర్ రెహన, పిన్నమనేని సిద్దార్థ వైద్యాశాల మెడికల్ ఆఫీసర్ డా. పద్మజ చౌదరి, జూనియర్ మెడికల్ ఆఫీసర్ డా. మాదురి, డా. శశి, డా. దీప్తి, డా. శ్రీతేజ, సోషల్ వర్క్ నిస్సార్‌బేగం, అంగన్‌వాడీ కార్యకర్తలు, పాల్గొన్నారు.



## అక్రిడేషన్ తో సంబంధం లేకుండా అర్హులైన ప్రతి వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు లేదా ఇండ్లు కేటాయించాలి....

-జర్నలిస్టు పై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలి...

-డీజేఎఫ్ జాతీయ అధ్యక్షులు మానసపాని కృష్ణ రెడ్డి, జిల్లా అధ్యక్షులు కల్లేపల్లి కుమార్...

-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కి వినతి పత్రం అందజేత....



రామగుండం ఆగస్టు 02 జనం రిపోర్టర్ :ప్రైవేట్ విద్యాసంస్థలలో జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ కల్పించాలని,జిల్లాలోని అర్హులైన జర్నలిస్టులందరికీ ఇల్లు లేదా ఇళ్ల స్థలాలు అందించాలని డెమోక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్(డీజెఎఫ్ ) జాతీయ అధ్యక్షులు మానసపాని కృష్ణ రెడ్డి,జాతీయ కార్యదర్శి సబ్బితం లక్ష్మణ్,రాష్ట్ర అధ్యక్షులు మోటపలుకుల వెంకట్,జిల్లా అధ్యక్షులు కల్లేపల్లి కుమార్ ఉపాధ్యక్షులు కన్నూరి రాజు, మహర్షి మల్లయ్య లు అన్నారు. శుక్రవారం డెమోక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్(డిజెఎఫ్ )జిల్లా శాఖ ఆధ్వర్యంలో పెద్దపల్లి బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ నివాళులు అర్పించి, పూలమాల వేసి పాదయాత్రగా వెళ్లి పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కి వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా డీజేఎఫ్ జాతీయ అధ్యక్షులు మానసపాని కృష్ణ రెడ్డి, జాతీయ కార్యదర్శ సబ్బితం లక్ష్మణ్,జిల్లా అధ్యక్షులు కల్లేపల్లి కుమార్,జిల్లా ఉపాధ్యక్షులు కన్నూరి రాజు మాట్లాడుతూ.జిల్లా వ్యాప్తంగా ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేస్తున్న జర్నలిస్టులు ఆర్థికంగా అనేక ఒడిదొడుకులను ఎదుర్కొంటున్నారని అన్నారు.వచ్చిరాని జీతాలతో జీవితాన్ని నెట్టుకొచ్చే పరిస్థితుల్లో పిల్లల ఫీజులు,పుస్తకాలు, బట్టలు,ఆరోగ్య, సొంత ఇల్లు లేక అద్దె ఇళ్లలో ఉంటూ కిరాయిలు కట్టలేక సమస్యలు మరింత భారం అవుతున్నాయని అన్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టులను ఆదుకోవాలన్నారు. ప్రైవేటు విద్యాసంస్థలలో ఫీజు రాయితీ అందించాలని, జర్నలిస్టుల మీద అక్రమ కేసులు ఎత్తివేయాలని,అర్హులైన జర్నలిస్టులందరికీ ఇల్లు లేదా ఇండ్ల స్థలాలు కేటాయించాలని అన్నారు. జర్నలిస్టులందరికీ హెల్త్ కార్డులు అందించి అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లో పనిచేసే విధంగా కృషి చేయాలని కలెక్టర్ ను కోరారు.ఈ కార్యక్రమం లో ఉపాధ్యక్షురాలు వోడ్నాల లత, ప్రధానకార్యదర్శి బోయిని ప్రసాద్, కోశాధికారి పెయ్యాల రమేష్, జాయింట్ సెక్రటరీ వోడ్నాల తిరుపతి, మొట్టం రవి, అవినాష్, పెద్దపల్లి జిల్లా డిజెఎఫ్ కమిటీ సభ్యులు మాతంగి శివదుర్గ, రవి, శ్రీనివాస్, అశోక్, పోతుల జాన్ తది తరులు పాల్గొన్నారు.



## నిడుబ్రోలు శ్రీ పోలాక్షమ్మ దేవాలయంలో లలితా పారాయణం.





పొన్నూరు ఆగస్టు 02 జనం రిపోర్టర్ : ఆషాఢ శుక్రవారం సందర్భంగా నిడుబ్రోలు శ్రీ పోలాక్షమ్మ శాకాంబరి అమ్మవారి దేవస్థానంలో నిడుబ్రోలు గ్రామస్తులు 40 రోజుల లలిత పారాయణం తోపాటు శుక్రవారం కోటి లలిత పారాయణం జరిగింది గత 3 నెలల నుండి జరిగిన లలితా పారాయణం శుక్రవారం తో ముగిశాయి. ఈ సందర్భంగా శ్రీ పోలాక్షమ్మ కు శాకాంబరి అలంకరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నిడుబ్రోలు గ్రామస్తులు మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వరద సహాయం పంపిణీ



వి.ఆర్.పురం ఆగస్టు 02 జనం రిపోర్టర్ : వరద ప్రత్యేక అధికారి, సబ్ కలెక్టర్ ఆదేశాలను అనుసరించి, శుక్రవారం మండలం లోని వడ్డిగూడెం (1939) రాజుపేట( 965) శ్రీరామగిరి (519) జీడిగుప్ప (652) తుమ్మిలేరు (413) రేఖపల్లి (1117) రామవరం(956) పంచాయతీలు పరిధిలోకి గ్రామాలకు రేషన్ రేషన్ కార్డ్ ఉన్నవారికి , కార్డులు లేని వారికి సైతం శబరి- గోదావరి వరద సహాయం పంపిణీ చేసినట్లు తాసిల్దార్ సయ్యద్ మౌలానా పాజిల్ తెలిపారు. 6561 వరద బాధిత కుటుంబాల వారికి ప్రభుత్వ ప్రత్యేక ఆర్థిక సహాయం సొమ్ము ఒక్కో కుటుంబానికి రూ.3000/- చొప్పున 1,95,50,000/- అధికారులు, ప్రజా ప్రతినిధుల, వరద కమిటీల సమక్షంలో పంపిణీ చేయుట జరిగినదాని పేర్కొన్నారు. ఉచిత వరద బియ్యం ఒక్కో కుటుంబానికి 25 . చొప్పున పైన తెలిపిన కుటుంబాల వారికి రైస్ పంపిణీ జరుగుచున్నది. పామాయిల్ కందిపప్పు కూరగాయలు రావలసి ఉన్నది.

## రుక్మాపూర్ లో “తల్లి పాల వారోత్సవాలు”

### కార్యక్రమం లో పాల్గొన్న తాజా మాజీ ఎంపీపి చిలుక రవీందర్



చొప్పదండి, ఆగస్టు 02 జనం రిపోర్టర్ : చొప్పదండి మండలంలోని రుక్మాపూర్ గ్రామంలోగల అంగన్వాడీ కేంద్రంలో ఐసిడియస్ వారి ఆద్వర్యంలో “తల్లి పాల వారోత్సవాలు” కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో పాల్గొన్న తాజా మాజీ ఎంపిపి చిలుక రవీందర్.ఈ కార్యక్రమంలో తల్లిపాల ప్రాముఖ్యత గురించి మాట్లాడుతూ.. ..ప్రతి సంవత్సరం ఈ ఆగస్టు మాసంలో 1వ రెది నుండి 7వ వరకు ప్రతీ అంగన్వాడీ కేంద్రంలో నిర్వహిస్తూ ఉంటారు. పుట్టిన అరగంట లోపు శిశువు తల్లి నుండి వచ్చే మొట్ట మొదటి పాలను ముర్రు పాలు అంటారు. ఈ ముర్రు పాలను విధిగా శిశువుకు పట్టించాలి. చిన్నాపిల్లలు ముర్రుపాలు త్రాగడంవలన రోగనిరోదక శక్తి పెరుగుతుంది. తల్లి క్రమం తప్పకుండా తన బిడ్డకు పాలు ఇవ్వాలి.ఆరు నెలల తరువాత అనుబంధ ఆహారాన్ని మొదలుపెట్టాలి.రెండు సంవత్సరాల వరకు శిశువుకు తల్లి పాలు ఇవ్వకపోతే శిశువుకు బలహీనత ఏర్పడి వయసుకు తగ్గ బరువు ఏత్తులలో తేడా వచ్చి జబ్బునపడే ప్రమాదం పొంచివుంటుంది . తల్లి పాలు ఇవ్వకపోయిన యెడల తల్లి కూడా అనారోగ్య పాలౌతుంది, తల్లి పాల యొక్క విశిష్టతను తెలిపారు , వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత సహజ ప్రసవాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పల్లె దవాఖాన డాక్టర్ షేక్ మస్రత బేగం,ఎ ఎన్ ఎం రాజేశ్వరి , అంగన్వాడీ టీచర్ స్వరూప, ఆయా గౌరమ్మ, ఆశవర్కర్ అంజలి , గర్భవతులు , బాలింతలు, చిన్నపిల్లలు ,తల్లులు మొదలగు వారు పాల్గొన్నారు.

## నిరసన ప్రదర్శనలను జయప్రదం చేయండి.

### దిసీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పిలుపు




నిజామాబాద్ ఆగస్టు 02 జనం రిపోర్టర్ : కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను ప్రభుత్వం తక్షణమే అమలు చెయ్యాలని డిమాండ్ చేస్తూ జరిగే ఆందోళనలు జయప్రదం చేయాలని పార్టీ నగర కమిటీ ఆధ్వర్యంలో ఎన్.ఆర్ భవన్, కోటగల్లీలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ నగర కార్యదర్శి ఎం.సుధాకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను ప్రభుత్వం తక్షణమే అమలు చెయ్యాలని డిమాండ్ చేస్తూ తహసిల్దార్ కార్యాలయాల ముందు ధర్నా నిరసన ప్రదర్శనలు చేయాలని సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చిందన్నారు. అర్హులైన వారందరికీ తెల్లరేషన్ కార్డులు ఇవ్వాలన్నారు. ఇళ్ల స్థలాలు లేని వారికి స్థలాలిచ్చి, ఇల్లు కట్టుకోవడానికి 10 లక్షల రూపాయలివ్వాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరుగ్యారెంటీలను సమగ్రంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ల సాధన కోసం రేపటినుండి తహసిల్దార్ కార్యాలయాల ముందు నిరసన ప్రదర్శనలు చేస్తామన్నారు. ఈ ఆందోళన కార్యక్రమాలను జయప్రదం చేయాలని నగర ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీఓడబ్ల్యు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వి.గోదావరి, కే.సంధ్యారాణి పి.డి.ఎస్.యు జిల్లా ప్రధానకార్యదర్శి కే.గణేష్, ఐ.ఎఫ్.టి.యు జిల్లా నాయకులు బి.లింగం, టీ.విఠల్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ పై సుప్రీం కోర్టు తీర్పు ఒక చారిత్రాత్మక విజయం

### 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం ఫలించిన వేల

### అంబరాన్నంటిన దళిత నాయకుల సంబరాలు



చొప్పదండి, ఆగస్టు 02 జనం రిపోర్టర్ : సుప్రీంకోర్టులో ఏడుగురు జడ్జిలతో కూడిన ధర్మాసనం ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సమర్థిస్తూ రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారాన్నిస్తూ తీర్పు ఇవ్వడంతో చొప్పదండి పట్టణంలో డా.బి. ఆర్ .అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కొత్తూరి సదానందం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి అనంతరం పూలమాలలు వేసి,టపాకాయలు పేల్చి స్వీట్ల,పంపిణీ చేశారు.ఈ సందర్భంగా దళిత నాయకులు మాట్లాడుతూ.... మందకృష్ణ మాదిగ నాయకత్వంలో 30 సంవత్సరాల న్యాయమైన ఎస్సీ వర్గీకరణ పోరాటాన్ని విషధికిరించి వర్గీకరణ పోరాటం న్యాయమైనదని సుప్రీంకోర్టు ఏడుగురి సభ్యుల ధర్మాసనం తీర్పునివ్వడంతో రాష్ట్రంలో మాదిగలు ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో భాగంగా మందకృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని గుర్తించి గౌరవించి ఎమ్మార్పీఎస్ ఉద్యమ ఫలితాన్ని అందించిన సుప్రీంకోర్టుకు ధన్యవాదాలు తెలియజేశారు అదేవిధంగా ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని 30 సంవత్సరాలుగా గ్రామ గ్రామాన మాదిగ ఉప కులాలు ప్రజలను ఏకం చేసి ఢిల్లీ నడిబొడ్డున దండోరా మోగించి అలుపెరుగని పోరాటం చేసి సుప్రీంకోర్టు ద్వారా న్యాయఫలితాన్ని అందించిన మందకృష్ణ మాదిగ కి కృతజ్ఞతలు తెలియజేశారు.ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో భాగంగా వీర మరణం పొందిన మాదిగ అమరవీరులకు జోహార్లు అర్పిస్తూ ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని గౌరవించి ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో భాగంగా ప్రతి రాజకీయ పార్టీ నాయకులు అంబేద్కర్ సంఘం అలాగే వివిధ ప్రజాసంఘాల నాయకులకు మద్దతుగా పాల్గొని అండగా నిలిచిన రాజకీయ పార్టీ నాయకులందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ ముఖ్యంగా ఎమ్మార్పీఎస్ నాయకులు ఇంట్లో ఒక్కొక్కసారి తినడానికి తిండి లేకున్నా భార్యా పిల్లల్ని విడిచిపెట్టి మందకృష్ణ మాదిగ ఎప్పుడు పిలుపునిచ్చిన అందుకొని ప్రభుత్వాలకు వణుకు పుట్టించిన ఎమ్మార్పీఎస్ నాయకులకు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ కొత్తూరి మహేష్, నరేష్,ఎమ్మార్పీఎస్ నాయకురాలు రాజేశ్వరి,అంబేద్కర్ సంఘం పట్టణ అధ్యక్షులు పెద్దెల్లి శ్రీనివాస్, జనరల్ సెక్రెటరీ అరవింద్, పెద్దెల్లి ప్రభాకర్, పెద్దెల్లి సురేశ్ తోడేటి రత్నం,దేవిడ్,ఎనగందుల రాజయ్య, పెద్దెల్లి అనిల్, మాచర్ల శ్రీనివాస్, కొత్తూరి శ్రీనివాస్, లింగంపల్లి శ్రీనివాస్, కనకం శ్రీనివాస్, కొత్తూరి శ్రీనివాస్, భూమయ్య, ఏలీయా, సుమన్, కుమార్, యుగంధర్, అంజయ్య, జానీ, సురేష్, బాబు, వెంకటస్వామి, రత్నయ్య, రాకేష్, వివేక్, సాలోమన్,ఉపేందర్, రిషి తదితరులు పాల్గొన్నారు

## ప్రాథమిక పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు టై,బెల్టులు అందజేత



చొప్పదండి, ఆగస్టు 02 జనం రిపోర్టర్ : చొప్పదండి పట్టణంలో గల ప్రాథమిక బాలికల పాఠశాల లోని విద్యార్థిని విద్యార్థులకు డొనేషన్ ద్వారా టైప్ మరియు బెల్ట్ లు పిల్లలకు అందించారు కరీంనగర్ లో నివసిస్తున్న రిటైర్డ్ టీచర్ పులి శోభారాణి విద్యార్థిని విద్యార్థులకు 100 టై బెల్టుల అయ్యే ఖర్చును భరించి సహృదయంతో అందించారు ఈ కార్యక్రమంలో జాతీయ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామస్వామి ముఖ్యఅతిథిగా ఎంఈఓ వేణు కుమార్ జెడ్ పి హెచ్ ఎస్ బాలుర ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజు రెడ్డి జెడ్ పి హెచ్ ఎస్ బాలికల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ డిఎల్ఎఫ్ పాఠశాల చైర్మన్ పద్మ హరి లీల సరిత శ్రీనివాసులు పాల్గొన్నారు దాత అయిన రికార్డు టీచర్ శోభారాణికి పాఠశాల తరపున ధన్యవాదాలు తెలిపారు.

## జాతీయ మాలమహానాడు ఆధ్వర్యంలో ఛలో... డిల్లీ!

### రామడుగు మండలం అంబేద్కర్ విగ్రహం వద్ద ఛలో... డిల్లీ కరపత్ర ఆవిష్కరణ



చొప్పదండి,ఆగస్టు 02 జనం రిపోర్టర్ : రామడుగు మండలం అంబేద్కర్ విగ్రహం వద్ద ఛలో... డిల్లీ కరపత్ర ఆవిష్కరణ చేసిన మాల మహనాడు నాయకులు ఆగస్టు 7,8,9 వ తేదీల్లో జాతీయ మాలమహానాడు ఆద్వర్యంలో హలో మాల ఛలో డిల్లీలి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పలు సామాజిక సమస్యల పరిష్కారం కోసం ఢిల్లీ పార్లమెంట్ స్ట్రీట్ లో సామాజిక చైతన్య దీక్షలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ దీక్షలకు జాతీయ అధ్యక్షులు అద్దంకి దయాకర్ రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్. గారితో పాటు, జాతీయ సామాజిక ఉద్యమ నేతలు హాజరు కానున్నాట్లు తెలిపారు. కావున ఈ దీక్షలలో పాల్గొనేందుకు మండలం నుండి మాలలు. దళిత గిరిజన బహుజన సంఘాలు మేధావులు భారీ సంఖ్యలో తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలోమాలమహానాడుమండలం అధ్యక్షులు పల్లాటి చంద్రయ్య గ్రామ శాఖ అధ్యక్షుడు కర్ణ శీను ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాల మహానాడు సోషల్ మీడియా కోఆర్డినేటర్ జవ్వాజి అజయ్ సంబోజి.ప్రసాద్ జవ్వాజి సత్తయ్య బొల్లమల్ల రవి ఈసారి లచ్చిరాజం మాదం అనిల్ జవ్వాజి శేఖర్ పరపటిసాగర్ సిరికొండమధు అక్షయ్ తదితరులు పాల్గొన్నారు.

## వర్గీకరణ తీర్పుతో ఎమ్మార్పీఎస్ సంబరాలు



ఏలేశ్వర, ఆగస్టు 02 జనం రిపోర్టర్ : ఎస్సీ వర్గీకరణ కు అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు రావడంతో ఎంఆర్పిఎస్ కార్యకర్తలు ప్రత్తిపాడు అంబేద్కర్ విగ్రహం వద్ద, ఏలేశ్వరం బాలాజీ చౌక్ సెంటర్లో కేకు కట్ చేసి మిఠాయిలు పంచి సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి కాకాడ నూకరాజు,జిల్లా అధ్యక్షుడు అనంతారపు రాజు మాట్లాడుతూ ముందుగా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ కు, భారత ప్రధాని నరేంద్ర మోడీకి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు కృతజ్ఞతలు తెలియజేశారు. 30 సంవత్సరాల పోరాటానికి ఫలితం లభించింది అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ జిల్లా కార్యదర్శి దూలపల్లి రమణ,జిల్లా ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షుడు దేవరపు మధు,అధికార ప్రతినిధి వేమగిరి నాని బాబు,అరసాడ హరిబాబు,దేవరపు సురేష్,పలివెల సతీష్,కాతేటి మంగరాజు,జెడ్డా సత్తిబాబు, గడ్డం శ్రీను పాల్గొన్నారు.

## దానం నోరు అదుపులో పెట్టుకో.....లేకుంటే నీతోనే మరో ఉద్యమం మొదలవుతాది : రవీందర్ యాదవ్

### అసెంబ్లీ సాక్షిగా పచ్చి బూతులు మాట్లాడిన ఎమ్మెల్యే పైన స్పీకర్ గారు వెంటనే చర్యలు తీసుకోవాలి .



రంగారెడ్డి జిల్లా శరీరంపల్లి మండలం, ఆగస్టు 02 జనం రిపోర్టర్ : తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ గుండా గిరి మాటలుసభ్య సమాజం తలదిం చుకునేలా ఉన్నాయని బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు ఉద్యమ నేత రవీందర్ యాదవ్ అన్నారు దానం నాగేందర్ అసెంబ్లీ లో మాట్లాడుతూ బి ఆర్ ఎస్ శాసనసభ్యులను బయట తిరగనియ్యనంటూ సభ్య సమాజం సిగ్గుపడేలా మాట్లాడడం గమనార్హం..( నీ అమ్మ, తోలు తీస్తా, బయట తిరగనియ్య అంటూ బెదిరింపు) లకు పాల్పడు తున్నారని వాళ్ళ బెదిరింపులకు బయపడేవాళ్ళు ఎవరు లేరని తెలంగాణ ఉద్యమం లో లాఠీలకు, తూటాలకు బెదరని వాళ్ళం ఇప్పుడు ఉగాదింపుడు మాటలు మాట్లాడితే ఇక్కడ భయపడేది ఎవరూ లేరని తెలంగాణ రాష్ట్ర ఉద్యమ నాయకులు రవీందర్ యాదవ్ హెచ్చరించారు. ఇలాంటి దృశ్చర్య మాటలు మాట్లాడితే మరో తెలంగాణ ఉద్యమ కెరటం తెరలేపినట్లు అవుతుంది అని తీరు మార్చుకోకపోతే తగిన మూల్యం చెల్లించుకోవలసి వస్తుందని దానం నోరు అదుపులో పెట్టుకోవాలని రవీందర్ యాదవ్ హెచ్చరించారు.

## జిల్లా మాదిగ జర్నలిస్ట్ ఫోరం ఇన్చార్జిగా సుధీర్ మాదిగ



ఏలేశ్వరం, ఆగస్టు 02 జనం రిపోర్టర్ : ప్రత్తిపాడు/ఏలేశ్వరం కాకినాడ జిల్లా మాదిగ జర్నలిస్ట్ పోరం ఇంచార్జిగా ప్రత్తిపాడు నియోజకవర్గ సాక్షి టీవీ విలేకరి చిలుకోటి సుధీర్ మాదిగ నియమించారు. ఈ సందర్భంగా సుధీర్ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ కు మాదిగ జర్నలిస్ట్ ఫోరం ఎం జె ఎఫ్ జాతీయ ఇన్చార్జ్ త్రిపుర లక్ష్మణ్ కు రాష్ట్ర మాదిగ జర్నలిస్ట్ ఫోరం అధ్యక్షుడు చిలక సాంబయ్య మాదిగకు ముందుగా ధన్యవాదాలు తెలియజేశారు.అనంతరం జిల్లా మాదిగ జర్నలిస్ట్ ఫోరం ఇన్చార్జిగా నియమించినందుకు చాలా సంతోషంగా ఉందని, జర్నలిస్టుల సమస్యలపై తన వంతు కృషి చేస్తానని, జర్నలిస్టులపై జరుగుతున్న ఆగాయిత్యాలను అరికట్టేందుకు కృషి చేస్తానని,నాపై నమ్మకంతో ఇన్చార్జిగా బాధ్యతలను ఇచ్చినందుకుగాను శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఆయన అన్నారు. అంతేకాకుండా కాకినాడ జిల్లా మాదిగ జర్నలిస్ట్ ఫోరం అధ్యక్షుడిగా కె అరుణ్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా కే రాజు, ఉపాధ్యక్షులుగా ఎం సురేష్,జిల్లా కార్యదర్శులు కుమార్ పాల్, జిల్లా ప్రచార కార్యదర్శి డి జమిందార్, జిల్లా కోశాధికారిగా వరాల బాబు, సంయుక్త కార్యదర్శి పండు ఎన్నికయ్యారు.

## గౌడ జాతీయ సమ్మేళనానికి భోపాల్ బయలుదేరిన మోకుదెబ్బ జాతీయ కమిటీ....

### -జిల్లా అధ్యక్షుడు నాగభూషణం గౌడ్...



రామగుండం ఆగస్టు 02 జనం రిపోర్టర్ : ఆగష్టు 3, 4 న మధ్యప్రదేశ్ రాజధాని భూపాల్ లోని కోలార్ రోడ్ లోగల అర్ ఎన్ ఎం ,ఎల్ ఎం సి టి విశ్వావిద్యాలయం సెమినార్ హల్ లొ జరిగే గౌడ జాతీయ సమ్మేళనం కోసం గౌడజన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ తెలంగాణ రాష్ట్రం నుండి జాతీయ అధ్యక్షులు, తెలంగాణ గౌడ సంఘాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ అమరవేణి నర్సాగౌడ్, జాతీయ సెక్రెటరీ జనరల్ రాగుల సిద్దిరాములు గౌడ్, జాతీయ ప్రధాన కార్యదర్శి బాలేషం గౌడ్, జాతీయ అధికార ప్రతినిధి హైకోర్టు న్యాయవాది బాలసాని సురేష్ గౌడ్, లతో పాటు పలువురు తెలంగాణ జిల్లాల అధ్యక్షులు వెళ్లడం జరిగింది. మోకు దెబ్బ జాతీయ నాయకులను రామగుండం రైల్వే స్టేషన్ లో ఘనంగా సన్మానించారు .పెద్దపెల్లి జిల్లా అధ్యక్షుడు బెండె. నాగభూషణం గౌడ్,రాష్ట్ర నాయకులు బాలస్వామి స్వామి గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు గడ్డం రవి గౌడ్, జిల్లా నాయకులు వడ్లకొండ మహేందర్ గౌడ్, గౌడ జన పోరాట సమితి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఆచంట అనిల్ అధ్యక్షతన కూటమి విజయోత్సవ ఆత్మీయ సమావేశం ముఖ్య అతిథి ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



టీ .నర్సాపురం ఆగస్టు 02 జనం రిపోర్టర్ : ఏలూరు జిల్లా టీ. నర్సాపురం మండలం మక్కినవారిగూడెం ఆచంట సూర్యనారాయణ ఇంటి వద్ద ఆత్మీయ సమావేశం జరిగింది పోలవరం ఎమ్మెల్యే సీటు గెలిచిన, ఆనందం లో కూటమి నాయకులు కలిసి , నాయకులు ఆచంట అనిల్ కుమార అధ్యక్షతన విజయోత్సవ ఆత్మీయ సమావేశం ఏర్పాటు జరిగింది, ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధిగా పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు కూటమి నాయకులు ఆహ్వానం మేరకు ఆత్మీయ సమావేశం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో టి. నర్సాపురం జనసేన మండల అధ్యక్షులు, అడప నాగరాజు, టిడిపి మండల అధ్యక్షులు నాయుడు రామకృష్ణ గౌడ్, ఆచంట అనిల్ కుమార్ మండల ప్రధాన కార్యదర్శి, జయవరపు శ్రీరామ్ మూర్తి రాష్ట్ర కార్యదర్శి, నల్లూరి చలపతిరావు జెడ్పిటిసి, పెనమనేని మధు, మాజీ మండల అధ్యక్షులు, పెద్దిన సత్య నారాయణ, మాజీ మండల అధ్యక్షుడు, ఆచంట సూర్యనారాయణ, మాజీ సభ్యులు గోపాలరావు సర్పంచ్, ఆలపాటి పాపారావు గ్రామ కమిటీ, నవీన్ ప్రోగ్రాం కమిటీ మెంబర్ పోలవరం, జనసేన, గ్రామస్తులు కూటమి నాయకులు పాల్గొన్నారు



## కేతిరెడ్డి నెహ్రూరెడ్డి రాజకుమారి ఆధ్వర్యంలో ఇంటింటికి హిందూ ధర్మం ప్రచారం



జీలుగుమిల్లి ఆగస్టు 02 జనం రిపోర్టర్ : ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం, దర్భగూడెం గ్రామంలో ఇంటింటికి, గడపగడపకు.. హిందూ ధర్మ ప్రచారం లో భాగంగా, హిందూ ధర్మ సంస్కృతి, సత్సంగం ద్వారా. భజనల ద్వారా. ధార్మిక చైతన్యానికి. నిరంతరం కృషి చేయాలని... దీనికి దేవాలయాలు కేంద్ర బిందువుగా మారాలని. రాష్ట్ర జానపద అన్నమయ్య కళాకారుల భజన సంఘ అధ్యక్షులు పులిమామిడి యాదగిరి పిలుపునిచ్చారు. నేడు సీలింగ్ మిల్లి మండలం ధర్మ గూడెం లో హిందూ ధర్మ ప్రచారం నిర్వహణలో. జిల్లా స్థాయిలో భజన కళాకారులు, కోలాట భజన మండలి ల ధార్మిక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ దేవతలకు పూజలు, అన్నమయ్య కళాకారులు చే కోలాటాలు, భజనలు , ధార్మిక ఉపన్యాసాలు జరిగినాయి. కామవరపుకోట మండలం అధ్యక్షులు, పామర్తి కోటేశ్వరరావు, పోలా రామకృష్ణ, పైడిమల్ల కోటిరెడ్డి, నెహ్రు రెడ్డి, విశ్వహిందూ పరిషత్ కార్యదర్శి టీ ఎస్ రవికుమార్, ఊక సూర్యచంద్రరావు, పులగం వెంకటసుబ్బారెడ్డి, కేతిరెడ్డి విశ్వనాథరెడ్డి,కొనకల్ల రాంబాబు, కర్పూరం దుర్గాప్రసాద్,ఏలూరి చందు, తోలేటి హను మంతరావు, విశేషంగా మహిళలు, భజన మండలి నుంచి భక్తులు చేశారు. ఈ సందర్భంగా భజనలు, మహిళలచే కోలాటాలు జరిగినాయి. ఈ సందర్భంగా గ్రామంలో వీది వీధికి నగర సంకీర్తనలు జరిగినాయి... సందర్భంగా అన్న సమారాధన కూడా జరిగింది.... వేదుల జనార్ధన రావు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పులిమేర రాజకుమారి, రాష్ట్ర అధ్యక్షులు పులిమామిడి యాదగిరి, కామరపు కోట అధ్యక్షులు, కోటేశ్వరావు, లింగపాలెం అధ్యక్షులు, బాల వెంకట ఝాన్సీ రాణి, ముసునూరు మండల అధ్యక్షులు, రామ ప్రభ, దెందులూరు మండలం అధ్యక్షులు, హరి ప్రసాద్, అప్పారావు నారిని ద్వారకాతిరుమల, కార్యక్రమంలో గ్రామస్తులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు



# స్పీకర్‌ను ట్రిబ్యునల్ చైర్మన్‌గా పరిగణించాలి

–న్యాయస్థానాలకు ఆ అధికారం ఉంది
–'అనర్హత'పై 3 నెలల్లో స్పీకర్ నిర్ణయం తీసుకోవాలి
–గతంలో సుప్రీంకోర్టు తీర్పులో ఇదే తేల్చిచెప్పింది
–'ఫిరాయింపు' పిటిషన్లపై హైకోర్టులో పిటిషనర్ల వాదనలు



హైదరాబాద్: శాసనసభ స్పీకర్ నిర్ణయాలపై న్యాయసమీక్ష జరిపే అధికారం ధర్మాసనాలకు ఉంటుందని సుప్రీంకోర్టు న్యాయవాది ఆర్యామ సుందరం హైకోర్టులో వాదనలు వినిపించారు. స్పీకర్‌ను ట్రిబ్యునల్ చైర్మన్‌గా పరిగణించాలని.. స్పీకర్‌కు కాకపోయినా, ట్రిబ్యునల్ చైర్మన్‌కు న్యాయస్థానాలు ఆదేశాలు జారీ చేయవచ్చన్నారు. ఇదే విషయాన్ని గతంలో సుప్రీంకోర్టు ఓ కేసు విచారణ సందర్భంగా తేల్చిచెప్పిందని పేర్కొన్నారు. ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావ్, దానం నాగేందర్‌ను అనర్హులుగా ప్రకటించాలని కోరుతూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేపీ.వివేకానంద, పాడి కౌశిక్‌రెడ్డి, బీజేపీ ఎల్పీనేత మహేశ్వర్‌రెడ్డి మూడు పిటిషన్లు దాఖలు చేశారు. ఈ పిటిషన్లపై జస్టిస్ బి.విజయ్‌సేన్‌రెడ్డి గురువారం మరోసారి విచారణ చేపట్టారు. ప్రభుత్వం తరఫున అడ్వొకేట్ జనరల్ ఏ.సుదర్శన్‌రెడ్డి, పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాది గండ్ర మోహన్‌రావు, మాజీ ఏఏజీ రామచంద్రరావు హాజరయ్యారు. పిటిషనర్ల తరఫున న్యాయవాది ఆర్యామ సుందరం వాదనలు వినిపిస్తూ.. 'ఎమ్మెల్యేగా గెలిచిన వ్యక్తి పార్టీ మారడమే కాకుండా పార్లమెంట్ ఎన్నికల్లోనూ పోటీ చేశారు. ఆయన్ను ప్రజలు ఓడించారు. మహారాష్ట్ర, మణిపూర్ కేసులలో సుప్రీంకోర్టు వెలువరించిన రెండు తీర్పులను పరిశీలిస్తే.. తమ ముందు పెండింగ్‌లో ఉన్న అనర్హత పిటిషన్లపై నిర్ణీత గడువులోగా నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. రూల్ 6, 7ను ప్రకారం స్పీకర్ నడుచుకోవడం లేదు. వెంటనే నిర్ణయం తీసుకునేలా స్పీకర్‌ను ఆదేశించాలి. అని విజ్ఞప్తి చేశారు.

### ప్రజాస్వామ్యానికి ముప్పన్న సుప్రీంకోర్టు

'పదవ షెడ్యూల్‌ను ఉల్లంఘించిన వ్యక్తులను అనర్హులుగా ప్రకటించాలనే రాజ్యాంగ లక్ష్యానికి కట్టుబడి ఉండాలంటే, ఫిర్యాదు చేసిన తేదీ నుంచి మూడు నెలల వ్యవధిలో స్పీకర్ ముందు దాఖలు చేసిన అనర్హత పిటిషన్లపై తప్పనిసరిగా నిర్ణయం తీసుకోవాలి. సాధారణంగా లోక్‌సభ, శాసనసభల జీవితకాలం ఐదేళ్లు మాత్రమే. ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉంచుకోకుండా సరైన సమయంలో తీర్పు వెలువరించాల్సిన అవసరం ఉందని సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది. మెజారిటీ ఉన్న పార్టీ తరఫు వ్యక్తి స్పీకర్ అవుతారని, అధికార పార్టీకి వ్యతిరేకంగా ఆయన నిర్ణయం తీసుకోకుండా పదవీకాలం ముగిసేవరకు పెండింగ్‌లో ఉంచడం సరికాదని అత్యున్నత న్యాయస్థానం అభిప్రాయపడింది. కైశమ్ మేఘచంద్రసింగ్ వర్సెస్ స్పీకర్ ఆఫ్ మణిపూర్.. కేసులో స్పీకర్ రాజకీయ విధేయత కారణంగా పక్షపాత వైఖరిని సుప్రీంకోర్టు ప్రస్తావించింది. ఇది ప్రజాస్వామ్యానికి ముప్పుగా పేర్కొంది. అనర్హత పిటిషన్లపై నిర్ణయం తీసుకునే అధికారాన్ని.. ఒక పార్టీ నుంచి ఎన్నికవుతున్న స్పీకర్ వద్ద ఉంచాలా.. వద్దా.. అనేది పార్లమెంట్ పునరాలోచన చేయాల్సిన సమయం ఆసన్నమైందని సుప్రీంకోర్టు సూచించింది'అని ఆర్యామ సుందరం వివరించారు. ఈ సందర్భంగా మహారాష్ట్ర స్పీకర్‌కు సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలను హైకోర్టుకు నివేదించారు. వాదనలు విన్న న్యాయమూర్తి.. తదుపరి విచారణ సోమవారానికి వాయిదా వేశారు.

### ఎస్సీ, ఎస్టీల్లోని ప్రతి కులానికి రిజర్వేషన్ ఫలాలు

సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడంతో ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ జరిగేందుకు మార్గం సుగమమైంది. మూడు దశాబ్దాలుగా ఎమ్మార్పీఎస్‌తో పాటు పలు సంఘాలు తీవ్రస్థాయిలో చేసిన ఉద్యమానికి ఇప్పుడు ఫలితం దక్కింది. ఎస్సీ, ఎస్టీల్లోని ప్రతి కులానికి ఇప్పుడు రిజర్వేషన్ ఫలాలు అందుతాయి. ఇప్పటివరకు రిజర్వేషన్ల అమల్లో స్పష్టత లేకపోవడంతో కొన్ని కులాలు మాత్రమే రిజర్వేషన్ల ఫలాలు దక్కించుకున్నాయి. ఇప్పుడు ఆ పరిస్థితి ఉండదు. జనాభా ప్రాతిపదికన అన్ని కులాలకు వర్గీకరణ ద్వారాన్యాయం జరగనుంది. – వలిగి ప్రభాకర్ ఎరుకల, ఆల్ ఇండియా ఎరుకల హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు

## ఇజ్రాయిల్‌పై దాడికి ఆదేశించిన ఇరాన్ సుప్రీం లీడర్



హమాస్ పొలిటికల్ చీఫ్ ఇస్మాయిల్ హనియే హత్య తర్వాత ఇరాన్ కోపంతో రగిలిపోతోంది. ఇరాన్ కొత్త అధ్యక్షుడిగా పెజెష్కియాన్ ప్రమాణస్వీకారం కోసం టెహ్రాన్ వచ్చిన హనియేని హత్య చేశారు. అయితే, ఈ హత్యకు ఇజ్రాయిల్ బాధ్యత వహించలేదు. తమ గడ్డపై హమాస్ చీఫ్‌ని హత్య చేయడంపై ఇరాన్ ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. ఇజ్రాయిల్ ఈ హత్యకు కారణమని ఇరాన్‌తో పాటు హమాస్ కూడా నమ్ముతోంది. దీనికి తప్పకుండా ప్రతీకారం ఉంటుందని హనియే అంత్యక్రియల సందర్భంగా ఇరాన్ ప్రకటించింది. ఇదిలా ఉంటే, హనియే హత్య తర్వాత ఇజ్రాయిల్‌పై నేరుగా దాడి చేయాలని ఇరాన్ సుప్రీంలీడర్ ఆయతుల్లా అలీ ఖమేనీ ఆదేశించినట్లు న్యూయార్క్ టైమ్స్ నివేదించింది. హనియే హతమైనట్లు ఇరాన్ ప్రకటించిన కొద్దిసేపటికే, బుధవారం ఉదయం ఇరాన్ యొక్క సుప్రీం జాతీయ భద్రతా మండలి అత్యవసర సమావేశంలో ఖమేనీ ఈ ఆదేశాలు ఇచ్చారు. ఇరాన్ అణుశాస్త్రవేత్తలు, సైనిక కమాండర్లను చంపిన చరిత్ర ఇజ్రాయిల్‌కి ఉంది. ఈ నేపథ్యంలోనే హనియే హత్య కూడా ఇజ్రాయిల్ చేసినట్లు ఇరాన్ అనుమానిస్తోంది. మరోవైపు గాజాలోని హమాస్, లెబనాన్‌లోని హిజ్బుల్లాని ఇరాన్ తమకు వ్యతిరేకంగా ప్రాక్సీలుగా ఉపయోగిస్తోందని ఇజ్రాయిల్ చెబుతోంది. ప్రస్తుతం హనియే హత్యతో పాటు కొన్ని గంటల ముందు లెబనాన్ బీరూట్‌లో హిజ్బుల్లా కమాండర్ షుక్ర్ ని ఇజ్రాయిల్ వైమానిక దాడిలో చంపేసింది. గురువారం రోజు అక్టోబర్ 07 నాటి దాడులకు కారణమైన హమాస్ కమాండర్ మహ్మద్ దీఫ్‌ని కూడా గత నెలలో గాజాలో ఎయిర్ స్ట్రైక్స్ ద్వారా హతమార్చినట్లు ఇజ్రాయిల్ ప్రకటించింది. ఈ నేపథ్యంలో ఇజ్రాయిల్‌పై ఎలాగైనా దాడి చేయాలనే ఆలోచనలో ఇరాన్ ఉన్నట్లు సమాచారం. అయితే, ఎంత తీవ్రంగా దాడులు ఉంటాయనేదానిపై స్పష్టత లేదు. టెల్ అవీవ్, హైఫాలోని ఇజ్రాయిల్ సైనిక సదుపాయాలపై డ్రోన్లు, క్షిపణులతో దాడి చేయాలని ఇరాన్ సైనిక కమాండర్లు పరిశీలిస్తున్నట్లు సమాచారం. దీంతో పాటు యెమెన్, సిరియా, ఇరాక్‌తో సహా మిత్ర రాజ్యాల దళాలతో కలిసి ఇరాన్ దాడి చేయాలని మరో ఆలోచనగా ఉంది. ఇజ్రాయిల్ దాడి ఫలితంగా యుద్ధం విస్తరిస్తే దేశాన్ని రక్షించేందుకు కూడా ప్రణాళికల్ని సిద్ధం చేయాలని సుప్రీం కమాండర్ సాయుధ దళాల్ని ఆదేశించినట్లు తెలుస్తోంది.

## రెండో భార్యకూ పింఛన్



భార్య ఉండగా రెండో పెండ్లి చేసుకోవడం తప్పు అంటూ సుప్రీంకోర్టు ఇప్పటికే ఎన్నో తీర్పులు ఇచ్చింది. అయితే, తన భర్త చనిపోయాడని, తనకు కంపెనీ నుంచి రావాల్సిన పింఛన్‌ను ఇప్పించాల్సిందిగా ఓ మహిళ అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. అయితే, చనిపోయిన వ్యక్తికి ఆమె రెండో భార్య. మొదటి భార్య బతికి ఉండగానే అతను ఈమెను వివాహం చేసుకొన్నాడు. ఎంతో ప్రత్యేకమైన ఈ కేసులో సుప్రీంకోర్టు మహిళ పక్షానే నిలిచింది. ప్రత్యేక అధికారాలు ఉపయోగించి ఆమెకు రావాల్సిన పింఛన్ ఇవ్వాల్సిందేనని సదరు కంపెనీని ఆదేశించింది. ఈ మేరకు జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్, జస్టిస్ ఆర్ మహాదేవన్‌తో కూడిన ధర్మాసనం తీర్పును వెల్లడించింది. దీన్నో ప్రత్యేకమైన కేసుగా అభివర్ణించింది. జయ్ నారాయణ్ మహారాజ్ అనే వ్యక్తి సౌత్ ఈస్టర్న్ కోల్‌ఫీల్డ్‌లో పనిచేస్తూ 1983లో రిటైర్ అయ్యారు. ఆయన భార్య పేరు రామ్ సవారీ దేవి. జయ్ నారాయణ్.. రాధాదేవి అనే మహిళను రెండో పెండ్లి కూడా చేసుకొన్నాడు. ముగ్గురూ కలిసి అన్యోన్యంగా ఉండేవారు. అయితే, 1984లో రామ్ సవారీ దేవీ మరణించారు. వచ్చే పింఛన్‌తో రెండో భార్యతో కలిసి జయ్ నారాయణ్ రోజులు గడిపాడు. అయితే, 2001లో జయ్ నారాయణ్ కూడా కాలంచేశాడు. దీంతో వయసు పైబడిన తనకు పింఛన్ ఇప్పించాల్సిందిగా జయ్ నారాయణ్ పనిచేసిన కంపెనీని 2001లో రాధాదేవి కోరారు. దీనికి కంపెనీ నిరాకరించడంతో ఆమె హైకోర్టును ఆశ్రయించారు. అక్కడ కూడా చుక్కెదురవ్వడంతో సుప్రీంకోర్టు మెట్లు ఎక్కారు. కేసు మూలాలను పరిశీలించిన కోర్టు.. రాజ్యాంగంలోని ఆర్టికల్ 142లోని ప్రత్యేక అధికారాలను వినియోగించి రాధాదేవికి పింఛన్ ఇవ్వాలంటూ కంపెనీని ఆదేశించింది. మొదటి భార్య ఉండగానే రాధాదేవి జయ్ నారాయణ్‌ను పెండ్లి చేసుకొన్నప్పటికీ, వాళ్లు ముగ్గురు అన్యోన్యంగా ఉన్నారని ధర్మాసనం గుర్తుచేసింది. దీన్ని బట్టి రెండో వివాహానికి మొదటి భార్య రామ్ సవారీ దేవి ఎలాంటి అడ్డంకి చెప్పలేదని తాము అర్థంచేసుకొన్నట్టు వెల్లడించింది. 2010 నుంచి ఇప్పటివరకూ ఇవ్వాల్సిన పింఛన్ మొత్తాన్ని రాధాదేవి బ్యాంకు ఖాతాలో డిసెంబర్ 31లోగా జమ చేయాలని కంపెనీని కోర్టు ఆదేశించింది.

### మక్కినవారిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే చిర్రి బాలరాజు




టి .నర్సాపురం ఆగస్టు 02 జనం రిపోర్టర్ : ఏలూరు జిల్లా టి. నర్సాపురం మండలం మక్కినవారిగూడెం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు స్కూల్ ఆవరణలో ఎమ్మెల్యే మొక్కలు నాటే కార్యక్రమం చేశారు విద్యార్థులకు మొక్కలు యొక్క ప్రాముఖ్యత వివరించారు... ఎమ్మెల్యే మాట్లాడుతూ మీ స్కూల్లో ఏ అవసరం వచ్చినా నన్ను సంప్రదించండి అన్ని విధాల పాఠశాలలో అన్ని సౌకర్యాలు కల్పించే విధంగా చేస్తానని ఆయన అన్నారు, విద్యార్థులను వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు, భోజనం టాయిలెట్స్ బాగున్నాయా లేదా అని పిల్లల్ని అడిగి తెలుసుకున్నారు, పిల్లలు అందరు కూడా బాగా చదువుకొని ఉన్నతమైన స్థాయికి ఎదగాలని ఆయన అన్నారు స్కూల్ ఆవరణ మొత్తం పరిశుభ్రంగా ఉంచాలని ఆయన అన్నారు, ఈ కార్యక్రమం లో పాఠశాల . వెంకటేశ్వరావు, శ్రీనివాస్, శరత్ బాబు, పిడి ,ప్రభాకర్ , ఎలిమెంట్ స్కూల్ ,మధుబాబు శోభారాణి కూటమి నాయకులు పాల్గొన్నారు...

## పకృతి వ్యవసాయ సాగు వలన వ్యాధులకు దూరం



జీలుగుమిల్లి ఆగస్టు 02 జనం రిపోర్టర్ : జీలుగుమిల్లి పకృతి వ్యవసాయం పద్ధతుల ద్వారా కూరగాయలు సేద్యం చేయడం వల్ల మానవాళికి పోషక విలువలతో కూడిన ఆహారం శరీరానికి మెండుగా అందుతాయని వ్యాధి నిరోధక శక్తి పెరిగి వ్యాధులకు గురికాకుండా ఆరోగ్యంగా ఉండడానికి దోహద పడుతుందని మండల టీం లీడర్ దినేష్ కుమార్ అన్నారు ఆయన జీలుగుమిల్లిలో శుక్రవారం మర్రి పద్మ ఇంటిదగ్గర ఐ సి ఆర్ పి, కె పాపారావు ఆధ్వర్యంలో (సూర్య మండలం) న్యూ ట్రీ గార్డెన్, మూడు సెంట్లు భూభాగంలో 17 రకాల, కూరగాయలు, ఆకుకూరలు నాటడం జరిగిందని అందులో భాగంగా తీగజాతి ,దుంప, ఫ్రూట్ , బోర్డర్ క్రాప్ గా బంతి పెట్టడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఆర్ పి, ఎన్ వెంకట సత్య, ఎంఎన్-ఎన్ఎఫ్ఎఫ్, జి అనూష, ఐసిఆర్పి ,పి నాగలక్ష్మి గారపాటి శ్రీను, గుడెల్లి పారేశు , ఉస్సే సునీల్ ,మర్రి వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు



# ఉత్తరాఖండ్‌లో ఎక్కువ మరణాలు

**ఉత్తరాఖండ్‌లో కుంభవృష్టి**
**హిమాచల్‌ప్రదేశ్‌లోనూ భారీ వర్షాలు**
**దేశ రాజధానిని ముంచేసిన వాన**



డెహ్రాడూన్/సిమ్లా/న్యూఢిల్లీ/జైపూర్: కేరళ కొండల్లో బురద, బండరాళ్లు సృష్టించిన విలయ విషాద ఘటన మరువకముందే ఉత్తరాదిపై వరుణుడు తన ప్రకోపం చూపించాడు. ఉత్తరాఖండ్ మొదలు రాజస్థాన్‌దాకా ఉత్తరభారత రాష్ట్రాల్లో ఎడతెగని వానలు పడ్డాయి. దీంతో ఏడు రాష్ట్రాల్లో కలిపి మొత్తంగా 36 మంది ప్రాణాలు కోల్పోయారు. ఉత్తరాఖండ్‌లో 12 మంది, హిమాచల్ ప్రదేశ్‌లో ఐదుగురు, ఢిల్లీలో ఆరుగురు, ఉత్తరప్రదేశ్‌లో ఇద్దరు, హరియాణాలో ముగ్గురు, రాజస్థాన్‌లో ముగ్గురు, బిహార్‌లో ఐదుగురు చనిపోయారు. చాలా మంది జాడ గల్లంతైంది. నదులు ఉప్పొంగి ప్రవహిస్తూ సమీప జనావాసాలను తమలో కలిపేసుకున్నాయి. కొండచరియలు విరిగిపడ్డాయి. దీంతో కొండప్రాంతాల్లోని ఇళ్లు నేలమట్టమయ్యాయి. పలుచోట్ల రోడ్లు తెగిపోయాయి. దీంతో రాకపోకలు స్తంభించాయి. ఎన్‌డీఆర్ఎఫ్, రాష్ట్ర విపత్తు స్పందన దళాలు, పోలీసులు, స్థానికులు ముమ్మర సహాయక చర్యల్లో మునిగిపోయారు. ఉత్తరాఖండ్‌లో కుంభవృష్టి కారణంగా 12 మంది పౌరులు ప్రాణాలు కోల్పోయారు. నదులు ఉప్పొంగి ప్రవహిస్తూ సమీప ఇళ్లను నేలమట్టంచేశాయి. హరిద్వార్, తెహ్రీ, డెహ్రాడూన్, ఛమోలీ జిల్లాలో వర్షపాత ప్రభావం ఎక్కువగా ఉంది. హరిద్వార్‌లోని రోషనాబాద్‌లో 210 మిల్లీమీటర్లు, డెహ్రాడూన్‌లో 172 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. తెహ్రీ జిల్లా జఖన్‌యాలీ గ్రామంలో రోడ్డ పక్కన రెస్టారెంట్‌పై కొండచరియలు పడటంతో ఒకే కుటుంబంలో ముగ్గురు మట్టిపెళ్లల కింద సజీవసమాధి అయ్యారు. గౌరీకుండ్-కేదార్‌నాథ్ కొండమార్గంలో పాతిక మీటర్ల దారి వర్షాలకు కొట్టుకుపోవడంతో భీమ్‌బలీ చౌక్ వద్ద చిక్కుకుపోయిన 1,525 మందిలో 425 మందిని సురక్షితంగా తీసుకొచ్చామని సీఎం చెప్పారు. 1,100 మందిని సోనప్రయాగ్‌కు సురక్షితంగా తీసుకొచ్చామని విపత్తు కార్యదర్శి వినోద్ సుమన్ చెప్పారు. మిగతా వారిని హెలీకాప్టర్లలో తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

### హిమాచల్‌లో 50 మంది జాడ గల్లంతు

హిమాచల్ ప్రదేశ్‌నూ వర్షాలు ముంచెత్తాయి. వర్ష సంబంధ ఘటనల్లో ఐదుగురు మరణించారు. వేర్వేరు జిల్లాల్లో మొత్తంగా 50 మంది జాడ గల్లంతైంది. పలు వంతెనలు, రోడ్లు, ఇళ్లు వరదనీటి ఉధృతికి కొట్టుకుపోయాయి. మండీ, రాంపూర్, సిమ్లా జిల్లాల్లో వర్షప్రభావం ఎక్కువగా ఉంది. మనాలీ-చండీగఢ్ జాతీయ రహదారిపై చాలాచోట్ల కొండచరియలు పడటంతో రాకపోకలు స్తంభించాయి. గల్లంతైన వారి జాడ కోసం ఇండో-టిబెటన్ బోర్డర్ పోలీసులు డ్రోన్ల సాయంతో గాలిస్తున్నారు. కూలూలోని మలానా డ్యామ్ పై నుంచి నీరు కిందకు ప్రవహిస్తోంది. దీంతో భారీఎత్తున నీరు దిగువ ప్రాంతాలను ముంచేసింది. దీంతో ఎగువ ప్రాంతాలకు తక్షణం వెళ్లిపోవాలని స్థానికులకు అధికారులు హెచ్చరికలు పంపారు.

### ఢిల్లీలో 108 మిల్లీమీటర్ల వర్షపాతం

గురువారం ఢిల్లీలో వర్ష సంబంధ ఘటనల్లో ఆరుగురు చనిపోయారు. 24 గంటల వ్యవధిలో ఢిల్లీలో 108 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. గత 14 ఏళ్లలో ఢిల్లీలో జూలై నెలలో ఒక్కరోజులో ఇంతటి వర్షం పడటం ఇదే తొలిసారి. ముఖ్యంగా మయూర్‌విహార్ వద్ద 147 మిల్లీమీటర్ల వర్షపాతం రికార్డయింది.

# ఆగని మరణ మృదంగం

తీసే కొద్దీ గుట్టలుగా బయటపడుతున్న మృతదేహాలు
కేరళ విలయ ఘటనలో 289కి చేరిన మరణాల సంఖ్య
ముమ్మర గాలింపు చర్యల్లో ఆర్మీ

వయనాడ్(కేరళ): కనీవిని ఎరుగని పెను విషాదం నుంచి కేరళ ఇంకా తేరుకోలేదు.



మరుభూమిలా మారిన తమ సొంత భూమి నుంచి బయటకు తీస్తున్న ఆప్తుల పార్థివదేహాలను చూసిన బంధువులు, స్నేహితుల ఆక్రందనలతో ఆ ప్రాంతాలు మార్మోగుతున్నాయి. ముండక్కై, చూరల్మల, అత్తమల, నూల్పుజ కుగ్రామాల్లో ఇప్పటిదాకా మృతిచెందిన వారి సంఖ్య తాజాగా 289కి పెరిగింది. ఇంకా 200 మందికిపైగా స్థానికుల జాడ గల్లంతైంది. కాలంతోపోటీపడుతూ సైన్యం, ఎన్‌డీఆర్ఎఫ్, కోస్ట్‌గార్డ్, పోలీసు, స్థానిక యంత్రాంగం ముమ్మర గాలింపు, సహాయక చర్యలు చేపడుతున్నారు. అయితే భీతావహంగా మారిన అక్కడి పరిసరాలు సహాయక చర్యలకు పెద్ద అవరోధంగా తయారయ్యాయి. కూలిన వంతెనలు, కొట్టుకుపోయిన రోడ్లు, కొట్టుకొచ్చిన పెద్దపెద్ద బండరాళ్లు, బురదమయమై నేల, కూలిన చెట్లు, వరద ప్రవాహం, భారీ వర్షం మధ్య సహాయక చర్యలు కొనసాగించడం అక్కడి బృందాలకు పెద్ద సవాల్‌గా మారింది. కాగా, ఇప్పటివరకు 91 శిబిరాలకు 9,328 మందిని తరలించామని కేరళ రెవిన్యూ మంత్రి కె.రాజన్ చెప్పారు. 225 మంది ఆస్పత్రుల్లో చేరగా 96 మందికి చికిత్స కొనసాగుతోంది.

### ఇది జాతి విపత్తు: రాహుల్

గతంలో సొంత నియోజకవర్గమైన వయనాడ్‌లో జరిగిన ఈ ఘోర విపత్తు చూసి కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చలించిపోయారు. బాధిత కుటుంబాలను పరామర్శించేందుకు రాహుల్, ప్రియాంకా గాంధీ కేరళకు వచ్చారు. కొండచరియలు విరిగిపడిన ప్రాంతాల్లో వర్షంలోనే పర్యటించారు. తర్వాత మేప్పాడిలోని ఆస్పత్రుల్లో క్షతగాత్రులను, సహాయక శిబిరాల్లో బాధితుల బంధువులను కలిసి పరామర్శించారు. "ఇది వయనాడ్, కేరళలో భారీ విషాదం నింపింది. బాధిత కుటుంబాలకు తక్షణ సాయం అందాల్సిందే. కుటుంబసభ్యులు, సొంతిళ్లను కోల్పోయిన స్థానికులను చూస్తుంటే మాటలు రావడం లేదు. సర్వం కోల్పోయిన వారిని ఎలా ఓదార్చాలో, వారికెలా ధైర్యం చెప్పాలో తెలీడం లేదు. ఇది జాతీయ విపత్తు' అని రాహుల్ అన్నారు. " ఇంతటి మహా విషాదాన్ని చూస్తుంటే మా నాన్న చనిపోయిన సందర్భం గుర్తొస్తోంది. అయితే వీళ్లు తమ నాన్నను మాత్రమే కాదు.. మొత్తం కుటుంబాన్నే కోల్పోయారు. నేను బాధపడుతున్నదానికంటే అంతులేని విషాదం వీరి జీవితాల్లో ఆవహించింది. వయనాడ్ బాధితులకు అందరూ అండగా నిలబడటం గర్వించాల్సిన విషయం. దేశ ప్రజలు బాధితులకు ఆపన్నహస్తం అందిస్తారు' అని రాహుల్ అన్నారు.

### పారిపోదామనుకున్నా: వైద్యురాలి ఆవేదన

ధైర్యంగా పోస్ట్ మార్టమ్ చేసే వైద్యురాలు సైతం మృతదేహాలు ఛిద్రమైన తీరు చూసి డాక్టర్ మనసు కకావికలమైన ఘటన వయనాడ్‌లోని స్థా నిక ఆస్పత్రిలో చోటు చేసుకుంది. ఇంతటి హృదయవిదారక దృశ్యాన్ని ఏనాడూ చూడలేదని బాధి తుల మృతదేహాలకు పోస్ట్ మార్టమ్ చేసిన ప్రభుత్వ వైద్యురాలు గద్గద స్వరంతో చెప్పారు. " ఎన్నో రకాల పోస్ట్‌మార్టమ్‌లు చేశాగానీ ఇలాంటివి ఇదే మొదలు. ఎన్నో ఏళ్ల అనుభవం ఉన్న వైద్యులు శవపరీక్ష సమయంలో గుండెనిబ్బరంతో ఉంటారు. కానీ భారీ బండరాళ్లు పడిన ధాటికి దెబ్బతిన్న మృతదేహాలను చూశాక నాలో స్థైర్యం పోయింది. కొన్ని మృతదేహాలు పూర్తిగా చితికిపోయాయి. ఒకదానివెంట మరోటి తెస్తూనే ఉన్నారు. ఎక్కువ మృతదేహాలు గుర్తుపట్టలేనంతగా రూపు కోల్పోయాయి. ఒక ఏడాది చిన్నారి మృతదేహం దారుణంగా దెబ్బతింది. ఇక నా వల్ల కాదు.. క్షతగాత్రుల సహాయక శిబిరానికి పారిపోదామనుకున్నా. కానీ ఇంకోదారిలేక వృత్తిధర్మం పాటిస్తూ 18 మృతదేహాలకు పోస్ట్‌మార్టమ్ చేశా. తర్వాత కేరళలోని వేర్వేరు ప్రాంతాల నుంచి సర్జన్లు వచ్చారు. రాత్రి 11.30కల్లా 93 పోస్ట్‌మార్టమ్‌లు పూర్తిచేశాం. ఈ ఘటనను జీవితంలో మర్చిపోను' అని వైద్యురాలు తన అనుభవాన్ని చెప్పారు.

### కదిలొచ్చిన తల్లి హృదయం

తల్లులను కోల్పోయిన పసిపిల్లలు పాల కోసం గుక్కపెట్టి ఏడుస్తున్న దృశ్యాలను చూసిన ఒక తల్లి అనుకున్న తడవుగా వయనాడ్‌కు పయనమైంది. నాలుగు నెలల బిడ్డకు తల్లి అయిన ఆమె విషాదవార్త తెలియగానే వయనాడ్‌కు భర్త, పిల్లలతో కలిసి బయల్దేరారు. సెంట్రల్ కేరళలోని ఇడుక్కి నుంచి వస్తున్న ఆమెను మీడియా పలకరించింది. " నాకూ చంటిబిడ్డ ఉంది. తల్లిపాల కోసం బిడ్డపడే ఆరాటం నాకు తెలుసు. అందుకే నా చనుబాలు ఇచ్చి అక్కడి అనాథలైన పసిబిడ్డల ఆకలి తీరుస్తా' అని ఆమె అన్నారు. కాగా, కేరళ బాధితులకు తన ప్రగాఢ సానుభూతి తెలుపుతూ అమెరికా అధ్యక్షుడు బైడెన్ తన సంతాప సందేశం పంపించారు. అవిశ్రాంతంగా సహాయక కార్యక్రమాల్లో పాల్గొన్న ఆర్మీని ఆయన అభినందించారు.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, # /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15,NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.).
Cell:9398156948,REG.RNI:APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com